తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 16 వెల: 6.50



13-3pg2exHMNWJQE.qxd:13-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1





బుధవారం మారిషస్‌లోని పోర్ట్ లూయిస్‌లో నేషనల్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# పోలవరానికి భారీ సాయం

>> కోట్లు అడ్వాన్స్ నిధులే. అందులో 75 నిధులు ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే మరో విడత అడ్వాన్స్ నిధులు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పనులు, పునరావాసం బిల్లులు చెల్లించి, ధ్రువీకరణ పత్రాలు సమర్పించడంతో రూ. 2,700 కోట్లు అడ్వాన్స్ ఇచ్చేందుకు ఫైలు ముందుకు కదిలింది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ఈసారి రూ. 5 వేల 936 కోట్ల కేటాయించారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి మరో రూ.54 కోట్ల కేటాయింపులు చేశారు. పోలవరం సవరించిన అంచనాలు రూ. 30,436.95 కోట్లకు ఆమోదం తెలిపారు. పోలవరం బ్యాలన్స్ గ్రాంట్ రూ.12,157.53 కోట్ల ఒద్దం తెలిపింది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని నిధులను కేటాయించారు. పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మాణంలో సవాల్‌గా ఉన్న బంకమన్ను ప్రాంతంలో నిర్మాణానికి ఆఫ్రి కంపెనీ ప్రత్యేక డిజైన్‌ను సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా డయాఫ్రం వాల్ పనులను 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాల్ నిర్మాణం సగం పూర్తయ్యాక ప్రధాన డ్యాం నిర్మాణమూ ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

మరోవైపు వరదల సమయంలో ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేలా సిద్ధమవడం, దాదాపు 500 మీటర్ల మేర బంకమన్ను ఉన్న ప్రాంతంలో నిర్మాణం అనేవి డయాఫ్రం వాల్ నిర్మాణంలో ప్రధాన సవాళ్లు. వీటిని అధిగమిస్తే ఈ నిర్మాణం త్వరగా పూర్తయినట్లేనని ఇంజినీర్లు పేర్కొంటున్నారు. పోలవరం తాజా డిపిఆర్‌ను ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని గడువు విధించింది. తప్పనిసరైతే మరో ఏడాది వెసులుబాటు ఇచ్చింది.

ఈ గడువులోపు పూర్తయితేనే కేంద్ర సాయం అందుతుందనేది ప్రధాన షరతు. మూడు సంవత్సరాల్లో పోలవరం ప్రధాన డ్యాం నిర్మాణం పూర్తి చేసి, రెండు కాలువల ద్వారా నీళ్లివ్వాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని మూడు షెడ్యూళ్లుగా విభజించుకున్నారు. రాత్రింబవళ్లు పని చేస్తూ 2026 మార్చి నాటికి పూర్తయ్యేలా దీనికి రూపకల్పన చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే పట్టుదలతో బృంద సభ్యులు ఉన్నారు.

ఇది సాధ్యం కావాలంటే క్లే కోర్‌లో నిర్మాణం కీలకం. ఇక్కడ కొన్ని బంకమట్టి పొరలు, ఇసుక పొరలు ఇక్కడ ఉండటంతో నిర్మాణం చాలా సంక్లిష్టం కానుంది. అందుకు మట్టి నమూనాలు తీసి ఆరు రకాలుగా పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను అమెరికాలోని నిపుణులకు పంపారు.

పూర్తిగా వైబ్రో కాంపాక్షన్‌తో మట్టిలో సాంద్రత పెంచే పనులు చేయకుండానే ఆ రీచ్‌లో డయాఫ్రం వాల్ నిర్మించేందుకు ఒక ప్రత్యేక డిజైన్‌ను ఆఫ్రి సంస్థ సిద్ధం చేసింది. ఆ వివరాలను విదేశీ నిపుణులకు పంపారు. మొదట ఈ డిజైన్‌తో డయాఫ్రం వాల్ పూర్తి చేసి, ప్రధాన డ్యాం నిర్మాణంలోపు వైబ్రో కాంపాక్షన్ చేయవచ్చునేది ఒక ఆలోచన. దీన్ని విదేశీ నిపుణులు, కేంద్ర జలసంఘం ఆమోదిస్తే నిర్మాణం మరింత సులభమవుతుంది.

# పునఃప్రారంభానికి రానున్న ప్రధాని!

>> ఈనెల 12 నుంచి 15 లోపు పనులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా రుణం కోసం ప్రపంచబ్యాంకు, ఏడీబీ, హడ్కోలతో ఒప్పందం చేసుకుంది. తద్వారా దశలవారీగా రూ.31,000ల కోట్లు రానున్నాయి. నిలిచిపోయిన పనులకు ఈ ఏడాది జనవరిలో సిఆర్‌డిఎ టెండర్ల ప్రక్రియ ప్రారంభించాయి. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల వీటి ఖరారు ఆలస్యమైంది. ఎన్నికల కోడ్ తొలిగిపోవడంతో టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లను ఫిక్స్ చేశారు. భవనాల డిజైన్లలో మార్పులు ఉండవని తెలిసింది.

అమరావతిలో 90 పనులు చేయాలని నిర్ణయించింది. వీటిలో రూ.48,000ల కోట్లతో 73 పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. వీటిలో రూ.40,000 కోట్ల విలువైన 62 పనులకు టెండర్లు పిలిచింది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన అనంతరం ఏజెన్సీలను ఫైనల్ చేశారు. వీటికి సోమవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. తర్వాత కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకుంటారు. అమరావతికి వడ్డాణంలా భాసిల్లే ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఒఆర్ఆర్ వెళ్లే ఐదు జిల్లాల్లో భూసేకరణకు ప్రభుత్వం అధికారులను నియమించింది. 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా 189.9 కిలోమీటర్ల మేర ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం కానుంది.23 మండలాలు, 121 గ్రామాల మీదుగా: రాష్ట్రంలో మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. ఒఆర్ఆర్ భూసేకరణ అధికారులుగా ఐదు జిల్లాలకు ఐదుగురు సంయుక్త కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా అమరావతి ఒఆర్ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కోల్‌కతా చెన్నై జాతీయ రహదారి నుంచి ఒఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు.

# చెవిరెడ్డికి పోలీసు నోటీసులు

>> రెడ్డి పోటీ చేశారు. అయితే ఎన్నికల సమయంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని యర్రగొండపాలెంలో మూడు కేసులు, దోర్నాల, పెద్దారవీడులో ఒక్కొక్క కేసు నమోదైంది. ఐదు కేసులపై యర్రగొండపాలెం పోలీసులు బుధవారం ఒంగోలు వైఎస్సార్సీ కార్యాలయంలో చెవిరెడ్డికి నోటీసులుఇచ్చారు. పోలీసులు ఐదు కేసుల్లో యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా ఉంది. 2024 ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ అప్పట్లోనే చెవిరెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. అందులో యర్రగొండపాలెంలో నమోదైన మూడు కేసుల్లో ఆర్వో శ్రీలేఖను తమకు అనుకూలంగా పని చేయడం లేదంటూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బెదిరించిన కేసు కూడా ఉంది. దీంతో పాటు దోర్నాల, పెద్దారవీడులో కూడా ఎన్నికల నియమావళిని వైఎస్సార్సీ నేత ఉల్లంఘించి ఎన్నికల ప్రచారం నిర్వహించారని అప్పట్లోనే కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి విచారణకు హాజరు కావాలని యర్రగొండపాలెం పోలీసులు చెవిరెడ్డికి నోటీసులు అందజేశారు.

**కేసులపై పోరాడుతూనే ఉంటా: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి**

యర్రగొండపాలెం పోలీసులు ఇచ్చిన నోటీసులపై మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్పందించారు. ప్రభుత్వం కేసులు పెట్టి అణిచివేయాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. జగన్ పక్షాన పోరాడితే తనపై 88 కేసులు పెట్టాని ఆరోపించారు. యర్రగొండపాలెంలో ఐదు కేసులు పెట్టి ఇప్పుడు నోటీసులు ఇచ్చారని అన్నారు. మా పార్టీ పోరాటాలు, ఉద్యమాలతో పుట్టిందని, 55 కేసులు పెట్టినా పోరాడుతూనే ఉంటానని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్సీకి చెందిన పలువురు నేతలు కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే వారి జాబితాలోకి తాజాగా చెవిరెడ్డి చేరారు.

# తలసేమియా నిరోధానికి చర్యలు

>> ఖాళీలు వున్నాయన్నారు. ఈ తేడాలను సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 138 పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామని మంత్రి వెల్లడించారు. ఆయుర్వేద వైద్య విభాగంలో 72 మంది వైద్యాధికారుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా దానికి 62 మంది ఇప్పటికే ఎంపికయ్యారని, వారు త్వరలోనే విధుల్లో చేరనున్నారని చెప్పారు. హోమియో విభాగంలో 53 పోస్టులకు 52 మంది ఎంపికయ్యారని, యునాని విభాగంలో 26 పోస్టులకు గాను 15 మంది ఎంపికయ్యారని వివరించారు. ఈ విధంగా ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసి ఈ వైద్య విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆయుష్ విభాగానికి గత ఐదేళ్ళ కాలంలో కేంద్రం నుండి స్టేట్ యానువల్ యాక్షన్ ప్లాన్ కింద రాష్ట్రానికి అందిన నిధులు కేవలం రు.71 కోట్లు మాత్రమేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మూడు నెలల్లోనే రూ.28 కోట్లు శాప్ కింద కేంద్రం నుంచి తీసుకొచ్చిందన్నారు.



బుధవారం చండీఘర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# జూన్ చివరిలోగా 3 లక్షల ఇళ్లు

>> ణానికి కేటాయించిన నిధులను కూడా గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో వేరే పథకాలకు మళ్లించడంతో రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు పూర్తిగా కుంటు పడ్డాయని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. అయితే గతంలో తమ పభుత్వం అందించిన అదనపు సాయాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ ఈ నెల 10 వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్షల అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ 1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) 1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేయబడిన దాదాపు 5,98,710 లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. వీరిలో 1,57,383 మంది ఎస్సీలు, 45,766 మంది ఎస్టీలు, 3,73,204 మంది బీసీలు మరియు 22,357 శిజుగిబి లబ్దిదారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా గృహ లబ్దిదారులకు అదనపు సాయం అందజేయడం వల్ల ప్రభుత్వంపై దాదాపు రూ.3,219.75 కోట్ల అదనపు భారం పడుతుందని, అయినప్పటికీ పేదవాళ్లకు సాయం చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన వివరించారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి 1.25 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.25 లక్షల గృహ నిర్మాణాలను మార్చి 2026 లోగా పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు వీటిలో 5.00 లక్షల గృహాలను ఈ ఏడాది జూన్ లోపు పూర్తి చేయనున్నామని, మిగిలిన గృహాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయనున్నామన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం అమలు గడువు ముగిసిపోవడంతో, ఆ గడువును పొడించాలని తమ ప్రభుత్వం చేసిన కృషి సఫలీకృతం అయిందని, వచ్చే ఏడాది మార్చి వరకూ కేంద్ర ప్రభుత్వం ఈ గడువును పొడిగించిందని ఆయన తెలిపారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్దిదారులకు ఆయన సూచించారు..

# కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకారం

**జెడా, మార్చి 12:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు సమాచారం. అమెరికాచేసిన ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. తక్షణమే 30 రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలని అమెరికా తన ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో అమెరికాప్రతినిదులతో ఉక్రెయిన్‌బృందం జరిపిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. రెండుదేశాల సీనియర్ అధికారల భేటీ తర్వాత ఈప్రకటన విడుదయలింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని రష్యాకు చేరవేస్తామని అమెరికా తెలిపింది. ఉక్రెయిన్‌పై విధించిన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇంటెలిజెన్స్ షేరింగ్, సెక్యూరిటీ సహకారం ఇవ్వనున్నట్లు తెలిపింది. శాంతి దిశగా అడుగులు వేసేందుకు రెండుదేశాలకు చెందిన ప్రతినిదులు మళ్లీ చర్యలుచేపట్టనున్నారు. చర్చల ప్రక్రియలో రష్యా ప్రమేయాన్ని అమెరికా ఆశిస్తున్నది. అలాగే ఆ ప్రక్రియలో యూరోపియన్‌దేశాలు ఉండాలని ఉక్రెయిన్‌కోరుతున్నది. అమెరికా విదేశాంగమంత్రి మార్కోరుబియో, నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ మైక్ వాల్జ్, ఉక్రెయిన్ అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌బృందంలో జెలెన్‌స్కీ చీఫ్‌ఆఫ్‌స్టాఫ్‌గా ఉన్న ఆండ్రీ యెర్మాక్, విదేశాంగమంత్రి ఆండ్రీ సైబిహా, రక్షణమంత్రి రెస్తెం ఉమెరోవ్ తదితరులు ఉన్నారు. సౌదీ విదేశాంగమంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్‌సౌద్‌కూడా మీటింగ్‌లో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌తో తాత్కాలిక కాల్పుల విరమణకు రష్యా అంగీకరిస్తుందన్న అభిప్రాయాన్ని అమెరికా మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు.

# శ్రీవారి 'అన్న ప్రసాదా'నికి విరాళాల వెల్లువ

>>ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించారు. ఆ సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులకు మాత్రమే టోకెన్ విధానంలో అన్నదానం చేయడం అమలుచేశారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్య, రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చే దాతలు కూడా ముందుకు వచ్చారు. ఇప్పుడు ఏకంగా 2,200కోట్ల రూపాయలు విరాళాలు ఉండటం ప్రత్యేకత. 2014వ సంవత్సరంలో ఎస్వీ అన్నప్రసాదంట్రస్ట్‌గా పేరుమార్చారు. నాలుగుదశాబ్దాల క్రిందట 2వేలమందితో మొదలైన అన్నదానం ప్రస్తుతం లక్షమందికిపైగానే రోజువారీగా భక్తులు స్వీకరిస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతం భక్తులకు ఒక్కరోజు అన్నప్రసాదం వితరణ చేయడానికి 44లక్షలరూపాయలు వ్యయం అవుతోంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి భోజనం అదనంగా మసాలవడ కూడా భక్తులకు వడ్డిస్తున్నారు. ఇలా ఒక్కరోజు అన్నదానానికి 44లక్షలు రూపాయలు విరాళాలిచ్చిన దాతలు 249మంది ఉండగా వారిలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ ఒకరు. తిరుమలలో అన్నప్రసాదం భవనంలో ఏర్పాటుచేసిన కియోస్క్ యంత్రాల ద్వారా సామాన్యభక్తుడు రూపాయి నుండి 99,999 రూపాయలు వరకు డిజిటల్ విధానంలో అన్నదానంకు విరాళాలిచ్చే సదుపాయం కలిగింది. దీనివల్ల గత ఆరునెలల కాలంలో దాతలు తమకు తోచినంత విరాళాలిచ్చినట్లు అధికారుల సమాచారం.

**రుచికరమైన అన్నప్రసాదం:**

తిరుమలకు వచ్చిన భక్తులు ఉన్నతవర్గం ఉండి సామాన్యభక్తుడు కూడా ఇప్పుడు అన్నప్రసాదభవనంకు చేరుకుని నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. ఇందుకుగానురోజుకు 44లక్షల రూపాయలు వ్యయం అవుతుండగా ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు, మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు 34లక్షలు (17లక్షలు ఒక్కోపూటకు) అవుతుంది. భోజనప్రియుడు, కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుమలలో ఆకలితీరుస్తున్న తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాద వితరణ కోసం భక్తులు ప్రతి ఒక్కరూ తమవంతుగా పాలుపంచుకుని తోచినంత విరాళాలివ్వచ్చు. ఇందుగాను టిటిడి అధికారులు కూడా సులభంగా విరాళాలిచ్చేందుకు కియోస్కులు ఏర్పాటు చేశారు. విరాళంఅందించే దాత పేర్లు కూడా వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ప్రదర్శిస్తారు. రోజుకు విరాళాలిచ్చిన దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించే అవకాశం కూడా కల్పించింది. గత ఎనిమిదినెలలుగా అన్నప్రసాదాల నాణ్యత పెరగడం, నాణ్యమైన ముడిసరుకులు వినియోగించడం, వంటశాలలో పరికరాలు మార్పుచేయడంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా చొరవతీసుకోవడం మరీ ప్రత్యేకత.

**మసాలవడలు అదనం వడ్డింపు:**

1985వ సంవత్సరం నుండి తిరుమలలో అమలవుతున్న ఉచిత అన్నప్రసాదంలో ఇదివరకు అన్నం, సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి మాత్రమే భక్తులకు వడ్డించేవారు. గత ఎనిమిదినెలలుగా ఇదే మెనూతోనే భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. తాజాగా గత వారం రోజులుగా తిరుమలలో భక్తులకు అన్నప్రసాదం భవనంలో రోజుకు 35వేల మసాల వడలు రుచిగా తయారుచేసి వడ్డిస్తున్నారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అన్నదానభవనంకు వచ్చిన భక్తులకు ఈ మసాల వడలు కూడా అన్నప్రసాదంతో రుచిగా వడ్డిస్తున్నారు. భక్తులు దీన్ని ఎంతో అనందంగా స్వీకరిస్తున్నారు. అన్నప్రసాదం ట్రస్ట్‌కు 2,200కోట్ల రూపాయలు విరాళాలు చేరడంతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హర్షం వ్యక్తం చేశారు. భగవంతుని సన్నిధిలో భక్తులకు ఆకలి తెలియకుండా వడ్డిస్తున్న అన్నప్రసాదాలకు దాతలు ఇస్తున్న సహకారం అభినందనీయంగా మారింది.

# మహిళా భద్రతకు పెద్దపీట

>> ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారన్నారు. వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ఫైర్ అయ్యారు. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.

మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ ఇదే సభలో ముఖ్యమంత్రిగా ఉన్నారని మాజీ సిఎం జగన్‌ను ఉద్దేశించి సిఎం విమర్శలు గుప్పించారు. జననాల రేటు తగ్గడం వల్ల నియోజకవర్గాల పునర్విభజనపైనా ప్రభావం పడుతురదని అనేక మంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలో జనాభా పెరగుతుండడం, దక్షణాదిలో తగ్గుతుండడం వల్ల సీట్లపై కూడా ప్రభావం పడుతురదన్న భావాన్ని వారు వ్యక్తం చేశారు.

రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈబైక్‌లు, 240 ఈఆటోలు ఉన్నాయి. నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సిఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 1000 మంది మహిళలకు ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుంబిగించింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఒకపప్రణాళిక సిద్ధం చేసింది.

మహిళా సాధికారిత వచ్చినప్పుడే సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందని సిఎం స్పష్టం చేశారు. జెండర్ ఈక్వాలిటీతో ఆర్థికంగా, సామాజికంగా సమానత్వం రావాల్సిందే అన్నారు. ఇప్పటికీ మహిళ పట్ల సమాజంలో వివక్ష చూపిస్తూనే ఉన్నామని చెప్పారు. మహిళలకు సాధికారిత టిడిపితోనే ప్రారంభమైంది. మహిళలకు ఆస్తిలో సమానహక్కు అని 2005 చట్టం చేశారని, తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి శాసనసభలో ఉండి ముఖ్యమంత్రిగా పని చేసారని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 13-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి ఉ.10.37
పుబ్బ పూర్తి
వర్జ్యం మ.12.49-2.34
దు.ఉ.10.26-11.14, 2) మ.3.13-4.01
శుభసమయం : ఉ.7.50-8.30,
సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మిథునం:**అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు జాగ్రత్త.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై అధిగమిస్తారు.

**సింహం:**ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా ఎదురుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** పూర్వపు మిత్రులనుక లిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల :**దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తువులు, వస్త్రాలుల కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.

**మీనం:**ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాల్పుల కలకలం!

>> చారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు గాంధీరోడ్డులో పుష్ప షాపింగ్ కిడ్స్ వరల్డ్ యాజమాని చంద్రశేఖర్ అతని కుటుంబసభ్యులతో నివాసం వుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజాము ఆరు మంది వ్యక్తులు చంద్రశేఖర్ ఇంటి పరిసరాల్లోకి వెళ్లి అతనిని తుపాకీతో బెదిరించి గాయపరిచారు. చంద్రశేఖర్ అగంతకుల నుండి తప్పించుకుని అక్కడి నుండి రక్తంతో తడిసిన శరీరంతో మిద్దెపైకి వచ్చి రక్షించాలని ఆరిచాడు. అప్పటికే చంద్రశేఖర్ తనపై ఎవరో దాడి చేస్తున్నారని టుటౌన్ పోలీసులకు సమాచారం అందించాడు. ఎప్పుడైతే చంద్రశేఖర్ బయటికి వచ్చి తనను చంపుతున్నారని అరిచాడో అప్పుడు అక్కడ టీ షాపులో టీ తాగడానికి వచ్చిన యువకులు ఒక్కసారిగా చంద్రశేఖర్ ఇంటి వైపుకు దూసుకెళ్లారు. అప్పటికే అప్రమత్తం అయిన అగంతకులు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే స్థానికులు గోడ దూకి ఒక వ్యక్తిని పట్టుకోగా మరో ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది వారి నుండి రెండు తుపాకీలను స్వాధీనం చేసుకున్నారు. తుపాకులతో వచ్చి కాల్పులు జరుపడానికి ప్రయత్నిస్తున్నారనే కోణంలో పోలీసులు అప్రమత్తం అయి హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అప్పటికే స్థానికులు పట్టుకున్న నలుగురు అగంతకులను పట్టుకొని విచారించడానికి పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లిపోయారు.

గాంధీరోడ్డులో ఐడిబిఐ బ్యాంకు వుండటంతో బ్యాంకులో దోపిడికి తుపాకిలతో దుండగులు వచ్చారని భావించిన పోలీసులు అక్టోపస్‌ను రప్పించడానికి సిద్ధం అయ్యారు. అయితే పరిస్థితి అదుపులోకి వస్తుండటంతో ఇదంతా స్థానికంగా వున్న ఆర్థిక లావాదేవిలతో జరిగిన ఘటనలుగా పోలీసులు భావిస్తున్నారు. పుష్ప షాపింగ్ కిడ్స్ వరల్డ్ యాజమాని చంద్రశేఖర్, గిరింపేట ఎస్ఎల్‌వి ఫర్నిచర్ యాజమాని సుబ్రమణ్యంకు మధ్య ఆర్థిక లావాదేవిలు వుండేవి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చంద్రశేఖర్ డబ్బులు బాగా ఆర్జించడం, సుబ్రమణ్యం పెట్టుబడిగా పెట్టిన డబ్బులను సైతం సంపాదించకుండా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలో చంద్రశేఖర్‌ను ఎలాగైనా బెదిరించి అతని నుండి భారీ మొత్తంలో డబ్బులు దోచుకోవాలని పక్కాగా ప్రణాళిక రచించిన సుబ్రమణ్యం ఆరు మందితో కలిసి పథకం రచించి బుధవారం అమలు చేశాడు. అయితే పథకం విఫలం కావడంతో తుపాకులతో బెదిరించడానికి వెళ్లిన అగంతకులు పోలీసులకు పట్టుబడ్డారు. సంఘటనా స్థలంను ఎస్పీ మణికంఠ చందోలు పరిశీలించారు. డిఎస్పీ సాయినాథ్, చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్‌కు, పార్టీకి దూరమయ్యా!

>> నని విజయ సాయిరెడ్డి తెలిపారు. అనేక పదవులు ఇచ్చినా అవమానాలు తట్టుకోలేక పోయానన్నారు. తాను ప్రలోభాలకు లొంగిపోయానని, విశ్వసనీయత కోల్పోయానని జగన్ అన్నారన్నారు. అయితే తాను ప్రలోభాలకు లొంగిపోలేదని, జగన్‌లోనే మార్పు వచ్చిందన్నారు. ఒకప్పుడు నాయకుడు అంటే భక్తి ఉండేది కానీ ఇప్పుడు దేవుడు మీద మాత్రమే భక్తి ఉందని తెలిపారు. కేవీ రావు తనపై దురుద్దేశ్యంతోనే కంప్లైంట్ ఇచ్చారని విజయసాయిరెడ్డి అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇదంతా చేశారన్నారు. కేవీ రావు తెలుసా అని సిఐడి అధికారులు అడిగారని, సామాజిక, ఆర్థిక అంశాల్లో తనకు కేవీ రావుకు అస్సలు పరిచయమే లేదని సమాధానం ఇచ్చానన్నారు. అరబిందో నుంచి వాటాల బదిలీపై ప్రశ్నించారని తెలిపారు. తన కుమార్తెను వారి ఇంటికి పంపించానే తప్ప, నాకు అరబిందో వాళ్లకు ఆర్థిక సంబంధాలు లేవని స్పష్టం చేశానన్నారు. విక్రాంత్‌రెడ్డి తెలుసు అని మాత్రమే చెప్పానని, లావాదేవీలు అన్ని విక్రాంత్ రెడ్డి చేశాడా అని తనను ప్రశ్నించారని చెప్పారు. తన మీద ఎందుకు కేసు పెట్టారో కామన్ ఫ్రెండ్స్ ద్వారా కేవీ రావును అడిగించానని, ఒక అధికారి ఆదేశాల మేరకు తన పేరు చెప్పినట్లు కేవీ రావు చెప్పారని వెల్లడించారు.

**విజయసాయిరెడ్డి విచారించిన సిఐడి**

కాకినాడ పోర్ట్ వాటాల బదలాయింపు కేసులో విజయసాయి రెడ్డిని విజయవాడలో సిఐడి అధికారులు విచారించారు. విచారణ అనంతరం మాట్లాడిన విజయసాయిరెడ్డి కేవీ రావు దురుద్దేశ్యంతో తనపై కంప్లైంట్ ఇచ్చారని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇదంతా చేశారన్నారు. వైవీ సుబ్బారెడ్డికి కామన్ మిత్రులని, తాను కేవీ రావుకి పరిచయం చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. సుబ్బారెడ్డి అమెరికా వెళ్లిన ప్రతిసారీ కేవీ రావు ఆతిథ్యం ఇస్తాడని, ఆది నుంచి అంతం వరకు విక్రాంత్ రెడ్డి కలిసి చేసారు అని కేవీ రావు చెప్పారన్నారు. శ్రీధరన్ సంతానం బాంబే కంపెనీ ఎవ్వరో కూడా నాకు తెలీదని, ఐఏఎస్ ధనుంజయ రెడ్డి నాకు ఏమి తెలీదు అని చెప్పారని వెల్లడించారు.

13-3Pg3exHMNWJQE.qxd:13-3Pg3exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 16 వెల: 6.50


కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకారం 2లో

రెండు ప్రైవేటు బస్సులు ఢీ ఒకరు మృతి 5లో

# మహిళా భద్రతకు పెద్దపీట

- విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో వారికి 33% రిజర్వేషన్లు ఇచ్చాం
- ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ. 300 కోట్ల వడ్డీలేని రుణాలిస్తున్నాం
- విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా డ్వాక్రా మహిళలకు సాధికారత
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ అన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. నియోజకవర్గాల్లో విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. మహిళల భద్రతకు, గౌరవానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలను అగౌరవ పరిచినా, సామాజిక మాధ్యమాల్లో వేధించినా ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని తేల్చిచెప్పారు. సాధికారిత దిశగా డ్వాక్రా సంఘాలను నడపాలని భావిస్తున్నామన్న చంద్రబాబు రూ.4,217 కోట్ల స్త్రీనిధి రుణాలు మంజూరు చేశామని వివరించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.300 కోట్లమేర వడ్డీ లేని రుణం కూడా ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చేయేడాది 65 వేల కోట్ల రూపాయల మేర రుణాలు ఇవ్వటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. ర్యాపిడో సంస్థ ద్వారా మహిళలకూ ఉపాధి కల్పించేందుకు ఒప్పందం చేసుకున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారితపై చంద్రబాబు మాట్లాడారు. 25 వేల మందికి శిక్షణ ఇప్పించేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతోనూ ఒప్పందం కుదిరిందన్నారు. 42మంది ఆశావర్కర్లకు గ్రాట్యుటీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. సూర్యకుమారి ఐఎఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారంకాదు ఇంటికి మహాలక్ష్మి అన్నామని... వారిపేరుతో రూ.5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు. స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్లకంటే తెలివైనవారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు.
దీపం 2కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలులేని ఊరూలేదు, ఇల్లు లేదన్నారు. 50లక్షలఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే >>2


బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## అమరావతి పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని!

### త్వరలోనే ముహూర్తం ఖరారు

### 189.9 కి.మీ రింగ్‌రోడ్డు తలమానికం

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభం కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనుంది. వచ్చేనెలలో అట్టహాసంగా ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దానికి ప్రధానిని ఆహ్వానించగా ఆయన అంగీకారం తెలిపినట్టు సమాచారం. తేదీ ఇంకా ఖరారు కావాల్సి ఉంది. రాజధాని పనుల పునఃప్రారంభానికి అతి త్వరలోనే ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ వస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. 2015 అక్టోబర్‌లో విజయదశమి నాడు రాజధాని పనులకు ప్రధాని మోడీ చేతుల మీదుగానే ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతున్న తరుణంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి, ఎక్కడి పనులు అక్కడే నిలిపేసింది. మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తెచ్చి, అమరావతి రైతుల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని చూసింది. అమరావతి రైతుల ఉద్యమానికి టిడిపి, జనసేనతో పాటు బిజెపి కూడా అండగా నిలిచింది. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని పనుల్ని పట్టాలెక్కించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా రాజధానికి పూర్తిస్థాయిలో అండగా నిలిచింది. కేంద్రం చొరవ వల్లే రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు రూ.15000 కోట్ల రుణాన్ని అత్యంత వేగంగా మంజూరు చేశాయి. హడ్కో కూడా రూ. 11,000 కోట్లు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి మంచి రోజులొచ్చాయి. గత ఐదేళ్లుగా నిలిచిన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కాబోతున్నాయి. దీనికి ఒకటి, రెండు రోజుల్లో ముహూర్తం ఫిక్స్ చేయనున్నారు. >>2

## తలసేమియా నిరోధానికి చర్యలు
### - మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** తలసేమియా వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో తలసేమియాపై చర్చజరిగింది. తలసేమియా బాధితులకు ఆర్థిక సాయంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆర్థికంగా అదుకోవాలని విశాఖపట్నం ఉత్తర బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుఅన్నారు. తలసేమియా వ్యాధి గురించి మంత్రి సత్య కుమార్ సమాధానం చెప్పారు. తలసేమియా బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా పెన్షన్ సౌకర్యం కల్పించడంపై మరింత దృష్టి పెడతామని తెలిపారు. ఆయుష్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా 327 వైద్యాధికారుల పోస్టులు వుంటే అందులో 67 ఖాళీగా వున్నాయని చెప్పారు. హోమియో వైద్య విధానంలో 190 పోస్టులు వుంటే అందులో 62 ఖాళీగా వున్నాయని చెప్పారు. యునాని విభాగంలో 73 పోస్టులకు 32 ఖాళీలు వున్నాయన్నారు. పారామెడికల్ సిబ్బంది విషయంలో 323 పోస్టులు మంజూరు కాగా 272 పోస్టులు ఖాళీగా వున్నాయని వివరించారు. మొత్తంగా 1087 పోస్టులు మంజూరు కాగా 458 (దాదాపు 40 శాతం మేర) >>2



# పోలవరానికి భారీ సాయం

### రూ. 2,705 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం
### ఈ ఆర్థికవత్సరంలోనే రూ. 5512 కోట్లు మంజూరు
### డయాఫ్రంవాల్ డిసెంబరు లోగా పూర్తి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 2,705 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖలు అంగీకరించాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే మొత్తం రూ.5,512 కోట్లు కేంద్రం ఇచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులివ్వడం ఇదే తొలిసారని అధికారులు చెబుతున్నారు.
పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారుగా మరో 2,705 కోట్ల రూపాయల అడ్వాన్స్ విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్ ఖాతాకు చేరనున్నాయి. తాజాగా ఇచ్చిన ఈ అడ్వాన్స్‌తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పోలవరానికి 5,512 కోట్ల రూపాయలు ఇచ్చినట్లయింది. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక 2014 నుంచి ఇప్పటివరకు ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇంతమొత్తంలో కేంద్రం నిధులు ఇవ్వలేదు. పైగా గతంలో మొదట రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేస్తే ఆనక కేంద్రం రీయింబర్స్ చేసేది. అలాంటిది ఇప్పుడు ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 5 వేల కోట్లకుపైగా అడ్వాన్ ఇచ్చింది. రెండోవిడత రూ.2,705 కోట్ల అడ్వాన్‌తో కేంద్రజలశక్తి శాఖ వరకు ఫైలు నడిచినా ఆ తర్వాత ఆర్థిక శాఖలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.1,300 కోట్లే ఇచ్చేలా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. తిరిగి ఫైలు కేంద్ర జలశక్తికి చేరింది.
రాష్ట్ర పెద్దలు కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తర్వాత మళ్లీ ఆఫైలులో మార్పు వచ్చాయి. రూ.2,705 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈవారంలోనే నిధులు రాష్ట్రానికి రానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులన్నీ వచ్చినట్లే. వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.5,936 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. పాత నిధులు పూర్తిగా, ఇప్పుడు ఇచ్చిన నిధుల్లో 75 ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఏప్రిల్ తర్వాత మళ్లీ కొత్త నిధులు తీసుకోవచ్చు. ప్రస్తుత నిధులతో 6 నెలల పాటు పోలవరం పనులకు ఎలాంటి డోకా ఉండబోదని అధికారులు చెబుతున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే 12,157 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తర్వాత రూ.2,807 కోట్లు ఇచ్చింది. ఇందులో పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కొంత అయితే రూ.2,348 >>2


## జూన్ చివరిలోగా 3 లక్షల ఇళ్లు

**విజయవాడ,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే జూన్ నెలాఖరులోగా 3 లక్షల గృహాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 201924 మధ్య కాలంలో రాష్ట్రానికి మొత్తం 18.04 లక్షల గృహాలు మంజూరైతే గతప్రభుత్వం కేవలం 5.87 లక్షల గృహాలను మాత్రమే పూర్తి చేసి, 12.20 లక్షల గృహనిర్మాణాలను అసంపూర్తిగా విడిచిపెట్టేసిందని పేర్కొన్నారు.
అదే విధంగా 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఎస్సీ గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 అదనపు ఆర్థిక సాయం అందించేదని, కానీ గత ప్రభుత్వం ఈ అదనపు సాయాన్ని రద్దుచేయడమేగాక యూనిట్ విలువను రూ.1.80 లక్షలకు తగ్గించేసిందన్నారు. ఈ మొత్తంలో కేవలం రూ.30,000 మాత్రమే గతప్రభుత్వం అందజేయడం జరిగిందనితెలిపారు. గృహ నిర్మా >>2

## ఆ ముగ్గురు ఐపిఎస్‌ల సస్పెన్షన్ పొడిగింపు
### - జత్వానీ కేసు

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబై నటి కాదంబరి జత్వానీ వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఐపిఎస్ అధికారుల సస్పెన్షన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ సీతా రామాంజనేయులు, విజయవాడ మాజీ సిపి కాంతి రానా టాటా, ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీ సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. అయితే 2025 సెప్టెంబర్ 25 వరకూ వారి సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది. రివ్యూ కమిటీ సిఫార్సుల అనంతరం ముగ్గురుఐపీఎస్ అధికారుల సస్పెన్షన్‌ను పొడిగిస్తున్నట్టుగా ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈఅధికారులు ముగ్గురు అఖిల భారత సర్వీసు నిబంధనల్నీ ఉల్లంఘించారని వారిపై అభియోగాలు ఉన్నాయి.

### కోటరీ వల్లే జగన్‌కు, పార్టీకి
# దూరమయ్యా!
### వైఎస్సార్సీలో పదవులేకాదు.. అవమానాలూ ఎదుర్కొన్నా: మాజీ ఎంపి విజయసాయి



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌కు ఎవరినైనా పరిచయం చేయాలనుకుంటే, ముందుగా కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని వైఎస్సార్సీ మాజీనేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపించారు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసిన తర్వాత తొలిసారి ఆ పార్టీ గురించి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసు విచారణలో భాగంగా విజయవాడలోని సిఐడి కార్యాలయానికి విజయసాయిరెడ్డి హాజరయ్యారు. విచారణ అనంతరం మాట్లాడిన విజయసాయి జగన్‌లో మార్పు వచ్చిందని అన్నారు. అందుకే మనసు విరిగిందన్నారు. చుట్టూ ఉన్నవాళ్ల మాటలు జగన్ వినడంవల్లే తాను పార్టీకి దూరమయ్యానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక నా మనసు విరిగి పోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పానన్నారు. జగన్‌కు భవిష్యత్ ఉండాలంటే కోటరీ నుంచి బయటపడాలని, నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని, అలా వింటే నాయకుడు, పార్టీ, ప్రజలు నష్టపోతారని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్సీలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా >>2

# చిత్తూరులో కాల్పుల కలకలం!


సంఘటనా స్థలంలో అగంతకులను పట్టుకోవడానికి సిద్ధమైన పోలీసులు

### గాంధీరోడ్డులోని ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో ఆగంతకులు తుపాకులతో హల్‌చల్
### హత్య చేయడానికి పక్కా ప్లాన్‌తో వెళ్లి పట్టుబడ్డ నిందితులు
### దెబ్బలు తిన్న వ్యక్తి పోలీసులకు తెలియజేసిన సమాచారం
### అప్పటికే స్థానికులు చేరి నలుగురు నిందితులను చితకబాది పోలీసులకు అప్పగింత

**చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:** చిత్తూరు నగర ప్రజానీకం బుధవారం తెల్లవారు జాము ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చిత్తూరు నగరంలోని గాంధీ రోడ్డులో ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో అగంతకులు తుపాకులతో ఓ వ్యక్తిపై కాల్పులు జరిపారని విస్తృతంగా ప్రచారం జరుగడంతో చిత్తూరు ప్రజల నిద్రమత్తు ఒక్కసారిగా వదిలిపోయింది. గాంధీరోడ్డులోని ఐడిబిఐ బ్యాంకును దోపిడి చేయడానికి తుపాకులతో అగంతకులు వచ్చారని ఓ వైపు మరోవైపు ఐడిబిఐ బ్యాంకు భవనం వున్న ప్రాంతంలో ఓ వ్యక్తిని హత్య చేయడానికి సుపారీ తీసుకుని అగంతకులు వచ్చారని మరోవైపు విస్తృతంగా ప్రచారం జరుగడంతో చిత్తూరు నగరంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ ప్రారంభమైంది. అయితే పక్కా ప్లాన్‌తో ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో వున్న భవనంలోకి వెళ్లిన ఆరుగురు అగంతకుల ప్లాన్ విఫలం అయ్యింది. అగంతకులు హత్య చేయాలని భావించిన వ్యక్తి వారి నుండి తప్పించుకుని బయటికి వచ్చి కేకలు వేయడంతో స్థానికులు హుటాహుటిన వెళ్లి అగంతకులను పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ విషయం టుటౌన్ పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అగంతకుల వద్ద తుపాకీలు వుండటం, వారు భవనంలోపలే వుండటంతో వారిని పట్టుకోవడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు.
పోలీసులు, స్థానికులు కొంతమంది ధైర్యం చేసి అగంతకులు వున్న చోటుకు వెళ్లడంతో వారు అక్కడ కన్పించకపోవడంతో వారిని స్థానికులు వెతికి పట్టుకున్నారు. ఆరుమంది అగంతకులువుండగా వీరిలో నలుగురిని స్థానికులు పట్టుకున్నారు. మరో ఇద్దరు అగంతకులు అక్కడి నుండి తప్పించుకుని పారిపోయారు. అగంతకులను చితకబాదిన స్థానికులు వారి నుండి రెండు తుపాకీలు స్వాధీనంచేసుకుని ఆపైఅగంతకులు, తుపాకీలను పోలీసులకు అప్పగిం >>2

## కొడాలి నానికి హైకోర్టులో ఊరట

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొడాలి నానికి హైకోర్టులో ఊరట లభించింది. విశాఖలో తనపై నమోదు అయిన కేసును క్వాష్ చేయాలని ఆయన పిటిషన్ వేయగా 35(3) కింద నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అధికారంలో ఉన్నప్పుడు కొడాలి నాని మూడేళ్లపాటు చంద్రబాబు లోకేశ్‌లపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని కిందటి ఏడాది నవంబర్‌లో విశాఖ మూడో పట్టణపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు వచ్చింది. దీంతో ఆయనపై కేసు నమోదు అయ్యింది.

# శ్రీవారి 'అన్న ప్రసాదా'నికి విరాళాల వెల్లువ



### దాతలనుంచి అందిన విరాళాలు రూ. 2,200 కోట్లు పైనే
### నాలుగు దశాబ్దాల క్రితం రెండు వేల మందితో మొదలైన అన్నదానం.. ఇప్పుడు రోజుకు లక్షమందిపైనే

**తిరుమల, మార్చి 12, ప్రభాతవార్త:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అందిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు 2,200కోట్ల రూపాయలు విరాళాలు చేరాయి. ఇప్పటివరకు 9.7 లక్షలమంది దాతలు అన్నప్రసాదం కోసం పలు రకాలుగా విరాళాలందించారు. వీరిలో 139మంది దాతలు కోటి రూపాయలు, ఆపైన విరాళాలుగా ఇచ్చినదాతలు ఉండటం విశేషం. ఐదేళ్ల క్రిందట వరకు వెయ్యికోట్ల రూపాయలు విరాళాలు ఉన్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్ తాజాగా 2,200కోట్ల రూపాయలు మార్కును దాటింది. తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న 14రకాల పథకాలు, ట్రస్ట్‌లలో అన్నప్రసాదం ట్రస్ట్‌కే అధికంగా విరాళాలు ఇవ్వడం విశేషం. 1985వ సంవత్సరంలో తిరుమలలో ఉచిత అన్నదానం పేరుతో పథకాన్ని అప్పటి >>2

## చెవిరెడ్డికి పోలీసు నోటీసులు
### ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు

**ఒంగోలు, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ నమోదైన ఐదు కేసులకు సంబంధించి చెవిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ >>2

13-3Pg6exHMNWJQE.qxd OK:13-3Pg6exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1





విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## 14న గిరి ప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, మార్చి 12, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఆలయంనుండి శ్రీ గంగాభవానీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల గిరి ప్రదక్షణ ఈనెల 14 శుక్రవారం జరుగుతుందని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55గంటలకు పాత గాలిగోపురం, ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత అమ్మవారి ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై, విద్యాధరపురం, నాలుగుస్థంబాల సెంటర్, పాలఫ్యాక్టరీ, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఇఓ తెలిపారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన గొట్టిపాటి వేంకట రమణ రు1,00,116లను, గొట్టిపాటి అరుణకుమారి రు1,00,116లను విరాళంగా అందించారు. దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## వరుస దొంగతనాల కేసులను ఛేదించిన
### గజపతినగరం పోలీసులు

**గజపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త :** గజపతినగరంలో గత నెల 21వ తేదీన సంచలనం సృష్టించిన 8 షాపుల్లో వరుస దొంగతనాలు కేసులను గజపతినగరం పోలీసులు అత్యంత చాకచక్యంగా సేదించారు. ఈ కేసు కు సంబంధించి నలుగురు అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 88 వేల 620 రూపాయలు నగదు, 9 స్మార్ట్ సెల్ ఫోన్లు, మూడు చేతి వాచీలు, ఒక ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 21వ తేదీన గజపతినగరం పట్టణంలోని 8 దుకాణాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించి గజపతినగరం సీఐ సీఏవి రమణ, సబ్ ఇన్స్పెక్టర్ కే .లక్ష్మణరావు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. దొంగతనాల సమయంలో సిసి ఫుటేజీల ఆధారంగా సాంకేతికత నైపుణ్యంతో దొంగలను అతి తక్కువ సమయంలో పట్టుకోగలిగారు. మంగళవారం రాత్రి గజపతినగరం రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న గుల్లిపెల్లి కిరణ్ కుమార్ (ఎస్.కోట) రావుల రమణ( కొత్తవలస) శ్రీను నాయక్ (పలాస) షేక్ బాషా (విశాఖపట్నం) అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి చోరీ సొత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనాల్లో భాగస్వాములైన వెంకటేష్ శివగౌడ, లంబు రవి ల కోసం గాలిస్తున్నారు. ఈ ముఠా పై రాష్ట్రంలోని తుని, నెల్లూరు, విజయనగరం వన్ టౌన్, ఎస్.కోట, బొండపల్లి పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నట్లు తెలిపారు. అలాగే కర్ణాటక, మహారాష్ట్ర ,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఈ ముఠా దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. హైడ్రాలిక్ షట్టర్లను చేతులతోనే తెరవడం లో ఈ ముఠా సిద్ధహస్తులు అన్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఏవి రమణ, ఎస్సై కె .లక్ష్మణరావు పాల్గొన్నారు.

# నిరంతర మార్కెట్ డిమాండ్ ఉండే పంట మొక్కజొన్న

## ఆహార వినియోగానికి మాత్రమే కాకుండా ఇథనాల్ ఉత్పత్తికీ అవసరమైన పంట

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** మొక్కజొన్న సాగులో దిగుబడులు పెంచటానికి నూతన సాంకేతిక ఆవిష్కరణలు,ఇతర సమస్యలు అధిగమించే పద్ధతులు అనే అంశంపై వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యశాలను నిర్వహించింది.రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం ఎక్కువగా వున్న గుంటూరు ,బాపట్ల, అనంతపూర్,శ్రీ సత్యసాయి,నంద్యాల ,కర్నూలు ,ఏలూరు ,యన్ టి ఆర్,శ్రీకాకుళం జిల్లాలలోని ఎంపిక చేసుకున్న ఔత్సాహిక రైతులు ,ఎగుమతి దారులు,ప్రాసెసింగ్ యూనిట్ వారు ,వ్యవసాయ అధికారులు ,శాస్త్రవేత్తలతో రాష్ట్ర స్థాయి కార్యశాలలో మొక్క జొన్న సాగు అవగాహన కల్పించారు. కార్యక్రమములో డిల్లిరావు ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ మొక్కజొన్నకు గత కొన్ని సంవత్సరాల నుండి దేశీయముగా ఆహార వినియోగదారుల అవసరాలకు మాత్రమే కాకుండా,ఎగుమతులకు అవకాశం ఎక్కువుగా వుండటం ,ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుదలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు కారణముగా మన దేశములో మొక్కజొన్న సాగుకు విపరీతమైన వాణిజ్య అవకాశాలు మెరుగు అయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారి బయోఇంధనాల జాతీయ విధానం 2018 ను

**- వ్యవసాయ సంచాల కులు ఢిల్లీ రావు**

అనుసరించి వాహన రంగములో ఇంధనం వాడే పెట్రోల్ లో తప్పనిసరిగా 20 శాతం ఇథనాల్ కలపాలని ఇచ్చిన కేంద్ర 20 ఆదేశాలకు ,ఇథనాల్ ముడి సరుకు గా గల మొక్కజొన్న కు మరింత డిమాండ్ పెరిగిందని తెలిపారు .రాబోవు కాలంలో ఇథనాల్ మిశ్రమాన్ని 50 శాతం పెంచే అవకాశం ఉంటుంది అని తెలిపారు .కావున మొక్కజొన్న కు నిరంతరముగా నిలకడగా మార్కెట్ డిమాండ్ వుం టుందని తెలిపారు. పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశం మొక్కజొన్న సాగు ప్రపంచ మొక్కజొన్న విస్తీర్ణం లో 4 వ స్థానం ,ఉత్పత్తిలో 7 వ స్థానం లో వుందని తెలిపారు .మొక్కజొన్న పంట 10 డిగ్రీల ఉష్ణోగ్రత నుండి 36 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు పండగలదని తెలిపారు .గుంటూరు జిల్లా ఉత్పాదకత లో హెక్టారుకు 12 మెట్రిక్ టన్నులు సాధించి దేశములోనే అధికముగా నిలిచిందని తెలిపారు. చంద్రమోహన్ రెడ్డి మొక్కజొన్న సాగులో వివిధ రకాల ఎంపిక ,వాటి లక్షణాలు తెలిపారు .కోత మరియు కోత అనంతర విధానాలపై చర్చించారు. శాస్త్ర వేత్తలు తెగుళ్ల ,పురుగుల మరియు కలుపు యాజమాన్యం పై ప్రసంగించారు . ఏలూరు జిల్లా ముసునూరు మండలం రైతు యనమదల యుగంధర్ మాట్లాడుతూ మొక్కజొన్న కోత వ్యయప్రయాసలకు లోనై వున్నందున మొక్కజొన్న మొక్క నుండి కండెను వేరు చేసే ..కండేతీత యంత్రాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి అని అవి రాయితీపై ఎక్కువ సంఖ్యలో అందించాలి.

# పిటి వారెంట్‌పై వర్రా రవీందర్‌రెడ్డి అరెస్ట్

## - 14 రోజుల రిమాండ్, సబ్‌జైలుకు తరలించిన పోలీసులు

**జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెచ్చిపోయి రాయటానికి వీలుకాని భాషలో సోషల్ మీడియాలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, షర్మిలపై అనుచిత వ్యాఖ్యలతో చెలరేగి పోయిన నేరానికి సంబంధించి వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీందర్‌రెడ్డిని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు బుధవారం అరెస్ట్‌చేశారు. పిటి వారెంట్‌పై కడప నుండి తెల్లవారుఝామున జగ్గయ్యపేట సిఐ కార్యాలయానికి పోలీసులు తీసుకువచ్చారు. 2024 జనవరిలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, షర్మిలపై సోషల్ మీడియాలో నీచమైన భాషలో అనుచిత వ్యాఖ్యానాలతో ఇష్టవచ్చిన రీతిలో ప్రవర్తించాడని జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదుచేశారు. నిందితుడు రవీందర్‌రెడ్డిని సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్థానిక కోర్టులో హాజరు పర్చారు. కోర్టు వారు 14 రోజులపాటు రిమాండ్ విధించటంతో పోలీసులు నిందితుడిని స్థానిక సబ్‌జైలుకు తరలించారు.

## సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు: విఆర్‌ఓ అసోసియేషన్

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు రాష్ట్ర విఆర్ఓ అసోసియేషన్ తరపున అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు కృతజ్ఞతలు తెలిపారు. విఆర్‌ఓలకు రెవెన్యూ శాఖకు సంబంధంలేని విధులు చెప్పవద్దంటూ ఆదేశాలిచ్చినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేలా ఎంపిడిఓలకు, మున్సిపల్ కమీషనర్లకు, పంచాయితీ సెక్రటరీలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సేవలు ఆలస్యమవుతున్నాయని ఈనెల 10 న మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే 11వ తేదీన సిఎం చంద్రబాబు నాయుడు పైన తెలిపిన ఆదేశాలిచ్చారు.

# వ్యవస్థ బాగు చేసే నాయకుణ్ని చూస్తున్నాం

## మంత్రి లోకేశ్‌కు ఉపసభాపతి రఘురామ ప్రశంస

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థ బాగుపడాలన్నా పాడవ్వాలన్నా నాయకుడే ముఖ్యం. వ్యవస్థ పాడవ్వాలంటే నాయకుడి పాత్ర ఎలా ఉంటుందో గతంలో చూశాం. బాగుపడాలంటే ఏం చేయాలో లోకేశ్ తన అద్భుతమైన ప్రజంటేషన్‌లో చూపారు. నేను కామెంట్లు చేయడం తప్పితే ప్రశంసలు ఇవ్వను. కానీ మీరు ప్రజల మనసు దోచుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు అని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అభినందించారు. పాఠశాలలకు సున్నా, ఒకటి, రెండు కాకుండా మూడు నాలుగు, ఐదు స్టార్లు ఉండాలని చెప్పారు. ఏ నియోజకవర్గంలో అయితే ముందుగా సున్నా, ఒకటి, రెండు లేకుండా చేస్తారో వారికి ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి కలిపి ప్రత్యేకంగా డిన్నర్ ఇస్తే ప్రోత్సాహకంగా ఉంటుంది. ఎమ్మెల్యేలు తమ కోసమైనా విద్యార్థుల సంక్షేమాన్ని చూస్తారు. మీరు అంగీకరిస్తే మూడు నెలల్లో నేనే డిన్నర్‌కు వస్తాను. లోకేశ్ సుమారు 1.15 గంటలు ప్రసంగించినా అప్పుడే అయిపోయిందా అన్నట్లుగా ప్రజంటేషన్ ఇచ్చారు. దీంతో జూన్, జులైల్లో పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతాయనే విశ్వాసం వచ్చింది అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల విద్యాశాఖకు రూ.31805 కోట్లు, ఉన్నత విద్యాశాఖకు రూ.2506 కోట్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1229 కోట్లు, సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖకు రూ.534 కోట్ల మంజూరుకు సభ ఆమోదం తెలిపింది. సభలోని సభ్యులే కాకుండా ఇక్కడకు రాకుండా టీవీల్లో వీక్షించే శాసనసభ్యులు కూడా కాదనలేని విధంగా ప్రజంటేషన్ ఉందని పరోక్షంగా వైకాపా ఎమ్మెల్యేలలను ఉద్దేశించి స్పీకర్ వ్యాఖ్యానించారు.

### నేడు ఆతుకూరి మొల్లమాంబ జయంతి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రసిద్ధ తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, కలెక్టరేట్లలోనూ, రాష్ట్ర సచివాలయంలోని అన్ని శాఖల్లోనూ మొల్ల జయంతి నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 10వ తరగతి పరీక్షలను సక్రమంగా నిర్వహించాలి

## - అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** :రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకూ నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేని రీతిలో సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,విద్యా తదితర శాఖల అధికారులను ఆదేశించారు.పదవ తరగతి పరీక్షలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు, ఎస్పిలతో వీడియో సమావేశం ద్వారా సన్నాహక ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చీఫ్ సూపరింటిండెంట్ మినహా ఎవరి మొబైల్ ఫోన్ ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.ఎవరైనా మొబైల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటువద్దే వాటిని సేకరించి భద్రపర్చి పరీక్ష అనంతరం వాటిని తిరిగి అప్పగించాలన్నారు.పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలని చెప్పారు.అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలోని జిరాక్సు,నెట్ సెంటర్లన్నీ మూసి ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో వివిధ సోషల్ మీడియా సహా ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ఎక్కడైనా అలాంటివి వ్యాప్తి జరిగితే వెంటనే విచారణ చేసి తగిన స్పష్టత ఇవ్వాలని నకిలీ వార్తలు ప్రసారం చేసినట్టు తేలితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇటీవల బిఇడి పరీక్షల నిర్వహణ సమయంలో పేపర్ లీక్ వంటి వదంతులు వచ్చాయని కావున అలాంటి వాటిపై పూర్తి అప్రమత్తంగా ఉండి పరీక్షల సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు. రానున్న10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేలా వెంటనే జిల్లా కలక్టర్,ఎస్పిల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలని చెప్పారు.

# కీలకమైన మందుల సరఫరాపై పటిష్టమైన నియంత్రణ ఉండాలి

## మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సమీక్ష

**అమరావతి,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యానికి కీలకమైన మందుల నాణ్యత, సరఫరాలపై నియంత్రణను మరింత పటిష్టం చేయాలని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఏ) అధికారుల్ని ఆదేశించారు. డిసిఏ పనితీరు, సాధిస్తున్న ఫలితాలపై బుధవారంనాడు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో దాదాపు మూడు గంటల పాటు సమీక్ష చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు. డిసిఏ డైరెక్టర్ జనరల్ శ్రీ రవి పట్టణ్‌శెట్టి , డైరెక్టర్ ఎం.బి.ఆర్.ప్రసాద్ తో పాటు మొత్తం 80 మంది అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. "నాణ్యమైన మందులు అందేలా చూడడానికి డిసిఏ అనే వ్యవస్థ ఉందని, అది ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సమర్థవంతంగా పనిచేస్తోంది" అన్న భావన కలిగిలా అధికారులు పనిచేయాలని మంత్రి నొక్కి వక్కాణించారు. తమకందుతున్న సమాచారం ప్రకారం డ్రగ్ ఇన్స్ పెక్టర్లు మొక్కుబడిగా తనిఖీలు చేపడుతున్నారని, ఈ వైఖరిలో మార్పు రావాలని ఆయన సూచించారు. క్రమేణా తనిఖీల సంఖ్య మరియు వాటి నాణ్యత తగ్గడంపై సంఖ్యాపరంగా వివరాల్ని డిసిఏ అధికారుల ముందు ఉంచి, వీటికి సంబంధించి తక్షణమే మార్పు వచ్చేలా విధివిధానాలను రూపొందించాలని ఆయన ఆదేశించారు. 2015 16లో ప్రతి డ్రగ్ ఇన్స్ పెక్టర్ 538 తనిఖీలు చేయగా 202324లో అది 501కి పడిపోయిందని, దీంతో పాటు డ్రగ్ ఇన్స్ పెక్టర్లు సేకరించే మందుల నమూనాల విషయంలో కూడా చిత్తశుద్ధి కొరవడినట్లు వెల్లడయ్యిందని వివరిస్తూ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాంపిలింగ్ విధానం, నాణ్యతలను సూచించే దిశగా...డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సేకరించిన నమూనాల్లో మూడు శాతం ఎన్ ఎస్క్యు (నాట్ ఆఫ్ స్టాండర్డ్ క్వాలిటీ) గా ఉండాలని కేంద్రం నిర్దేశించిన, 20152019 కాలంలో ఎన్ ఎస్క్యు నాలుగు శాతానికి పైగా ఉండగా అది 201920లో 2.22 శాతం నుంచి 202324కు 1.52 శాతానికి పడిపోయిందని మంత్రి వివరించారు. ఇది ఆమోదయోగ్యం కాదని, నమూనాల సేకరణ యధాలాపంగా కాకుండా ముందస్తు సమాచార సేకరణతో పటిష్టంగా జరగాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తాము కోరుకున్న విధంగానో లేక వేరే పనిమీద వెళ్తూ దారిలో ఉండే మందుల షాపుల తనిఖీ చేపట్టకుండా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ ద్వారా తనిఖీలు చేపట్టాలని మంత్రి సూచించారు.



నాణ్యమైన రక్తం ప్రాధాన్యత దృష్ట్యా బ్లడ్ బ్యాంకులపై కూడా పటిష్టమైన నిఘా ఉంచాలని మంత్రి డ్రగ్ ఇన్స్ పెక్టర్లను ఆదేశించారురాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల్లోని ఏయే ప్రాంతాల నుంచి కల్తీ మందులు వస్తున్నాయో, వాటిని ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారో అన్న సమాచారాన్ని సేకరించే వ్యవస్థను ఏర్పరుచుకుని ప్రభావంతమైన తనిఖీలు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న యాంటీ బయోటిక్స్ వినియోగాన్ని అరికట్టడానికి... అధిక మోతాదులో వాటిని విక్రయిస్తున్న షాపుల వివరాల్ని సేకరించి, వారు వైద్యుల సూచనల మేరకు వాటిని విక్రయిస్తున్నారా లేదా అన్న విషయంపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అదే విధంగా యువతను, ప్రజలను వ్యసనాలకు గురిచేసే మందుల విక్రయంపై కూడా దృష్టి పెట్టాలన్నారు.

## బడ్జెట్‌కు సంబంధించిన వినియోగంపై మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ సమీక్ష

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెట్ కు సంబంధించిన వినియోగం పై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మైనారిటీ సంక్షేమ పేషి కార్యాలయంలో అధికారులతో మంత్రి చర్చించారు. ప్రస్తుత మార్చి నెల ఆఖరిలోగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి కేటాయించబడిన బడ్జెట్లో ఆయా పనులకు సంబంధించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెట్ కు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిధుల వినియోగం అయ్యేలాగా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలోని షాది ఖానాల నిర్వహణ విషయంలో ప్రస్తుత గైడ్ లైన్స్ స్థానంలో కొత్త గైడ్ లైన్స్ రూపొందించి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి, సక్రమ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. ప్రభుత్వం నుండి అందుతున్న పింఛన్ల సొమ్మును మసీదుల నిర్వహణ కమిటీలకు కాకుండా నేరుగా తమకే అందేలా చూడాలన్నారు.

# తిరుమల సమాచారం

## ఉభయదేవేరులతో తెప్పపై మలయప్ప

### - గోవిందనామస్మరణలతో పుష్కరిణి పులకింత



**తిరుమల,మార్చి 12ప్రభాత వార్త ప్రతినిధి:** వేసవిలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తూ సేదదీరడానికి ఐదు రోజులు జరిపించే సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవరోజు బుధవారం రాత్రి మలయప్ప స్వామిగా అభయమిచ్చారు.. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి మాఢవీధుల్లో ఊరేగుతూ తెప్పపై మూడుచుట్లు విహరించాడు. పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విజిలెన్స్ వింగ్ విఎస్ఓ ఎస్వీవిరామ్‌కుమార్, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, ఆలయ ఏవిఎస్‌ఓ రాజశేఖర్ కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది. అన్నమయ్య ప్రాజెక్ట కళాకారులు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు. కాగా తెప్పోత్సవంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డిజి ఆర్‌కె మీనా దంపతులు పాల్గొన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదానికి రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతి నిధి:** టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు బుధవారం దాత 10లక్షలు రూపాయలు చెక్కు విరాళమిచ్చారు. కర్నాటక బెంగుళూరుకు చెందిన త్రిచండి మహాలక్ష్మి కుటుంబంతో కలసి అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కును ఆలయం ముందు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు అందజేశారు. దాతలు విరాళాలివ్వడంపట్ల డిప్యూటీ ఇఒ అబినందించారు.

# నూతన ల్యాబ్‌లో నెయ్యి నాణ్యత పరీక్షలు!

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూల తయారీకి వినియోగించే నెయ్యినాణ్యతగా ఉన్నా మరీ నాణ్యత పరీక్షలు టిటిడి సొంత నూతన పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలతో చేయిస్తున్నారు. దీనివల్ల సకాలంలో లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిని అందుబాటులో ఉంచడం కొంత కష్టమవుతోంది. అయితే తిరుమలలో రోజుకు లడ్డూల తయారీకి, అన్నప్రసాదాలకు 12వేల కిలోల నెయ్యి వినియోగం ఉంది. ఈ నెయ్యిని ప్రస్తుతం టిటిడికి కర్నాటక డైరీ నందిని డైరీ నుండి సరషరా అవుతోంది. సకాలంలో బెంగుళూరునుండి నెయ్యిట్యాంకర్లు తిరుమలకు చేరుకుంటున్నాయి. ఇక్కడ నూతనంగా 70లక్షల రూపాయలుతో గ్యాస్‌క్రోమోటోగ్రాఫ్, హైఫర్మార్నన్స్ లిక్విడ్ క్రొమోటోగ్రాఫ్ యంత్రాలు ఏర్పాటుచేసిన అధునాతన పరికరాలు కొత్తవి కావడంతో పరీక్షలు కొంత జాప్యం అవుతోంది. ఇప్పుడు లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యి వినియోగం ఆలస్యమవుతోందని తెలుస్తున్నా టిటిడి ఆలయ ,పోటు వర్గాలు మాత్రం ఇబ్బంది లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరుమలలో 23వేల కిలోల నెయ్యి(రెండు రోజులకు సరిపడే) సిద్ధంగా నిల్వఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎప్పటిలాగానే రోజుకు 3.50లక్షల లడ్డూలు తయారుచేస్తున్నట్లు పోటు వర్గాలు తెలిపారు. టెండర్‌దారులు సకాలంలో నెయ్యిని సరఫరా చేస్తున్నారు. అయితే పరీక్షల వల్ల ఎలాంటి అవాంతరాలు లేవని టిటిడి వర్గాల సమాచారం. తిరుమలలో లడ్డూలు ,అన్నప్రసాదాల తయారీకి ఎక్కడా నెయ్యి కొరత లేదు.

# తెలుగుగంగ అదనపు పైప్‌లైన్‌కు టిటిడి రూ.9కోట్లు సాయం



**తిరుమల, మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు నీటి అవసరాలకోసం తెలుగుగంగ నీటిని సరఫరాచేయడానికి టిటిడి నుండి అదనపు పైపులైన్ కోసం 9కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎండి పుత్తూరునుండి మంగళం వరకు 1,235 ఆర్ఎంటి దూరం ఈ అదనపు పైపులైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకు గాను టిటిడి నుండి తిరుపతి నగరపాలకసంస్థకు 9కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేస్తూ దేవాదాయశాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు టిటిడి ఇఒకు ఉత్తర్వులు పంపారు.

## స్వామివారి అనుగ్రహంతో శుభాలు కలగాలి :ప్రముఖులు

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వకస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ నాగప్పన్, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల, మాజీ రాష్ట్రఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ తదితరులు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తుల సేవలో తిరుమల పోలీసులు

## అతిధిగృహం నిర్మాణానికి ప్రతిపాదనలు



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులతో పాటు పోలీసు అధికారులు, పోలీసు ఉద్యోగుల కుటుంబాలు వస్తుంటారు.ఇలా వస్తున్న వారికి వసతి కల్పించేందుకు వీలుగా ఇప్పటికే తిరుపతి జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో గరుడ -1 విశ్రాంతి భవనం నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఇందులో అన్ని వసతులతో గదులు కేటాయిస్తున్నారు. పోలీసు విశ్రాంతి భవనానికి డిమాండ్ పెరగడంతో అవసరాల మేరకు గరుడ -2 పోలీసు విశ్రాంతి నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర పోలీసుహౌసింగ్ కార్పొరేషన్ డిజి ఆర్‌కె మీనా తిరుమలలో గరుడ -2 విశ్రాంతి భవనం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో 2 గరుడ నిర్మాణం కోసం ఖాళీస్థలం వివరాలను తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్‌తో కలసి పరిశీలించి వివరాలు తీసుకున్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలపై ఒత్తిడి చేయొద్దు: మంత్రి లోకేష్



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కొన్ని కళాశాలలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నట్టు "ఎక్స్" వేదిక లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీలు తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించామని లోకేశ్ గుర్తు చేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో తాను జరిపిన చర్చల్లో భాగంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెట్టిన రూ.4,271 కోట్ల బకాయిలు కూడా విడతల వారీగా చెల్లిస్తామని చెప్పినట్టు తెలిపారు. తన ప్రతిపాదనకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కూడా అంగీకరించాయని లోకేశ్ గుర్తు చేశారు. గత ప్రభుత్వ విధానాన్ని మార్చి ఇప్పుడు ఫీజులు నేరుగా కళాశాలలకే చెల్లిస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన ఫీజు బకాయిలు అతి త్వరలోనే చెల్లిస్తామన్నారు. ఒకవేళ ఏదైనా కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తల్లిదండ్రులు, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని తేల్చిచెప్పారు. ఒక వేళ ఏదైనా కళాశాల యాజమాన్యం విద్యార్థుల పై ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు నేరుగా నా దృష్టికి తీసుకురండి.

ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. తల్లితండ్రులు, విద్యార్థుల పై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు.

# ఉక్కు రంగంలో స్థిరమైన అభివృద్ధికి ప్రణాళికలు

## కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



సభలో మాట్లాడుతున్న కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:**ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన.అభివృద్ధి స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్‌పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్ ను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందని అన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి , స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్ పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోదీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని పేర్కొన్నారు. 2020 21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ వృద్ధి బిదిశ వృద్ధిని అధిగమించిందని, ఇది ఆర్థిక అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఎస్ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తున్నట్టు, నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్ అండ్ డి పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు.

పరిశ్రమ నాయకులు, విద్యా నిపుణులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, స్టార్టప్‌లు వంటి వాటాదారులంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్టీల్ పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్, విద్యారంగం ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా పార్టీ వెంటే ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## వైఎస్సార్సీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ సిఎం జగన్



వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న జగన్

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఇన్నేళ్ల ప్రయాణంలో తన వెంట నడిచిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఓ సందేశం విడుదల చేశారాయన . నాన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకూ తమ భుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలు , అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. నా ఒక్కడితో మొదలై ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ప్రజల ఆశీస్సులతో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతర ప్రజలతోనే ఉంది. ప్రజల కోసం పనిచేస్తూనే ఉంది. అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధిని అందించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించడం దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్గా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. విలువలకు విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిన పార్టీ పట్ల నా పట్ల నమ్మకంతో విశ్వాసంతో నాతో నడుస్తున్న పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు అంటూ ఇవాళ పార్టీ కేంద్రకార్యాలయంలో జరిగిన వేడుకల చిత్రాలను షేర్ చేశారాయన.

# మానసిక ఒత్తిడిని తగ్గించే 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'

**గుంతకల్లు రైల్వే,మార్చి 12,ప్రభాతవార్త** ప్రస్తుత స్పీడ్ యుగంలో ప్రజల్లో ప్రశాంతత కరువై ఆనందానికి నోచుకోలేక హృద్రోగ వ్యాధుల బారిన పడుతున్నారని వక్తలు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువు రవి శంకర్ మానవ జీవన విధానం, శైలీ, అంశాలను పరిగణనలోకి తీసుకుని 1981లో స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమం ద్వారా రైల్వే కార్మికులలో ప్రశాంతతను నెలకొల్పుకునేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయన మార్గ దర్శకత్వంలో బుధవారం స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యవస్థలో వస్తున్న పరిణామాల వల్ల సగటు మనిషికి ప్రశాంతతా కరువైందన్నారు. తద్వారా స్ట్రెస్‌కు గురై మానసికంగా ప్రశాంతత కోల్పోయి మెదడు,గుండెలపై ఒత్తిడి పెరిగి అనారోగ్యాలకు కారణమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఒ క్యాప్రిల్ అరోరా, స్వచ్ఛంధ సేవ సంస్థ ప్రతినిధి మమత, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు, డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై నాణ్యమైన నూలు

## - మంత్రి సవిత

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత కార్మికులతో పాటు డ్వాక్రా సంఘాల్లో ఉండే చేనేత వృత్తిలో ఉండే మహిళలకు నాణ్యమైన నూలును 15 శాతం సబ్సిడీతో ఇస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బుధవారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందించారు. ముడి సరుకు సరఫరా పథకం కింద చేనేత కార్మికులకు, డ్వాక్రా చేనేత మహిళలకు 15 శాతం సబ్సిడీపై నాణ్యమైన నూలు అందజేస్తున్నామన్నారు. నూలుపై సబ్సిడీతో పాటు రవాణాపై ఒకటి నుంచి 10 శాతం రవాణా సబ్సిడీ కూడా అందజేస్తున్నామన్నారు. జ్యూట్/కాయర్ నూలుపై 10 శాతం, పట్టు నూలుపై ఒక శాతం, సాధారణ అమ్మకాలపై 2.5 శాతం రవాణా సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పథకం కింద చేనేత, డ్వాకా మహిళలతో పాటు సహకార సంఘాలు, సంయుక్త బాధ్యతా గ్రూపుల సభ్యులతో పాటు వ్యాపారులకు కూడా ఈ సబ్సిడీ అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.రవాణా రాయితీ కుడా 1నుంచి 10 శాతం అందజేస్తున్నాం, జ్యూట్/కాయర్ నూలుపై 10 శాతం, పట్టు నూలుపై ఒక శాతం, సాధారణ అమ్మకాలపై 2.5 శాతం మేర రవాణా సబ్సిడీ ఇస్తున్నాం నేత సహకార సంఘాలు, వ్యాపారులకు సబ్సిడీ అందజేస్తున్నా మన్నారు.

# భూ రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు లేవు

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కసరత్తు చేస్తున్నాం: మంత్రి అనగాని



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో కసరత్తు చేస్తున్నామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేసారు. పాత్రికేయులకు ఇళ్ళ పటాలు ఇచ్చే అంశంపై ఇచ్చిన మాటలకు సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు,ఆదేశాలను కుడా పరిగణనలోకి తీసుకుని ఆమోద్యయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆలోచన చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో పలువురు శాసనసభ్యులు ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రశ్నలు అడిగిన కొణతాల, కాలవ శ్రీనివాసులు కొణతాల, కాలవ శ్రీనివాసుల ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి అనగాని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది రేషన్‌కార్డు ఉన్న చోటే స్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం ఇళ్ల స్థలాల కేటాయింపుపై క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తోంది ఇళ్ల స్థలాల కేటాయింపుపై కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదనలు చేస్తోంది జర్నలిస్టులకు తక్కువ ధరకే స్థలాలు ఇవ్వడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది .ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో ఈ విషయంలో అధ్యయనం చేస్తున్నామన్నారు.చేస్తున్నాం గత ప్రభుత్వం జర్నలిస్టులను కూడా మోసం చేసింది ఇళ్ల పట్టాలు ఇస్తామంటూ గత ప్రభుత్వం మోసం చేసింది జర్నలిస్టులపై భారం మోపేలా ఇళ్ల పట్టాల జీవోను ఇచ్చిందన్నారు. అది కుడా కార్యచరణకు నోచుకొని స్థితిలో ఉందన్నారు. రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్క రించాం జాయింట్ ఎల్పీఎమ్ ల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు ప్రస్తుతం భూముల రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బం దుల్లేవని మరో ప్రశ్నకు అనగాని సత్యప్రసాద్ బదులు ఇచ్చారు. గత ప్రభుత్వ కాలంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన సమస్యలను దాదాపు 98 శాతం పైగా పరిష్కరించామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు భూములు మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వం శాస్త్రీయంగా రీ సర్వే ప్రాజెక్ట్ ను అమలు చేయకపోవడం వలనే ఈ సమస్యలు తలెత్తాయని చెప్పారు. మంగళవారం శాసనసభలో రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్‌కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

# ఫీజుపోరు అని పేరుపెట్టి.. యువత పోరుగా మార్చారు

## - మంత్రి లోకేష్ ధ్వజం

**సచివాలయం,మార్చి 12,ప్రభాతవార్త :** వైసీపీనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి,... ఇప్పుడు వారే ధర్నాలు చేస్తున్నారని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. శాసనమండలిలో ఉద్యోగాల కల్పన,నిరుద్యోగ భృతి,ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపుల అంశంపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు.మండలి చైర‌్మన్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు.దీంతో వైసీపీ సభ్యులు ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు.దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ అన్ని విషయాలపై చర్చకు సిద్ధం,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉద్యోగాలు,ఉపాది కల్పన పైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.గత ప్రభుత్వ బకాయిలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం,ఫీజు పోరు అని పేరు పెట్టి,యువత పోరుగా పేరు మార్చడం వింతగా ఉంది.బయట నవ్వుకుంటున్నారు. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు.ఒక పెద్దాయన నాతో చెప్పాడు.

,ఓ వ్యక్తిని హిందూపూర్ కోర్టుకు తీసుకెళ్ళగా జడ్జిముందు బోరున ఏడ్చాడు.నాకు తల్లి దండ్రులు లేరు,నాకు అన్యాయం జరుగుతోంది, నన్ను క్షమించండి అని వేడుకున్నాడు, ఎందుకు అమాయకుడిని తీసుకొచ్చి ఇబ్బందులు పెడుతున్నారని జడ్జి పోలీసులను అడిగారు. అప్పుడు తల్లిదండ్రులను చంపింది ఇతనే అని పోలీసులు చెబుతారు.జగన్‌రెడ్డి తీరు కూడా ఇదేవిధంగా ఉంది,.

# రెండు ప్రైవేటు బస్సులు ఢీ

## ఒకరు మృతి, 40 మందికి పైగా గాయాలు



చనిపోయిన బస్సు కండక్టర్ గంగాధర్ ( ఫైల్ ఫోటో )

**మదనపల్లి క్రైమ్, మార్చి 12 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక రాయల్పాడు వద్ద రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని, ఒకరు మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 40 మందికి పైగా గాయపడ్డారు. సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కండక్టర్ గంగాధర అలియాస్ బాబు (35) మృతి చెందాడు. ప్రమాదముకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏఆర్ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు బెంగళూరు నుంచి నంద్యాలకు వెళ్తుండగా, సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కడప నుంచి బెంగళూరుకు వెళ్తోంది. ఈ రెండు బస్సులు మదనపల్లి సమీపంలోని రాయల్పాడు వద్ద బుధవారం తెల్లవారుజామున ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సువర్ణముఖి ట్రావెల్స్ కండక్టర్ గంగాధర్ మృతిచెందగా, రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 40 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడిన తరలించారు కోలారు, శ్రీనివాసపురం, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రాయల్పాడు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

క్షతగాత్రులను 108 వాహనాల్లో వివిధ ఆసుపత్రులకు తరలింపు చేసి, మృతదేహాన్ని శ్రీనివాసపురంకు తరలించారు.

ప్రమాదము సంబంధించి రాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జలవనరుల శాఖలో అద్భుత ఫలితాలు

## మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కారు ఉండడంవల్ల అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కేంద్ర ప్రభుత్వానికి, నిధుల సాధనకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ. 5052 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు వచ్చినట్లు చెప్పారు. నిధులు సకాలంలో రావడం కేంద్రం పెద్ద మనసుతో సహకరించటం వల్ల పట్టాలు తప్పిన పోలవరం పనులు నేడు పరుగులు పెడుతున్నాయి అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులకు టైం షెడ్యూల్ నిర్ణయించుకుని నిర్మాణ సంస్థలైన మేఘా ఇంజనీరింగ్, బావర్, అఫ్రి లతో సమన్వయం చేసుకుంటూ శరవేగంతో చేస్తున్నట్లు చెప్పారు. అలాగే అంతర్జాతీయ నిపుణులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, అధికారులు, కేంద్ర జలశక్తి సంఘ ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలతో పనులు షెడ్యూల్ టైం లో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతిని సందర్శించి సంతృప్తి చెందిన తర్వాతే అడ్వాన్స్ నిధులు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. 2014 19 కాలంలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేసి, అప్ప చెబితే, జగన్ ధ్వంసరచనకు పూనుకొని, ఎక్కడ పనులు అక్కడే వదిలేసి డయాఫ్రం వాల్ ధ్వంశానికి కారకుడు అయ్యాడు అన్నారు. ఇదే, గత టిడిపి ప్రభుత్వ కాలంలో చేసిన పనులు తాలూకు, రియంబర్స్మెంట్ నిధులు జగన్ హయాంలో వస్తే, ఆ నిధులు కూడా ప్రాజెక్టుకి ఖర్చు పెట్టకుండా దారి మళ్లించాడని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. డయాఫ్రమ్ వాల్ పనులకు ప్రస్తుతం రెండు కట్టర్లను ఉపయోగిస్తున్నాం అని, ఇప్పటి వరకు 136 మీటర్ల పొడవున, 6700 చదరపు మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని స్పష్టం చేశారు. ఏప్రిల్ మొదటి వారం నుండి, మూడో కట్టర్ కూడా అందుబాటులకి వస్తుందని తెలిపారు. ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేయడానికి, బట్రస్ డ్యాం ఇప్పటికే మొదలై శరవేగంగా జరుగుతున్నాయని, వీటితో పాటు క్లే రీచ్ లో డివాల్ నిర్మాణానికి సంబంధించి, వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా ప్రారంభమయ్యా యన్నారు. ఈ ఏడాది డిసెంబరుకి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని, డివాల్ కి సమాంతరంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం, తదితర ప్రాజెక్టు పనులు చేస్తూ, 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల పునరుద్ఘాటించారు.అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్భాగమైన నిర్వాసితుల బాధలను తీర్చడానికి ఏడేళ్ళ తరువాత, నేరుగా 990 కోట్ల రూపాయలను, చంద్రబాబు వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే నిర్వాసితులు ఈ ఏడాది సంక్రాంతిని ఘనంగా జరుపుకున్నట్లు ఆయన వివరించారు.

# నూతన బైపాస్ రైలు మార్గాన్ని తనిఖీ చేసిన భద్రతా కమీషనర్



**గుంతకల్లు రైల్వే,మార్చి 12,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా, రైళ్ల నిర్వహణ సజావుగా సాగేందుకు కొత్తగా నిర్మించిన బైపాస్ రైలు మార్గాన్ని రైల్వే భద్రతా కమీషనర్ మాధవి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మధ్య గుంతకల్లు రైల్వే డివిజన్ మీదుగా నిత్యం రద్దీగా ఉండే ఈ రైలు మార్గంలో బైపాస్ రైలు మార్గం నిర్మాణ అవశ్యకతను గుర్తించిన రైల్వే శాఖ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోని సూళేహళ్లి(పశ్చిమ)-గుంతకల్లు డివిజన్‌లోని నాల్వార్(ఉత్తర)ల మధ్య 12కి.మీల నూతన బైపాస్ రైలు మార్గాన్ని విద్యుదీకరణతో సహా ఏర్పాటు చేసింది. ఈ మార్గాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన సికింద్రాబాద్ సర్కిల్ భద్రతా కమిషనర్ మాధవి,ఆర్ఎంలు చంద్రశేఖర్ గుప్తా, భరేష్ కుమార్,భద్రతా కమీషన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,రైల్వేకు చెందిన ఆయా కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన అప్ అండ్ డౌన్ బైపాస్ రైలు మార్గాలను బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.

రైలు మార్గం సామర్థ్యం,పటిష్టతలను నిర్ధారించేందుకు ప్రత్యేక యాంత్రిక పరికరాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐదు మోటర్ ట్రాలీలలో తనిఖీలు నిర్వహించారు. లైట్ రన్‌లను గంటకు 120కి.మీల వేగంతో వేగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు,సికింద్రాబాద్ డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
సంఖ్య: 498/2024-ఎస్ 8 | వెదురు వేలం ప్రకటన | తేది: 10.03.2025
చింతపల్లి అటవీ డివిజన్‌లో 2024-25 సంవత్సరములో మార్చి నెలలో వెదురు వేలం పాటలు బహిరంగ వేలం ద్వారా నిర్వహించబడును. నెల: మార్చి 2025. ప్రభుత్వ కలప డిపో నర్సీపట్నంలో (చింతపల్లి ఫారెస్ట్ డివిజన్‌కి సంబంధించిన వెదురు) వేలం వేయు తేదీలు: 15 & 27. ఇతర వివరములకు సెల్ నెం.8985569664 & 9494395320 నందు సంప్రదించండి.
సం/- డివిజనల్ అటవీశాఖాధికారి, చింతపల్లి
DIPR.No.15497/CL/Advt/1/1/2022-23, తేది: 12.03.2025

pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com
శాఖా కార్యాలయం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, ఎలెన్ సోలీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003.
తేదీ నాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

# చంద్రబాబు జీవితమంటేనే కుట్రలు, హత్య రాజకీయాలు: నందమూరి లక్ష్మీ పార్వతి

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి. అలాగే చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు, హత్యా రాజకీయాలో అని ఆరోపించారు. పోలీసుల మీద దాడులు చేయించిన వ్యక్తి చంద్రబాబు అనిఅన్నారు. పరిపాలన చేయటం చేతగాని అసమర్థుడు చంద్రబాబు అంటూ ఘాటు విమర్శలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ కుట్రలు కుతంత్రాలకు ప్రతిబింబంచంద్రబాబు తన చేతికి మట్టి అంటకుండా పని కానిచ్చే వ్యక్తి చంద్రబాబు. తన రాజకీయ జీవితం అంతా కుట్రలు, హత్యా రాజకీయాలే. అసెంబ్లీలో పచ్చి బూతులు మాట్లాడుతూ బయట మాత్రం సుద్దులు చెప్తున్నారు. వైఎస్ జగన్ ఆయన కుటుంబ సభ్యుల మీద పచ్చిగా మాట్లాడుతున్నారు. మరి వారి మీద కేసులు, శిక్షలు ఎందుకు విధించడం లేదు. వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఆ పథకాలకు పేరు పెడితే తప్పు పడుతున్నారు. మరి చంద్రబాబు హయాంలో ప్రతి చెట్టు, పుట్టకు పచ్చ రంగులు వేయలేదా? చంద్రన్న తోఫా పేరుతో సంచుల మీద కూడా చంద్రబాబు ఫోటోలు వేయలేదా? రాజకీయ కక్షతోనే ఎన్టీఆర్‌ని పదవి నుంచి దించేశారు. నన్ను రోడ్డు మీద పడేశారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ!



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పెదబోదు గల్లం హైస్కూల్‌లో పదవతరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సీ.హెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ షేక్ పాతిమున్నీషా బేగం చేతుల మీదుగా వారి ఆర్థిక సహకారంతో సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే పరీక్షలలో మంచిఫలితాలను సాధించాలని అన్నారు. ప్రతీరోజూ ఉపాధ్యాయులు అంకితభావంతో నైట్ స్టడీలు నిర్వహించి తరగతులను నిర్వహిం చడం అభినందనీయమన్నారు. పరీక్షలల్లో పాటించవలసిన జాగ్రత్తలను ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల చైర్మన్ మహబూబ్ నిషా, వైస్ సర్పంచ్ ఖాళీషా, ఈగల బాబ్జీ, గ్రామపెద్దలు హుస్సేన్, ఉపా ధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు ఫాల్గుణ రావు,కుమారి, చిన్నారావు, శ్రీదేవి,రమేష్ బాబు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు. సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ నరేష్

నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త



మండల పరిధిలో అందరు ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. బుధవారం చినదొడ్డిగల్లు హైస్కూల్‌లో జరిగిన సమావేశాలను ఆమె ప్రారంభించారు. మండలపరిధిలో నక్కపల్లి, చినదొడ్డిగల్లు, వేంపాడు, గొడిచర్లలలో జరిగిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధమిక/ఉన్నత పాఠశాలల్లో తరగతిగదిలో ఉపాధ్యాయులు అనుసరించాల్సిన బోధనాపద్ధతులను,బోధనోపకరణాలను తయారుచేసుకుని ప్రదర్శనగా ఉంచాలన్నారు. నూతన బోధనాపద్ధతులను, వాటిలో మెలకువలను మెరుగుపరచుకోవడానికి ఈశిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతతో, అంకితభావంతో పనిచేయాలని, దానికి అవసరమైన బోధనాభ్యసనాలను, లెస్సన్ ప్లాన్లను తయారుచేసుకుని సమర్ధవంతంగా బోధించాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్ లు, ఉపాధ్యాయుల బోధనలో మెరుగైన ఫలితాలను సాధించేలా చర్చ జరగాలన్నారు. వీటికి సంబంధించిన వీడియోలను ఐఎఫ్‌పి పానల్ ద్వారా వీక్షించాలన్నారు. మారిన నూతన విద్యావిధానంలో ఈ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతో ఉపయోగకరమన్నారు. చినదొడ్డిగల్లులో జరిగిన కార్యక్రమంలో హెచ్.ఎమ్. బి.కవిత, కాంప్లెక్స్ పరిశీలకులు డి.సత్యారావులతోపాటు రిసోర్స్ పర్సన్‌లుగా ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కళ్యాణి, శ్రీనివాసరావు, శేఖర్, మైమున్నీషా, అచ్చిరాజు, వై.వి.రమణ, నానాజీ, రవి, సీ.ఆర్.పీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పుట్టిన రోజు సందర్భంగా గురువారం నుంచి ప్రారంభమయ్యే క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లు మండలంలోని రాజయ్యపేట వద్ద ఉన్న హెట్టిరో క్రీడా ప్రాంగణాన్ని నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పరిశీలించారు. ఏం పని చేసిన టీమ్లు ఇక్కడ ఆడ ఉన్నాయని చెప్పారు ఆయనతోపాటు క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన వారిలో సర్పంచ్ కాళ్ళ శ్రీను, అనకాపల్లి బీసీ సెల్ కార్యదర్శి ఎరిపల్లి అప్పలరాజు, రాజయ్యపేట టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు తదితరులు ఉన్నారు.

## నాటు సారా అమ్మిన, తయారు చేసిన కఠిన శిక్షలు తప్పవు: సీఐ శ్రీనివాసరావు

నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త



పల్లెల్లో మంచి వాతావరణం నెలకొల్పేటట్లు ప్రజలందరూ సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉండేటట్లు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని అందుకోసం ఎక్సైజ్ సిబ్బందికి స్థానిక పోలీసులకు సహకరించాలని పాయకరావుపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నవోదయం టు పాయింట్ జీరో అనే కార్యక్రమంలో భాగంగా నాటు సారా పూర్తి స్థాయిలో నిర్మూలన జరగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వేంపాడు, గునుపూడి, బంగారమ్మపేట గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాటు సారా గ్రామాల్లో తయారుచేసిన అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకసారి పట్టుబడితే తాసిల్దార్ వద్ద బైండోవర్ కేసు ఉంటుందని, రెండోసారి పట్టుపడితే లక్ష రూపాయలు జరిమానా సంవత్సరం పాటు జైలు శిక్ష తప్పదని అన్నారు. నాటు సారా త్రాగడం వలన వచ్చే అనర్థాలు పాడయ్యే ఆరోగ్యాలు పైన గుర్తిస్తాయిలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నాటు సార నిర్మూలించాలని ఏకైక లక్ష్యంతో గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ నవోదయం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎక్కడైనా నాటు సారా తయారవుతున్నట్లుగాని అమ్మినట్లు గాని తెలిస్తే 14405 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేయాలని కోరారు. మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారురాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వీఆర్వో రమేష్, మహిళా పోలీసు, టిడిపి నాయకులు పల్లా రాంబాబు, నాగరాజు, దారబాల బుజ్జి, సర్పంచ్ కుమారుడు ఏడిద సూర్యనారాయణ ఉన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన.!





నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి గ్రామంలో నక్కపల్లి ఆముదం చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం పరిశీలించారు. కూలీలతో పనులు విషయమై మాట్లాడారు. జరుగుతున్న పనులు విషయాన్ని భాగ్యలక్ష్మి తెలియజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కూలీలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఎదురు కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం నక్కపల్లి శివారు అప్పల పాయకరావుపేట గ్రామంలో మంచినీటి ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ చేయమని ఆదేశించారు. ఆ గ్రామంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి ఈ కేంద్ర నిర్వహణ విషయం పైన ఎరువులు రైతులు తీసుకెళ్లే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పనులు జరుగుతున్న జలజీవన్ మిషన్ అంగన్వాడి కేంద్రం పనులు పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ఆర్థిక గణాంక సర్వేను పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు ఏపీవో భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మూర్తి, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## అట్టహాసంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

### రానున్నవి మంచి రోజులే : రాష్ట్ర నాయకులు వీసం





నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

రానున్న రోజులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకి మంచి రోజులేనని ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం కలిగిన భారత దేశంలోనే గొప్పగా చెప్పుకునే మన అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నంతసేపు తిరిగి లేదని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా బలమైన కార్యకర్తలు ఉన్నారని భవిష్యత్తులో మన నాయకుడు అందరిని కలవబోతున్నారని, ఆయన అడుగుపెడితే ఆ ప్రభంజనంతో ఒక్కొక్కరికి ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఏంటో అర్థం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ఉపసర్పంచ్ వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, సర్పంచులు తల్లా భార్గవ్, పొడగట్ల వెంకటేశ్వరరావు, అల్లాడ కొండబాబు ,గొడుగుల బంగార్రాజు, వెంకట సత్తయ్య, కొవ్వూరి రమణ, ముద్ద శ్రీనివాసరావు, భాస్కరరావు, గొర్ల గోవిందు, నవర నూకరాజు శర్మ, సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ, పిక్కి తాతీలు ఉన్నారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం...



ఎలమంచిలి, మార్చి 12, ప్రభాతవార్త

పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబు) ఆదేశాల మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. ఇప్పటినుండే పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొటారు కొండబాబు, పిల్లా శ్రీనాథ్, పదాల శ్రీను, గణేష్, శేఖర్, కో ఆప్షన్ మెంబర్ దూది నరసింహమూర్తి, మర్రి రాజు, కోడిగుడ్డు రమణ, మదుగుల సత్యనారాయణ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మైలపల్లి బాబ్జి





నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ శాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మైలపల్లి సూర్యనారాయణ (బాబ్జి) ను మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు ఆదేశాల మేరకు జెడ్పిటిసి గోసల కాసులమ్మ ప్రతిపాదన మేరకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ ఎంపిక చేశారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మైలపల్లి సూరిబాబును అభినందించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. సూరిబాబును అభినందించిన వారిలో పిక్కి తాతీలు, పేర్ల నల్ల ఎజ్జల అప్పలరాజు, బొంది శ్రీను, ఎల్ఐసి సూకర్రాజు, గద్దె మెట్ల, తాతీలు, పిక్కి రామచరణ్, పేర్ల గన్ని, నల్ల, మైలపల్లి బాధొడు, పిక్కి పైడిశెట్టి, బొంతపల్లి దేవుడులు కలిసి అభినందించారు. వీరితోపాటు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు అభినందించిన వారిలో ఉన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

**-హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట మెగా క్రికెట్ టోర్నీ -రేపటి నుండి పది రోజులు పాటు జరగనున్న టోర్నమెంట్ -హోరాహోరీగా తలపడనున్న యాభై జట్లు**

నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త



రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పుట్టిన రోజు సందర్భంగా !పాయకరావుపేట నియోజకవర్గం లో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి యాభై జట్లు తలపడనున్నాయి. రేపు ఉదయం 8 గంటలకు మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. హోం మంత్రి నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి, క్రికెట్ జట్ల కెప్టెన్ల సమక్షంలో డ్రా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలపార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉపమాక శివారు సారిపల్లి వానిపాలెం సమీపంలో ఉన్న సీరం వ్యవసాయ క్షేత్రం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఎగుర వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు, ఎరుపల్లి నగేష్, మన బాబ తాతారావు, కర్రీ శీను, దేవవరపు సత్తిబాబు, గొర్ల నాగ అప్పలరాజు, ఎరిపల్లి మునసయ్య, దేవుళ్ళుతోపాటు పలువురు కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాజు

### బిఎన్ రహదారిపై విస్తరణకు భూ సర్వే చేయండి : ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

చోడవరం, మార్చి 12, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే రాజు కార్యాలయంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు బుధవారం సమావేశం నిర్వహించారు. బి-ఎన్ రహదారి పిపిటి పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను సమగ్ర నివేదిక (డిపిఆర్) తయారు చేసేందుకు ఎల్.ఇ.ఎ సంస్థకు పని అప్పగించారు. రోలుగుంట మండలం వెలంకాయల గ్రామం నుంచి చోడవరం మండలం అద్దూరు వరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి ఎంత ప్రైవేట్ భూమి ఎంత, పునరావాసం ఎంత మందికి కల్పించాలి, నష్టపరిహారం ఎవరెవరికి ఇవ్వాలి, దెబ్బతిన కట్టడాలు వివరాలన్నీ సర్వే చేయించి సేకరించి ముందుగా నివేదికను సిద్ధం చేయాలని తహశీల్దార్లను ఎమ్మెల్యేరాజు ఆదేశించారు. రహదారి అభివృద్ధిలో భాగంగా విస్తరణ గ్రామంలో 80 అడుగుల రోడ్డు, ఊరవతల వంద అడుగులు ఉండేలా సర్వే జరిపాలని ఆదేశించారు. త్వరలోనే సంస్థ సర్వేకి వస్తుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో చోడవరం బుచ్చి పేట రావికమతం రోలుగుంట ఎమ్మార్వోలు ఎంపీడీవోలు హాజరయ్యారు.

## పేటలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు సారథ్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులు

పాయకరావుపేట, మార్చి 12, ప్రభాతవార్త



మండల కేంద్రం పాయకరావుపేట పట్టణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మండల వైసిపి చీఫ్ చిక్కాల రామారావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి దివంగత మహా నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సహా భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామారావు ఆ పార్టీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ సీపీ జెండా ఎగురవేశారు. జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, వైఎస్సార్ సీనియర్ నాయకులు దనిశెట్టి బాబూరావు, పట్టణ శాఖ అధ్యక్షులు దనిశెట్టి మహేష్,ఏపి మత్స్యకార శాఖ మాజీ డైరెక్టర్ చొడిపల్లి శ్రీనివాస్, అన్న వరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ దోమాడ సుందరరావు, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు కేసనపల్లి సత్తిబాబు, సర్పంచ్‌లు కోడ కోటేశ్వరరావు, వస్సిరు పాపారావు, చేపల నాగమణి తాతాజీ సహావైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల సభ్యులు, ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నసమారాధనలో పాల్గొన్న ఎండీ సన్యాసినాయుడు

### సజావు క్రషింగ్‌కు సహపంక్తి భోజనాలు

చోడవరం,మార్చి 12, ప్రభాతవార్త



ఆనవాయితీని పట్టించుకోకుండా ఈ ఏడాది గోవాడ సుగర్సులో నిలిపివేసిన సామూహిక పంక్తి భోజనాలను తిరిగి బుధవారం నిర్వహించారు ప్రతి ఏడాది క్రషింగ్ సీజన్లో రైతులకు కార్మికులతో కలిపి క్రషింగ్‌కి ముందు సామూహిక పంక్తి భోజనాలను ఏర్పాటు చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తుంది ఫ్యాక్టరీలో భూత శాంతి చేస్తే క్రషింగ్ సజావుగా జరుగుతుంది అని కొందరు నమ్మకంతో ఈ సామూహిక పంక్తి భోజనాలను చేపట్టేవారు అయితే ఈ ఏడాది ఫ్యాక్టరీ యాజమాన్యం ఏమనుకున్నారో ఏమోగాని ఆ ఆనవాయితీకి స్వస్తి చెప్పి క్రషింగ్ ప్రారంభించారు. ముఖ్యమన్నమో, దైవా దీనమో తెలియదు గాని, సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు గానుగాట సజావుగా లేక అనేక అంతరాయాలతో తరచూ క్రషింగ్ అర్ధాంతరంగా నిలిపిపోతుంది దీంతో రైతులు కార్మికులు యాజమాన్యం సిబ్బంది కలిసి పునరాలోచించి సామూహిక పంక్తి భోజనాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు ఈ విధంగానైనా చోట చేసుకుంటున్న గండాల నుంచి గట్టెక్కాలని ఆలోచన చేశారు దీంతో బుధవారం ఫ్యాక్టరీ కేనియార్డులో రైతులకు కార్మికులకు సామూహిక భోజన సదుపాయాన్ని కల్పించారు ఫ్యాక్టరీ ఎండి వి.సన్యాసినాయుడు,ఎస్ వి నాగేశ్వరరావు గుర్రపు యనిదాల నాయకులు కె భాస్కరరావు తదితరులు వద్దిరి కార్యక్రమాన్ని చేపట్టారు ఇప్పటికైనా ఫ్యాక్టరీ అవాంతరాలు లేకుండా సక్రమంగా క్రషింగ్ జరగాలని వారంతా కోరుకున్నారు.

## స్పందించిన పంచాయితీ సిబ్బంది.. శానిటేషన్ పనులు.!





నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా వచ్చిన భక్తులు తాకిడి కారణంగా ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఆ ప్రాంతమంతా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రగడ వీరబాబు సారధ్యంలో కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్, పెద్ద చెరువు, స్నానాలు చెరువు చుట్టుపక్కల ప్రాంతాలు పేరుకుపోయిన చెత్తను తొలగించి క్లోరినేషన్ చేశారు. స్పందించిన పంచాయతీ అధికారులను గ్రామస్తులు అభినందించారు.

## వేడుకగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చోడవరం,మార్చి 12, ప్రభాతవార్త



మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగరవేశారు కేక్ కట్ చేసి స్వీట్లు మంచిపెట్టారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సుకు ప్రియతమ నేత జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు మనమంతా ఎంతగానో కృషి చేయాలని ఆయన అన్నారు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికోసం నిరంతరం శ్రమిస్తున్న మన నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని సూచించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి జెండా రెపరెపలాడాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఐక్యతతో పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విఫలమైందన్నారు అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని ఆయన తెలియజేశారు అనంతరం కొత్తూరు జంక్షన్ లో ని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు ఏడువాక సత్యారావు తదితర నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే స్వీట్ లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ బొడ్డేడ సూర్యనారాయణ పుల్లేటి వెంకటేష్ ఏడువాక సత్యారావు బొడ్డు శ్రీరామ మూర్తి ఓరుగంటి నెహ్రూ మొల్లి సోమనాయుడు కోనచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. చోడవరం ఉదయ జ్యోతి మార్చి 12 మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు మంచిపెట్టారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి యేడువాక సత్యారావు మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సుకు ప్రియతమ నేత జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు మనమంతా ఎంతగానో కృషి చేయాలని ఆయన అన్నారు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికోసం నిరంతరం శ్రమిస్తున్న మన నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని సూచించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి జెండా రెపరెపలాడాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఐక్యతతో పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విఫలమైందన్నారు అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని ఆయన తెలియజేశారు అనంతరం కొత్తూరు జంక్షన్ లో ని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే స్వీట్ లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దొండా రాంబాబు,ఎంపీపీ గాడి కాసులమ్మ,బొడ్డేడ సూర్యనారాయణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్ ,బొడ్డు శ్రీరామ మూర్తి ,ఓరుగంటి నెహ్రూ, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు డివిఆర్,మొల్లి సోమనాయుడు,కోనచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 219 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ రెన్యువల్ ప్రతి పాదనలకు ఆమోదం

అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ విజయ క్రిష్ణన్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న 219 మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ రెన్యువల్ ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యనారాయణ రావు తెలిపారు. కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో బుధవారం డిస్టిక్ రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంబంధించిన విషయాలను చర్చించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఐఎన్‌పిఆర్ వారి ఉత్తర్వులను అనుసరించి అక్రిడేషన్ కలిగి నేటికీ ఆయా సంస్థల్లో పనిచేయుచున్న మీడియా ప్రతినిధుల వివరాలు మీడియా సంస్థల యాజమాన్యాల నుండి డి పి ఆర్ ఓ కార్యాలయానికి నేటి వరకు అందిన లేఖల ద్వారా 219 మంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరో మూడు నెలలకు (తేదీ ఒకటి 1-3-2025 నుండి 31-5-2025 వరకు) అక్రిడేషన్ రెన్యువల్ కు ఆమోదం తెలపడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు ఇప్పటి వరకు రెన్యువల్ కై లేఖలు అందజేయని మీడియా సంస్థలు లేఖలు అందజేయడానికి ఈనెల 20వ తేదీ ఆఖరి గడువుగా నిర్ణయిస్తూ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.చంద్ర రావు, వి.లోవరాజు, టి.రమేష్, హౌసింగు పథక సంచాలకులు వై.శ్రీనివాస్, వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ రంజిత్, ఆర్.టి.సి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వజ్రాభరణాలు ఎగ్జిబిషన్



అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

వసుందర జ్యూయలరీ ఆధ్వర్యంలో వజ్రాభరణాల అమ్మకాల ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది. బుధవారం స్థానిక విజయా రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, డాక్టర్ హారికా ముఖ్య అతిధులుగా పాల్గొని ఎగ్జిబిషన్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ ఇప్పటివరకు స్వర్ణా భరణాలు మాత్రమే చూశామని, మొట్ట మొదటి సారిగా అనకాపల్లిలో వజ్రాభరణాలు ఎగ్జిబిషన్ వసుందర జ్యుయలరీ ప్రతినిధులు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ఈ ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. అనంతరం వసుందర జ్యుయలరి వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీదేవి మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా కొనుగోలు చేసిన వారికి ఒక లక్కీ కూపన్ ఇవ్వడం జరుగుతుందని ఈ లక్కీ డిప్‌లో గెలుపొందిన వారికి ఒక డైమండ్ రింగ్ బహుమతిగా అందజేస్తామన్నారు. అలాగే ఉమెన్ సపోర్ట్ ఉమెన్ అనే కాన్సెప్ట్‌తో ఈ వసుంధర వజ్రాభరణాల ఎగ్జిబిషన్లో ప్రముఖ డిజైనర్ శిరీష చౌదరి సిరి అటెలియర్ అనే పేరుతో మహిళలకు సరికొత్త డిజైన్లతో వస్త్రాభరణాల ప్రదర్శన స్టాల్ ఆకర్షణగా నిలిచింది.

## ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన టీజీ భరత్

యలమంచిలి, మార్చి 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ విజయవాడ సచివాలయంలో రాష్ట్ర రహదారుల అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, స్థానిక, లోగల పరిశ్రమల పురోగతికి, నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని, ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది.

## జాతీయ రహదారిపై లారీ బోల్తా ఇద్దరికీ గాయాలు

ఎలమంచిలి, మార్చి 12, ప్రభాతవార్త



జాతీయ రహదారి కొకరాపల్లి సమీపంలో అనకాపల్లి నుండి తుని వైపు వెళుతున్న లారీ టైరు పేలడంతో అదుపుతప్పి బోల్తా పడటంతో ఇద్దరుకు స్వల్ప గాయాలైనట్లు సమా చారం. లారీలోని డ్రైవర్, క్లీనర్ను వెంటనే ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఘనంగా శ్రీరాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం..


11లో



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్..



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం శాసనసభా సమావేశాలు వాయిదా పడిన తర్వాత శాసన సభాపతి అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా స్పీకర్ చాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా సభా కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వారితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమ రాజు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర పాల్గొన్నారు.

# లైట్ హౌస్‌ను కూల్చేస్తారా?



**గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారం -ఆందోళన చెందుతున్న విశాఖ వాసులు -స్పష్టత ఇవ్వని అధికారులు**

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

విశాఖ చారిత్రక ఆనవాళ్లు నెమ్మది నెమ్మదిగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. విశాఖ తీరం వెంబడి రాజవంశీయుల, ఆంగ్లేయుల చరిత్రకు సాక్షిభూతంగా అనేక కట్టడాలు ఉండేవి. విశాఖ నగరం చుట్టుపక్కల ప్రాంతాలలో కూడా ఇప్పటికీ అనేక చారిత్రక ఆనవాళ్లు దర్శనమిస్తూనే ఉంటాయి. నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో చారిత్రక కట్టడాలు చరిత్ర పుటల్లో కలిసిపోతున్నాయి. తాజాగా మరొక చారిత్రక కట్టడం నేలకూలబోతోందన్న ప్రచారం విశాఖ వాసులను కలవరపెడుతోంది. అదే ఈస్ట్ పాయింట్ కాలనీ సమీపంలో ఉన్న పురాతన లైట్ హౌస్ ను కూల్చివేస్తారంటూ కొద్దిరోజులుగా జరుగుతోంది. ఈస్ట్ పాయింట్ లైట్ హౌస్ గా పేరు పొందిన ఈ లైట్ హౌస్ వద్ద అనేక మిగతా 11లో

## పేదల గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం

-జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్


11లో

## అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

బూడి నాయకత్వంలో భారీ ర్యాలీ


11లో

## ప్రాజెక్టుల నిర్మాణంలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం

గీతంలో జాతీయ రహదారుల నిపుణుడు


11లో

## పద్మనాభంలో వైభవంగా అనంతుని తెప్పోత్సవం


11లో

## వైభవ్ జ్యూయలర్స్ సాలూరులో గొప్ప ప్రారంభం




11లో

## పెందుర్తిలో పాముల కలకలం

ఏపీ మిషన్ నుంచి బయటకు వచ్చిన పాములు


11లో

# పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

## - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం వివరాలు తెలిపేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో 24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారులకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులు యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ పత్రికా సమావేశంలో హౌసింగ్ పి.డి సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు.

# 50వ వార్డులో పోస్ట్ ఆఫీస్ సేవలు పున:ప్రారంభం



మాధవధార, మార్చి 12, ప్రభాతవార్త

50వ వార్డు మాధవధారలో బుధవారం పోస్ట్ ఆఫీస్ సేవలు పున:ప్రారంబించారు. గత కొద్దిరోజులుగా 50వ వార్డులో పోస్ట్ ఆఫీస్ ను ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు తరలించడంతో ఉత్తర నియోజకవర్గంలో చాలా వరకు ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతుండడం 50వ టిడిపి అధ్యక్షులు,మురళి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్,బీజేపీ నాయకులు కిల్లి శ్రీరామ్ మూర్తి స్పందించారు. ఈ విషయంపై విశాఖ ఎంపీ శ్రీ భరత్ ను,ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును,జిల్లా కలెక్టర్ ను కూడా వారు పలుమార్లు కలిసి మాధవదారలో పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని వినపత్రం అందజేశారు. ఇందులో భాగంగా మాధవదారలో గల శ్రీ మాధవజన సమాజం ప్రాంగణంలో బుధవారం పోస్ట్ ఆఫీస్ తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్,కార్పొరేటర్ వావిలాపల్లి ప్రసాద్, పోస్ట్ ఆఫీస్ సూపర్ ఇండెంట్ గజేంద్ర కుమార్ మీనా చేతులు మీదుగా ప్రారంభించారు. నేటి నుంచి ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవలు తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ ను ఏర్పాటు చేయడానికి సహకరించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్ కు నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు ,శ్రీ మాధవ యువజన సమాజం కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. 50వ వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 50వ వార్డు జనసేన అధ్యక్షులు సనపల సాగర్,పప్పల రామచంద్రరావు,సనపల రామ్ గోపాల్, బీజేపీ నాయకులు వెంకటరావు,సనపల నరసింహ స్వామి,సనపల నాగ చంద్రుడు,సనపల రామకృష్ణ, లోహిత్ రావు,పూజారి ఉదయ్ కుమార్, ఎండా ధాత్రి,మానవ సేవే మాధవ సేవా అసోసియేషన్ సభ్యులు,మురళి నగర్ వాకర్స్ పార్క్ సభ్యులు,శ్రీ మాధవ యువజన సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఘనంగా వైసిపీ ఆవిర్భావ దినోత్సవం



పద్మనాభం, మార్చి 12, ప్రభాతవార్త

రాష్ట్ర వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు పద్మనాభం జంక్షనులో ఉన్న వైసీపీ కార్యాలయంలో బుధవారం మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు,ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్.విగ్రహానికి వారితోపాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, సీనియర్ నాయకులు సన్యాసినాయుడు, ఆదిబాబు, ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే ఈ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని వారు కేక్‌ను కట్ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని అభివృద్ధి చేయడానికి, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని వారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పద్మనాభం, సత్యనారాయణ నారాయణరావు, శివరామకృష్ణ, ముత్యాలనాయుడు, అప్పలరాజు,ఎం.అప్పారావు, గోవింద, పాల్గొన్నారు.

# నేడు తాళ్ళవలసలో సోలార్ మేళా

ఆనందపురం, మార్చి12, ప్రభాతవార్త

మోడరన్ సోలార్ గ్రామంగా ఎంపికైన భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సోలార్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్ జోన్ 3) పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్యహించ నున్నామని కార్యక్రమంలో భాగంగా సోలార్ వేడోర్స్ (కాంట్రాక్టర్స్), బ్యాంకు అధికారులు, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ డిస్కమ్ అధికారులు హాజరై అతి సులభతరంగా సౌరా విద్యుత్ ను వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాల్లవలసతో పాటు వెల్లంకి, ఇతర ప్రాంతాల వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఎం.ఎస్.ఎం ఈ.పార్కు ఏర్పాటుకు వంద ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలి

పద్మనాభం, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం, రెడ్డిపల్లి, శేరీఖండం,కొవ్వాడ గ్రామాలలో ఎ.పి.ఐ.ఐ.సి. సంస్థ ఏర్పాటు చేయనున్న ఎం.ఎస్.ఎం.ఈ.పార్కుకి సుమారు ఏభై నుండి వంద ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర అశోక పద్మనాభం మండల రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఆయా గ్రామాలలో బుధవారం పర్యటించి ప్రభుత్వ భూములను పరిశీలించారు. అలాగే గందవరం గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు కె.ఆనందరావు,ఆర్.ఐ, సిబ్బంది పాల్గొన్నారు.



# రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

ఆనందపురం, మార్చి12, ప్రభాతవార్త

రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందజేయ డానికి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందని వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ తెలిపారు. ఆ పథకంలో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు(మందు క్యాన్లు), పవర్స్ స్ప్రేయర్లు (పెట్రోల్ పంపులు ), ట్రాక్టర్ కు జతపరిచే పనిముట్లు మొదలగునవి అందజేస్తారని చెప్పారు. పరికరాలను రాయితీపై పొందాలనుకునేవారు ఆయా గ్రామాలలో ని సమీప రైతుసేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించాలని చెప్పారు. ఈ పథకం ద్వారా ఒక రైతుకి ఒక పరికరం మాత్రమే మంజూరు అవుతుందని ఈ దృష్ట్యా తమకు అవసరమైన పరికరాన్ని రైతులు ఎంపిక చేసుకోవాలన్నారు. ఇందుకోసం పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఆధార్ తో అనుసంధానమైన ఫోన్ నెంబర్ ను ఇవ్వాలని చెప్పారు. గత మూడు ఏళ్లలో ఈ పంటలో నమోదు కావడంతోపాటు ఒక ఏడాది భూసార పరీక్ష కార్డు నకలు, ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన వారైతే సంబంధిత కుల ధ్రువీకరణ పత్రం అందజేస్తే సిబ్బంది ఆన్ లైన్లో దరఖాస్తు చేస్తారని వివరించారు.

# అనంతవరం జెడ్పీ పాఠశాల అసంపూర్తి భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తాం..



పద్మనాభం, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలో అనంతవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తాను కృషిచేస్తారని ఎంపీపీ కె.రాంబాబు హామీ ఇచ్చారు. పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు ఆయన పరీక్షా పరికరాలను బుధవారం ఆయన పాఠశాలలో అందజేసారు. హెచ్.ఎం.కృష్ణకుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను మండల పరిషత్ నిధుల నుండి పూర్తి చేయడానికి కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎటువంటి ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో పరీక్షలను రాయాలని ఆయన సూచించారు. పాఠశాల చైర్మెన్ ,ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అదనపు సాయం



ఆనందపురం, మార్చి 12, ప్రభాతవార్త

అసంపూర్తిగా ఉండిపోయిన కాలనీ ఇళ్లను పూర్తి చేసు కోవడానికి ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందించడానికి నిర్ణయించిందని మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చి.హెచ్ సత్తిబాబు చెప్పారు. ఆయన బుధవారం మండలంలోని ఆనందపురం, లొడగలవానిపాలెం కాలనీలను సందర్శించి లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75 వేలు, పర్వత ప్రాంత ఎస్టీలకు రూ.లక్ష చొప్పున రాయితీ కింద అదనపు ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. లబ్ధిదారులకు ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరిత గతిన ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ ఈ ఈ ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీవో జానకి, ఈవో పై ఆర్డి సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ చిహెచ్. శ్యామ సుందర్ పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మాధవధార, మార్చి 12, ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ (కంప్యూటర్ సైన్స్ ), కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ అండ్ ఇంజనీరింగ్ విభాగాలు ఆధ్వర్యంలో అగ్‌మెంటెడ్ రియాలిటీ మరియు వర్చ్యువల్ రియాలిటీ కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ డాక్టర్ బొత్స ఝాన్సీ పాల్గొని ఆమె చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అగ్‌మెంటెడ్ రియాలిటీ అనేది ఒక భౌతిక, వాస్తవ ప్రపంచ పర్యావరణం ఒక ప్రత్యక్షప్రసార దర్శకత్వం లేదా పరోక్ష వీక్షణ సాంకేతికత అని అన్నారు. దీని అంశాలు ధ్వని,వీడియో,గ్రాఫిక్స్ లేదా జిపిఎస్ డేటా వంటి కంప్యూటర్ – జెనరేటెడ్ సెన్సారి ఇన్‌పుట్ ద్వారా అభివృద్ధిచేయబడతాయని, వర్చ్యువల్ రియాలిటీ సాంకేతికతో మనిషి చూసే వాస్తవ దృశ్యాన్ని పూర్తిగా కంప్యూటర్ ద్వారా కల్పిత దృశ్యంతో భర్తీ చేస్తుందన్నారు. దీనిని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలన్నారు. సీతం డైరెక్టర్ శశి భూషణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలనే మీ ఉత్సాహం టెక్ ప్రపంచంలో మీకు అనేక తలుపులు తెరుస్తుందనడంలో సందేహం లేదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామ మూర్తి మాట్లాడుతూ భవిష్యత్ సవాళ్లను స్వీకరించడానికి ఏఆర్‌విఆర్ ఒక మార్గం అన్నారు. కార్యక్రమంలో పలు విభాగాధిపతులు డా. రాధ ,డాక్టర్ జి వేణు మాధవరావు,డాక్టర్ టీ దామోదర నాయుడు,రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ ప్రసన్న,డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ నరేంద్ర ఉన్నారు.

# విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పోర్ట్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోర్ట్ చైర్మన్ అంగముత్తు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, అడ్వకేట్ దివ్య హరేంద్ర ప్రసాద్ విశిష్ట అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ ఛైర్‌పర్సన్ దుర్గేశ్ కుమార్ దూబె, పోర్ట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పి.ఎస్.ఎల్. స్వామి విభాగాధిపతులు, మహిళా అధికారిణులు, ఉద్యోగినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పోర్ట్ మహిళా విభాగం చేపట్టిన కార్యక్రమాలను ప్రశంసించారు. పోర్ట్ అభివృద్ధిలో మహిళా ఉద్యోగినులు పోషిస్తున్న ముఖ్య భూమిక ను కొనియాడుతూ, వారు ఇంకా కష్టపడి పని చేసి సంస్థకు గౌరవం తేలాలని ఆయన సూచించారు. వేడుకలలో భాగంగా విశాఖపట్నం పోర్ట్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆరకు కాఫీ మరియు మిల్లెట్స్ స్టాల్ ఏర్పాటు చేసి స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించారు. పదవీ విరమణకు దగ్గరగా ఉన్న సీనియర్ మహిళా ఉద్యోగినులను ఛైర్‌పర్సన్ మరియు ఇతర అతిథులు సన్మానించారు. "ఐగాట్ కర్మయోగి" కోర్సులను అధికంగా పూర్తి చేసిన మహిళా ఉద్యోగినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా విభాగం నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసారు.

# మిందిలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా బుధవారం జివిఎంసి 68వ వార్డు పరిధిలో గల మింది గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ పేదల పాలిట పెన్నిధిగా నిలిచిందన్నారు. తమ పార్టీ ఎల్లప్పుడు పేదవారికి అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రజలకు జ్యూట్ బ్యాగులు,స్టీల్ వాటర్ బాటిల్‌లు పంపిణీ చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

# రెల్లి వర్గానికి న్యాయం చేయాలి-ఎస్సీ వర్గీకరణపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్



విశాఖపట్నం, మార్చి 12,ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణలో రెల్లి వర్గానికి అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాన రవి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలోనే వర్గీకరణలో అన్యాయం జరిగిందని, ఇప్పుడు అదే పరిస్థితి కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెల్లి వర్గానికి కేవలం 1% రిజర్వేషన్ కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇది రాజ్యాంగబద్ధంగా సరికాదని ఆయన పేర్కొన్నారు. 2024 ఆగస్టులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ నియమాలను పాటించడం లేదని, దశాబ్దాలుగా ఎస్సీ వర్గంలో ఉన్న రెల్లి వర్గానికి జరుగుతున్న అన్యాయం తక్షణమే సరిచేయాలని డిమాండ్ చేశారు.

## వర్గీకరణ కాదు.. వక్రీకరణ!

ఈ సమావేశంలో మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సురేంద్ర మాట్లాడుతూ, "ఇది వర్గీకరణ కాదు, వక్రీకరణ! గతంలో 1% రిజర్వేషన్ కారణంగా మేము నష్టపోయాం. ఇప్పుడు కూడా ప్రభుత్వం అదే వైఖరి కొనసాగిస్తే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. విశాఖ జిల్లాలో పారిశుధ్య కార్మికులు సహాయ నిరాకరణకు కూడా వెనుకాడబోరని స్పష్టం చేశారు.

## ప్రభుత్వానికి కఠిన హెచ్చరిక

కులాల సంఖ్యాబలంపై ఆధారపడే రాజకీయ పార్టీలు, ఎస్సీ వర్గీకరణ అమలును కష్టతరం చేస్తున్నాయని కొట్నాన రవి మండిపడ్డారు. వన్ మాన్ కమిషన్ ఇచ్చిన సిఫారసులు అయోమయంగా మారాయని, రెల్లి వర్గానికి జరిగిన అన్యాయాన్ని సరిచేసే విధంగా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ముఖ్య నాయకులు సురుపల్లి మోహన్ కుమార్, ఆకుల చందు, కొప్పల అప్పారావు, లోకొండ అప్పారావు, పిన్నింటి రాజు, మజ్జి రాజు, బొమ్మాళి ఆనంద్, పిన్నింటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



గాజువాక, మార్చి 12, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి విచ్చేసి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి గజమాల వేసి పార్టీ జెండాని ఎగురవేశారు. అనంతరం జిల్లా పరిషత్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు జరగనున్న యువత పోరులో పాల్గొనేందుకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా మహిళా అధ్యక్షురాలు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్, కార్పొరేటర్లు ఇమ్రాన్, వార్డు ఇంచార్జిలు ధర్మాల శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి పాలనతో ప్రజలు అసంతృప్తి

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త:

కూటమి పాలనతో ప్రజలుఅసంతృప్తిగా ఉన్నారని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందని జీవీఎంసీ 40వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జీవీఎంసీ 40వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం వార్డు నుండి కలెక్టర్ ఆఫీస్ వద్ద ఫీజు రీయింబర్స్మెంట్ యువత పోరు ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం వార్డ్ వైకాపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

జిల్లాలో అసంపూర్తిగా ఉన్నఇళ్ల నిర్మాణంపూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం వినియోగించుకొని ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లబ్దిదారులకు గృహాలు మంజూరై వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నలబ్ది దారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలియజేసారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయుటకు ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటిజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ప్రస్తుతం 17,749 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 13,548 మంది లబ్దిదారులకు 70.04 కోట్ల రూపాయలు అదనపుఆర్థిక సహాయం అందచేస్తాని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 13,687 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. లబ్దిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త



ఎస్. రాయవరం మండలంలోని పెనుగొల్లు జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక యస్ ఐ. విభీషణ రావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పెనుగొల్లు గ్రామానికి చెందిన చందక రాము (58) అడ్డరోడ్డు నుండి పెనుగొల్లు ఇంటికి వెళ్ళేందుకు ఆటోలు తీసుకుంటుండగా, అదే మార్గంలో వెనక వస్తున్న బైక్ బలంగా ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో చందక రాము రోడ్డుపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక విలేకరులకు తెలిపారు.

## రాబోయే రోజులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవే రాష్ట్ర నేత: గంగయ్య



ఏ.ఆర్.పురం,మార్చి 12,ప్రభాతవార్త

రాష్ట్రంలో రాబోయే రోజులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవేనని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ లోపాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లటంలో నిమగ్నమవ్వాలని, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మావ్వ గం గయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధ వారం మండల కేంద్రం రేవుపల్లిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకునారు. ఈ సంద ర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య కేక్ కత్తిరించి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులు ప్రజా క్షేత్రంలో ఉండి,ప్రజల కోసం పోరాడాలన్నారు. ప్రస్తుతం ముంపు మండలాల్లో పోలవరం ప్రాజెక్ట్ సమస్య ప్రధాన సమస్య అన్నారు. ప్రతీ నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు పోరాడాలని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలను విస్తృత పర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిక్కాల.బాలు, బొడ్డు సత్యనారాయణ, మామిడి బాలాజి, చీమల కాంతారావు, శ్రీను, అద్దా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మిరియాలు కిలో వెయ్యి రూపాయలు ప్రకటించాలి

### పివిటిజిలకు ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు రూ.10లక్షలు ఇవ్వాలి : సిపిఎం డిమాండ్



డుంబ్రిగుడ రూరల్, మార్చి12, ప్రభాతవార్త

మండలంలోని సాగర పంచాయతీ లిక్కిలి బెద్ద గ్రామంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గ్రామంలో సందర్శించి కాఫీ రైతులు సేకరించిన మిరియాలను పరిశీ లించడమైది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, మండల కమిటీ సభ్యులు టి.సూర్య నారా యణ, మాట్లాడుతూ కాఫీ రైతులు పండిం చిన మిరియాలను పంటకు కిలో వెయ్యి రూపాయలుకొనుగోలు చేయాలి. మిరియాలు సేకరించుటకు నిప్పేలు టార్పాలిన్ పంపిణీ చేయాలి. ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా పివిటిజి లకు మంజూరైన గృహాలకుపది లక్షల రూపాయలు ప్రకటన చేయాలని. బేస్ మెంట్ వేసిన గృహాల లబ్దిదారులకు వెంటనే వారి ఖాతాలో బిల్లులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలిక లింగన్న కొర్ర నర్సింగ్, కొర్రచిన్నయ్య. కొర్రమ శ్రీను, కొర్ర అస్సు పాల్గొన్నారు.

## బోయ వాల్మికీలను ఆదివాసీ జాబితాలో చేర్చొద్దు : ఆదివాసీ గిరిజన సంఘం

అరకులోయ, మార్చి 12, ప్రభాతవార్త



పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ బిజెపి ఎంపి డికె అరుణ, బోయ వాల్మీకులను గిరి జన జాబితాలో చేర్చాలని వ్యాఖ్యానిం చడాన్ని ఆది వాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసీ లకు అన్యాయం చెయ్యి వద్దని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బోయ వాల్మీకులను గిరిజన జాబిలో చేర్చాలని శ్యామల ఆనంద్ మిషన్ వేసిందని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, అప్పుడు ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం కూడ బోయ వాల్మీకీలను గిరిజన జాబితాలో చేర్చాలని ఆమోదించిందని తెలిపారు. బోయవాల్మికిలను గిరిజన జాబితాలో చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బోయ వాల్మీకీలను గిరిజన జాబితాలో చేర్చాలని వైసిపి ప్రభుత్వ హయంలో వేసిన శ్యామల్ ఆనంద్ మిషన్‌కు బోయలను గిరిజన జాబితలొచెర్పవద్దని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి పిర్యాదు చేసిందని చెప్పారు. కాగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చేయాలని వ్యాఖ్యా నించడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర తీవ్రంగా ఖండించారు. షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చెయ్యడం అంటే 1/70 చట్టనికి తూట్లు పొడవడమే అవుతుంద న్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చెయ్యొద్దని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. 1/70 చట్టాన్ని సవరించలని రాష్ట్ర అసెంబ్లీ సభాపతి ప్రకటన వెనకాల 1/70 చట్టం తొలగింపులో భాగంగా రంపచోడరం ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా గిరిజనేతరులకు ఇల్లు మంజూరు చేయాలని వ్యాఖ్యానించారన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 1/70 చట్టం రక్షణకు అసెంబ్లీలో హామీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కె.జగన్నాథం, కె.బుజ్జీ బాబు పాల్గొన్నారు.

## సర్వేలను వేగవంతం చేయాలి : ఎం.పి.డి.వో ప్రేమ్ సాగర్



డుంబ్రిగుడ రూరల్, మార్చి 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాల పరిధిలో సచివాలయ ఉద్యోగులు చేపడుతున్న పి పోర్, చిల్డ్రన్ విత్ ఆదార్, హెూం సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆదేశించారు. బుధవారం గసభ, సోవ్వా, సాగర గ్రామ సచివాలయాలను తనిఖీ చేపట్టారు. అనం తరం రికార్డులను పరిశీలించారు. సోవ్వా గ్రామంలో నిర్మాణం చేపట్టిన వర్మీ కంపోస్టు షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిన సర్వేలను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సోవ్వా పంచాయతీ కార్యదర్శి యలసుధా, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పీఎంఎవై గృహాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### కపరమజ్జి గ్రామంలో గృహ నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ భూమి పూజ

పాడేరు,మార్చ్12,ప్రభాతవార్త



గృహ నిర్మాణ చేపట్టిన ఎస్టీ,ఎస్సి, బీసీ లబ్ధిదారు లకు అదనపు సాయం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందనీ దీనిని లబ్ధిదారులు సద్వి నియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పాడేరు మం డలం సలుగు పంచాయితీ కపరమజ్జి గ్రామంలో కలెక్టర్ సందర్శిం చారు. పీఎంఎవై (అర్బన్ గ్రామీణ) బిఎల్ఎస్ 1.0 కింద కపర మజ్జి గ్రామా నికి మంజూరైన 33 గృహాలు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి గృహ నిర్మాణాలకు శంఖు స్థాపన చేసారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్టీ,ఎస్సి, బీసీలబ్ధిదారులకు అదనపు సాయం చేయడం పై ప్రభుత్వం జీవో జారీ చేసిందనీ ఈజి ఓ ప్రకారం ఎస్టీ లకు 75 వేలు, పీవీటిజి. లకు. రూ.1లక్షల గృహ నిర్మాణాలకు సాయం అదనంగా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథికి, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబులు సొంత ఇల్లు లేని నిరుపేద గిరిజనులకు సొంత ఇంటి కల నెరవేర్చేం దుకు చర్యలు తీసుకున్నారని ఈ గృహాలను త్వరగా నిర్మించుకులు గృహ నిర్మాణాలకు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు, ఏఈ తమర్భ ఈశ్వర రాజు, సలుగు సర్పంచ్ జి.అప్పలకొండ, ఎంపీటీసీ మీన, సలుగు పంచాయితీ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5 ఏళ్లుగా విద్యార్థులను మోసం చేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు యువత కోసం పోరాటమంటూ డ్రామా?

### వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన రాష్ట్ర జిసిసి చైర్మన్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్

పాడేరు, మార్చి12, ప్రభాతవార్త



గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులను మోసం చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి ఇప్పుడు యువత పోరుతో వైసీపీ డ్రామాలు ఆడుతుందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరు కిడారి క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ మాట్లాడారు.గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులను మోసం చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి ఇప్పుడు యువత పోరు పేరుతో యువ తను వైసీపీ మోసం చేస్తుంది అని యువతకు వైసీపీ చేసిన మోసం వల్ల యువత యొక్క వయోపరిమితి కూడా పెరిగిపోయిందని నిరుద్యోగులకు శాపంగా గత వైసీపీ ప్రభుత్వం మారింది కాబట్టి ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదు అని ఇంకా యువతను మభ్యపెట్టడానికి యువత పోరు చేస్తే గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాల కన్నా దారుణంగా ఉంటుంది అని 5 ఏళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ పోస్ట్ అయినా తీశారా అని జరిగన నిరుద్యోగులకు గుండెకాయలాంటి జీవో నెం.3 రద్దుపై కనీసం రివ్యూ పిటిషన్ కూడా వైయలేని దౌర్భాగ్య దుస్థితి వైసీపీ పార్టీదని గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో వేలాది జీపీఎస్ స్కూల్స్‌ని రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేశారని కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఫీజు రీయంబర్స్మెంట్ ఇచ్చేది అని అమ్మవడి కింద పేరు మార్చి కుటుంబలో ఇద్దరికి 15000/- ఇస్తామని తిరిగి ఒక్కరికే 13000/- ఇచ్చారని అలాగే అమ్మఒడి విద్యార్థులకు పూర్తిగా అందని ద్రాక్ష అని కూటమి ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి ప్రతి నిరు ద్యోగ యువతకి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని ప్రైవేట్ కంపెనీ ద్వారా 25 లక్షల ఉద్యోగాలు ఇచ్చే భాద్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది అని గత వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క రేషన్ కార్డ్ గానీ పెన్షన్ గానీ ఇవ్వలేదు అని కూటమి ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ అందించే విధంగా ఉంటుంది అని అన్నారు. బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, అండిభ సర్పంచ్ సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు, దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, మాజీ సర్పంచ్ రామలింగం, టీడీపీ నాయకులు నూకరాజు, రామారావు, గిరిరాజు, సునీల్, అచ్చి బాబు, బీజేపీ నాయకులు గంగరాజు, తదితరులు ఉన్నారు.

## అరకులోయలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు



అరకురూరల్, మార్చి 12, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రం లో బుధవారం అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ముందుగా స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, వైసిపి నాయ కులు దివంగత నేత, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 14 వసంతాలు పూర్తిచేసుకుని, 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వైయస్సార్సీపి అభిమానులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ, సైనికులుగా పనిచేసి, తిరిగి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ సకాలంలో రాక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజు బకాయిలు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇచ్చేదని లేదంటే హాల్ టికెట్ ఇచ్చేది లేదని యాజమాన్యాలు విద్యార్థులు ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. ఫీజు రియంబ ర్స్మెంట్, నిరుద్యోగ భృతి, మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యా యాన్ని నిరసిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,వైయస్సార్సిపీ నాయకులు తరలి వెళ్లి ఏ.ఎస్.ఆర్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు యువనేత రేగం చాణక్య, జెడ్పిటిసి శెట్టి రోషిని. కమిడి అశోక్, దూరియా ఆనంద్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ పంట యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

### ముద్దులబంధ గ్రామం పాడేరు మండలం

పాడేరు,మార్చి12,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం డి.గొందురూ ల్యాండ్ స్కేప్ పరిధిలో మద్దులబంధ గ్రామంలో ఆర్ వైఎస్ఎస్, సభల్ ప్రాజెక్టులో భాగంగా మండల స్థాయి కాఫీ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం బుదవారం నిర్వహించారు. మార్చి, ఏప్రిల్, మే నెలలో కాఫీ తోటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు క్లుప్తంగా సభల్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ నాయుడు రైతులకు వివరించారు. ఆర్‌వైఎస్ఎస్ వాసన్ సంస్థల ఆధ్వర్యంలో 100 మంది ఆదర్శ రైతులను గుర్తించి కాఫీ మోడల్ ప్లాట్ లను తయారు చేయించి వారికి ప్రతి నెల యాజమాన్యం పద్ధతులపై, చీడపీడల యాజమాన్యలపై అవగాహన కార్యక్రమాలు సబల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. కాఫీ, మిరియాలు పంటల్లో దిగుబడి పెంచడమే ప్రధాన ధ్యేయంగా ప్రాజెక్టు కృషి చేస్తుందని ప్రతినిధి రవీంద్ర తెలియ జేశారు. కాఫీలో వచ్చు కాండం తొలచు పురుగు ఆకుమచ్చ తెగులు నివారణ చర్యలు వవివరిస్తూ వేసవి కాలంలో చేయాల్సిన ఇతర కార్యక్రమాలు అయిన అగ్గి లైన్లు, మల్చింగ్, ఎండు కొమ్మలు తీయుట, ఫ్రెంచ్లు ఏర్పాటు చేయుట వంటి వాటిన గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా నేర్పించిన కార్యక్రమాలను కాఫీ తోటలో రైతులచే ప్రత్యేకంగా చేయించి డెమో చూపించడం జరిగింది. సబల్ ప్రాజెక్టు ప్రతినిధులు సత్యనారాయణ, అర్‌వైఎస్ఎస్ సిబ్బంది, కాఫీ బోర్డు లైజన్ వర్కర్లు, వివిధ గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొన్నారు. రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ ఇటువంటి కార్యక్రమాలు జరపడం వలన తమకు చాలా ఉపయోగం ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజవొమ్మంగిలో పోక్సో కేసు నమోదు

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు తెలి పారు. రాజవొమ్మంగి లోగల కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని ఈనెల 9న సాయంత్రం నుండి కనిపించక పోవడంతో 10న తల్లి రాజ వొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సి.ఐ తెలిపారు. 11న అమ్మాయి ఇంటికి చేరుకోవడంతో తల్లి అమ్మాయితో సహా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన కుమార్తెను పెళ్లి చేసుకొంటానని నమ్మించిన అదే గ్రామానికి చెందిన సి.హెచ్.రాంబాబు (24) సం.పై పిర్యాదు చేసిందని అన్నారు. బి.ఎన్.ఎస్ పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి.ఐ. అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. నరసింహామూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్లకు చేరిన పదోతరగతి ప్రశ్నపత్రాలు

రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లకు పదో తరగతి సెట్.1 ప్రశ్నపత్రాలు బుధవారం మధ్యాహ్నం చేరాయని యం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణదొర తెలిపారు. రాజవొమ్మంగి, లాగరాయి, సింగంపల్లి, బోర్నగూడెం, అమినాబాద్ కాంప్లెక్స్‌ల సమావేశాలు జరిగాయన్నారు.

## ఇళ్ళు నిర్మాణ వ్యయం పెంపుపై కూటమి నేతలు హర్షం



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మాణానికి ప్రోత్సాహం పెంపుపై రాజవొమ్మంగిలో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు ఆద్వర్యంలో సమా వేశం జరిగింది. ఈసందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకొనే పి.వి.టి.జీలకు ఒక్కో ఇంటికి రూ.1 లక్ష, ఇతర గిరిజనులకు రూ.75 వేలు నగదును పెంచుతూ జీవో విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్ధసారధి, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిలకు మండల ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టిడిపి అధ్యక్షులు గొల్ల పూడి పెద్దిరాజు, మండల జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి నేతలు చీడిపల్లి అప్పారావు, పెదిరెడ్ల సత్యనారాయణ, జెట్టి మధు, ముప్పన మోహన్, చెక్కా లోవరాజు, నూకరాజు, మరిచర్ల గోపి అయినవల్లి యోహాన్ పాల్గొన్నారు.

## శిశు మరణాల నివారణ చర్యలపై సమీక్షా బృందం పరిశీలనా !

మోతుగూడెం, మార్చి 12, ప్రభాతవార్త



చింతూరు డివిజన్‌లో జరిగిన శిశు మరణాలపై సమగ్రంగా సమీక్షించేందుకు ప్రత్యేక వైద్యుల బృందం (గైనకాలజిస్టు శిశు రోగ నిపుణులు, ఎస్.పి.ఎం మైక్రోబయాలజీ పాథాలజీ జనరల్ మెడిసిన్ బృందం మోతు గూడెం గొడ్లగూడెం పరిధిలోని గూడురు గ్రామాన్ని బుధవారం సందర్శించారు. తల్లి దండ్రులను, ఫీల్డ్ సిబ్బందిని వైద్యసేవల పని తిరుపై విచారించారు. శిశు మరణాల కారణా లను విశ్లేషించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్యూటి డి.యం.హెచ్.ఓ డాక్టర్ పుల్లయ్య మార్గదర్శకత్వంలో నిర్వహించగా మోతుగూడెం పి.హెచ్.సి డాక్టర్ ప్రగ్య డాక్టర్ నఫియా సూపర్వైజర్లు, ఏఎన్ ఎమ్లు ఆషా వర్కర్లు హాజరయ్యారు. ఈ పరిశీలనలో తగిన వైద్యం పోషణ మాతా-శిశు సంరక్షణ, అవగాహన కార్యకలాపాలు బలోపేతం చేయాలని అలాగే సమర్ధవంతమైన ప్రణాళికతో భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య నిపుణులు వారికి సూచించారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం

డుంబ్రిగుడ రూరల్, మార్చి 12, ప్రభాతవార్త



మండలంలోని వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమని మండల పార్టీ అధ్యక్షుడు పి.పరశురామ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండల ఎంపీపీ, జడ్పీటీసీ ఈశ్వరి, జానకమ్మాలు పాల్గొని 15వ సంతాలు పూర్తి చేసుకున్నా సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, పంచాడి లలీత, అరకు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఎన్నికల నిర్వహణ ఇంచారీజ రేగం చాణక్య, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కె.హరి, మండల కార్యదర్శి పి.నరసింగరావు, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు నాగేశ్వం˘రావు, శారద, వెంకటరావు, ఎంపీటీసీలు వరహలమ్మ, నాయకులు రామ్ ప్రసాద్, మురళీ మోహన్, బురిడి మోహన్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ పాంగి నరసింగ రావు, గురునాయుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు మురళీ, దశమి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జె పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన అంబులెన్స్

కొయ్యూరు, మార్చి 12, ప్రభాతవార్త



ఎట్టకేలకు మండల కేంద్రమైన రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన అంబులెన్స్ మంజూరైంది. విశాఖపట్నం న్యూక్లి యర్ పవర్ కార్పొరేషన్ సౌజన్యంతో సి ఎస్ ఆర్ నిధులతో అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఏడు అంబులెన్సులు మంజూరవగా, అం దులో ఒకటి రాజేంద్రపాలెం పిహెచ్సికి కేటాయించారు. పిహెచ్సికి గతంలో ఉన్న అంబులెన్స్ సుమారు 7,8 నెలలు క్రితమే పాడైపోవ డంతో అప్పటినుండి బేసిక్ అంబులెన్స్ కొరత ఏర్పడింది. ఇప్పుడు నూతన అంబులెన్స్ కేటాయించడంతో ఆ కొరత తీరినట్టయింది.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు



పాడేరు, మార్చి 12, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మే 11,12,13 తేదీల్లో ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్య రాస విశ్వేశ్వర రాజు గ్రామ పెద్దలు సమక్షంలో నిర్ణయించిన విషయం విదితమే. ఉత్సవాలు నిర్వాహణకు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు బుధ వారం ప్రకటించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు, ప్రధాన కార్యదర్శిగా కొణతాల ప్రశాంత్, దాన్నేటి పలాసి సురేష్,బేతాళ కేజియా రాణి, కూడి వలసం నాయుడు, కూడా సురేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా కొట్టగుల్లి సుబ్బారావు,కోశాధికారిగా సల్లా రామకృష్ణ, కొణతాల సతీష్,సంయుక్త కార్యదర్శులుగా తమర్భ ప్రసాదనాయుడు, పుసర్ల గోపీ, కిల్లు రామ్మూర్తి నాయుడు, కొట్టగుల్లి కొండాజీ,బిపూజాతి ఈశ్వరరావు, బొజ్జ త్రినాధ్ తదితర విభాగాలబీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేర్లను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు ప్రకటించారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోడల్ టెస్టులు నిర్వహణ

### మోడల్ టెస్టులతో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత : జీకేవీధి సీఐ వరప్రసాద్

గూడెంకొత్తవీధి మార్చి 12 ప్రభాతవార్త



ప్రత్యేక మోడల్ టెస్టులతో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించవచ్చని మోడల్ టెస్ట్ ఆధారంగా మెయిన్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని జీకేవీది సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అన్నారు. బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండలంలో జీకేవీది, దారకొండ, రింతాడ, ఆర్వి నగర్, సీలేరు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పాలిటెక్నిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యా ర్థులకు ప్రత్యేక మోడల్ టెస్ట్ నిర్వహిం చారు. మోడల్ టెస్టలతో ఉత్తమ ఫలితాల సాధనకు అవకాశం ఉంటుందని మోడల్ టెస్ట్ ఆధారంగా మెయిన్ పరీక్ష పత్రాలపై సమయపాలన ప్రశ్నాపత్రాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. లక్ష్యసాధనతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించా లని ఉత్తమ ఫలితాలు కనబరిచి సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య వల్ల ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయ న్నారు. ప్రత్యేకమైన కోర్సులతో ఉన్నతమైన భవిష్య త్తును నిర్మించుకోవాలని సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించాలన్నారు. మెలకువలతో పోటీ పరీక్షలలో సత్తా చాటాలని సూచించారు. ప్రత్యేక మోడల్ టెస్టుల నిర్వహణతో విద్యార్థులు మరింత ఉత్సాహంగా ఉండేందుకు వీలు పడుతుందని ఉపాధ్యాయుల సహకారంతో వివిధ రకాల కోర్సులకు సన్నద్ధం కావాలని అన్నివేళలా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పోలీసు సిబ్బంది స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో 71 పదోతరగతి పరీక్ష కేంద్రాలు.. జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

జిల్లాలో 71 పదోతరగతి పరీక్ష కేంద్రాల్లో 258 అన్ని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 11, 761 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు వ్రాయ నున్నట్లు అల్లూరి జిల్లా విద్యా ధికారి బ్రహ్మాజీరావు తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశా లను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులుతో సమావేశాన్ని నిర్వ హించి పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని, అదనపు తరగతులు నిర్వహిం చాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కొత్త మెనో సక్రమంగా అమలు చేయాలన్నారు. కాంప్లెక్స్ సమావేశానికి హాజరై ప్రాథమిక స్థాయిలో కనీస అభ్యాసనస్థాయి మెరుగు పడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రభాత వార్తతో అయన మాట్లాడుతూ జిల్లాలో 71 పదోతరగతి పరీక్ష కేంద్రాల్లో 71 మంది చీఫ్ సూపరిం డెంట్లు, 71 మంది డిపార్టుమెంటు ఆఫీసర్లు, ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద సిట్టింగ్ స్కాడ్, 8 ప్రత్యేక స్కాడ్‌లు విధులను నిర్వహిస్తారని అన్నారు. 20 పరీక్ష కేంద్రాల్లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు చప్పా సత్యా నారాయణమూర్తి, కాంప్లెక్స్. హెచ్. యం. దినకర్, సిఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ 15వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు వైసీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు, పాడేరు పాత బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి, చెట్టి పాల్గుణ, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, పాడేరు, అరకు నియోజక వర్గాల వైఎస్ఆర్ సీపీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, నియోజక వర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత సివిల్స్ కోచింగ్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

### ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జెసి డా.ఎంజె అభిషేక్ గౌడ

పాడేరు,మార్చి12, ప్రభాతవార్త

ఉచిత సివిల్స్ కోచింగ్ దరఖాస్తులు స్వీకరణ ఈనెల 15వ తేదీ వరకు పొడి గించామని ఐటిడిఏ ఇన్చార్జి అధికారి, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ బుధవారం వెల్లడించారు. గిరిజన అభ్యర్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తులు గడువు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను విద్యావంతులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## బిజ్జగుడలో సిపిఎం చైతన్య యాత్ర



అరకురూరల్, మార్చి 12, ప్రభాతవార్త

అరకులోయ మండలం మారుమూల బస్కి పంచాయితీ పరిధిలోకి వచ్చే బిజ్జగుడ గ్రామంలో బుధవారం సిపిఎం చైతన్య యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ బిజ్జగుడ గ్రామంలో మంచినీరు, సిసి రోడ్డు, అంగన్వాడి భవనం, సామాజిక భవనం నిర్మాణం చేయాలని గ్రామస్తులతో కలిసి అయన డిమాండ్ చేశారు. పివిటిజి గ్రామమైన బిజ్జగూడలో అనేక సమస్యలు నెలకొని ఉండడం బాధాకరమని, గ్రామంలో సిసి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు నిల్వ ఉండిపోయి గ్రామస్తులు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బిజ్జగుడ గ్రామంలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సోడపల్లి ఆనంద్, సత్య రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండియు ఆపరేటర్లు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి : తహశీల్దార్ రామకృష్ణ





గూడెంకొత్తవీధి, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలో 16 పంచాయితీల పరిధిలో సకాలంలో రేషన్ పంపిణీ చేపట్టాలని ఎండియూ ఆపరేటర్లకు జీకేవీది తహసిల్దార్ రామకృష్ణ సూచించారు. బుధవారం పలు గ్రామాలలో బియ్యం పంపిణీని పరిశీలించారు. గోదాముల నుండి డీలర్లు గడువు తేదీ కంటే ముందుగా ఎండియు ఆపరేటర్లకు రేషన్ అందించాలని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా సకాలంలో లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సరుకులను లబ్ధిదారులకు అందేలాగా చూడాలని లబ్ధిదారుల నుండి ఫిర్యాదులు అందితే చర్యలు చేపడతామని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు.

**క్రమశిక్షణతో కూడిన విద్య సత్ఫలితాలను అందిస్తుంది**

క్రమశిక్షణతో కూడిన విద్య సత్ఫలితాలను అందిస్తుందని తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. బుధవారం కొత్తూరు బాలురు ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లా డారు పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తే ఉన్నతమైన కోర్సులు చేసేందుకు అవకాశముంటుందని వివిధ రకాల కోర్సులపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ప్రత్యేకమైన మెలకువ లతో పోటీ పరీక్షలలో సన్నద్ధం కావాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత విద్యార్థులకు ఎంతో అవసరమని శు భ్రంగా క్రమశిక్షణగా ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని మెనూ తప్పనిసరిగా పాటించి వసతిగృహాలలో విద్యార్థులు సక్రమంగా ఉండేలా చొరవ తీసుకోవాలని వార్డెన్‌కి సూచించారు. వీఆర్వో లింగాలు మిగతా రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గిరిజనేతరులకు పక్కాగృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీలో ప్రస్తావించడం తగదు

### ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ




పాడేరు,మార్చి12,ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభలో రంపచోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అను మతి మంజూరు చేయాలని చట్టసభలో మాట్లా డడం ఆదివాసులకు ఆదివాసీ హక్కులు, చట్టాలకు ద్రోహం చేయడమేనని, ఆదివాసుల హక్కులు, చట్టాలు జోలికిస్తే సహిం చేది లేదని ఏపీ గిరిజన సమాఖ్య హెచ్చరించింది. ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లా డుతూ 1952 ముందు నుండి రంపచోడవరం ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా గృహాలు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రంపచోడవరం ఎమెల్యే అడగడం 1/70 చట్టం ఉల్లంఘించడమే అవు తుందన్నారు. 1/70 చట్టంపై ఇటీవల శాసనసభ స్పీకర్ ప్రకటనకు వ్యతిరేకంగా ఆదివాసులు తిరగ బడ్డారని, దీనికి ప్రభుత్వం దిగి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి 1/70 చట్టం రక్షణకై కట్టుబడి ఉన్నామని ప్రకటించడం నిజమేనా లేక ఆదివాసులను నమ్మించి మోసం చేయ డమా అనీవారు ప్రశ్నించారు. ఆదివాసీ ప్రజాప్రతినిధి అయివుండి ఆదివాసీ హక్కులు, చట్టాలు నిర్వీర్యం చేసేవిధంగా మాట్లాడడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1/70 చట్టం సవరణకు కుట్రలో భాగమేనని అనుమా నించాల్సి వస్తుందని. ఎమెల్యే శిరీషాదేవి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు రాష్ట్రంలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని జీఓ నెంబర్-3 చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, రాజు, చంటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, బైక్ ఢీ ఒకరు మృతి

హుకుంపేట, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని మారెల గ్రామం వద్ద బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనం, ఆటో ఢీ కొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల అందించిన సమాచారం ప్రకారం పెదబయలు మండలం మొండికోట గ్రామానికి చెందిన పల్లి బోయిన నాగరాజు తమ గ్రామానికి వెళ్లడం కోసం సంతారి వైపు నుండి వస్తుండగా హుకుంపేట నుండి ప్రయాణికులతో వెళుతున్న ఆటో మారేల గ్రామం మలుపు వద్ద ఎదురుదురుగా వస్తున్న ఆటో, బైకు ఢీకొనడంతొ ద్విచక్ర వాహనం దారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే గ్రామస్తులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకు ని క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.

## సారా విక్రయాలకు దూరంగా ఉండాలి..



హుకుంపేట, మార్చి12, ప్రభాతవార్త

నాటుసారా తయారీ, క్రయ విక్రయాలకు దూరంగా ఉండాలని పాడేరు ఎక్సైజ్ సీఐ ఆచారి ప్రజలకు పిలుపునిచ్చారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం హుకుంపేట మండలం ఉప్ప, ఎగువ గరుడ పల్లి గ్రామాలో గ్రామ సభలు నిర్వహించి. కళాజాత ద్వారా నాటుసారాకు వ్యతిరేకంగా అవగాహన నిర్వహించారు. డ్రగ్స్‌కు, నాటుసారాకు దూరంగా ఉండాలని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సారా లేని గ్రామాలుగా తీర్చిదిద్దాడానికి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన అమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటు సారా రహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం- 2.0 కార్యక్రమాన్ని అందరూ సహకరించాలని అన్నారు. నాటు సారా త్రాగడం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని అదేకాక సర్వస్వం కోల్పోయి భవిష్యత్ అగమ్య గోచరంగా తయారవ్వడమే కాకుండా కుటుంబంతో వీధిని పడు తున్నారన్నారు. ఏ గ్రామంలో చూసిన యువత మద్యం సేవించి మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, మహిళ పోలీస్, గ్రామ సర్పంచులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు పంచాయితీలో త్రాగునీటి పంపులకు మరమ్మత్తులు : ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. బుధవారం జడ్డంగి, చెరుకుంపాలెం పంచాయితీల్లో ఐదు త్రాగునీటి చేతిపంపులను మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. వైకుంటపురం లో త్రాగునీటి పథక మోటార్ పాడయి పోవడంతో మరమ్మత్తులను చేయించి వినియోగంలోకి తెచ్చామన్నారు.

### బి.సి కార్పొరేషన్ టైలరింగ్ శిక్షణ.. రుణాలకు దకాస్తులు చేసుకోండి.. ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు

బి.సి. కార్పొరేషన్ ద్వారా టైలరింగ్ శిక్షణకు సచివాలయాల్లో ధరకాస్తు చేసుకోవాలన్నారు. బి.సి. కార్పొరేషన్ 50 శాతం సబ్సిటీతో అందించే రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ లోకుల యాద గిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. రాజవొమ్మంగి బ్యాంకు పరిధిలో 20 రుణాలు, జడ్డంగి బ్యాంకు పరిధిలో 14 రుణాలు ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. బ్యాంకులో అప్పులు ఉన్నవారు అర్హులు కారని అన్నారు. బ్యాంకు వారి పరిశీలన ఆధారంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు దారులు వయస్సు 35 సం.లోపు ఉండాలన్నారు. ఆధాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తుతో ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు మండల పరిషత్ కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునని ఎంపిడిఓ వెల్లడించారు.

## పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు ప్రభుత్వం




### యువత పోరులో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

పాడేరు,మార్చి12,ప్రభాతవార్త

బిరాష్ట్రంలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన "యువత పోరు" నిరసన గళం అనే కార్యక్రమం పాడేరు శాసన సభ్యులు మరియు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన జరిగిన ర్యాలీలో 11 మండలాల నుంచి తరలివచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3 వేల తక్షణమే చెల్లించాలని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి ఎమ్మెల్యేలు, వైసిపి ప్రజా ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ పెట్టడం వల్ల ఫీజు కట్టకపోవడంతో దిక్కు తోచని స్థితిలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. కాలేజీలకు వెళ్ళాల్సిన విద్యార్థులు కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఈ చంద్రబాబు ప్రభుత్వం పరిపాలిస్తుందని అన్నారు. పిల్లలు తల రాతలు మార్చాలంటే అది ఒక్క చదువుతోనే సాధ్యమని నమ్మిన జగన్మోహన్ రెడ్డి గతంలో అధికారంలో ఉన్నప్పుడు వైయస్సార్ బాటలోనే అడుగులు వేసి జగన్మోహన్ రెడ్డి 93 శాతం మంది పిల్లలకు మేలు చేశారని చెప్పారు. పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తూ అమ్మ ఒడి, విద్య దీవెన వసతి దీవెన లాంటి మంచి పథకాలు ఇచ్చి విద్యార్థులకు ఆదుకున్నారు. యువతకు ఇచ్చిన హామీలను కూడా చంద్రబాబు నాయుడు గాల్లో వదిలేసారని అలాగే 20 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతినెల ప్రతి నిరుద్యోగికి 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిఆ మరొక్కసారి యువతకు పొట్టన పెట్టుకున్నాడని అన్నారు. విద్యార్థుల పడుతున్న కష్టాలు వారి ఉసురు తగిలి తొందర్లోనే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి,చెట్టి పాల్గుణ,రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, పాడేరు, అరకు నియోజక వర్గాల వైఎస్ఆర్ సీపీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ లు,నియోజక వర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం ఇక ప్రతి సోమవారం..! : ఎంపీడీవో ఎస్‌కేవి ప్రసాద్ వెల్లడి



కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయాల్లో మీకోసం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను పెట్టుకోవలసిన వారు ఆయా సమస్యలను బట్టి మండల పరిషత్ కార్యాలయంలో గాని, తాసిల్దార్ కార్యాలయంలో గాని అర్జీలను అందజేయవచ్చును అన్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్న ఈ 'మీకోసం ప్రతి సోమవారం' కార్యక్రమాన్ని మండల ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## గిరిజనేతరులకు ప్రభుత్వ ఇళ్ళపై ఎమ్మెల్యే మాట్లాడటం చట్ట విరుద్ధం.. నోరి దత్తాత్రేయ



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాత వార్త

ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో రంపచోడవరం ఎంఎల్ఏ శిరీషదేవి ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయమనడం గిరిజన చట్ట విరుద్దమని న్యాయ వాది, సామాజికవేత్త నోరి దత్తాత్రేయ బుధవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో ఐదో షెడ్యూల్ లో వున్న 1/70 చట్టం, పీసాచట్టం అమలులో వుండగా చట్ట సభలలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. శ్రీకాకుళం రైతాంగ పోరాటంలో వందలాది ప్రాణాలు అర్పించి 1/70 చట్టంను సాధించు కున్నారని అన్నారు. కొమరంభీమ్, బిర్సాముండా ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది ప్రాణాలు త్యాగం చేసి సాధించినటువంటి చట్టాలు, హక్కులును కాపాడవలసిన గురుతరబాధ్యత అందరికీ ఉందన్నారు. దయచేసి ఇలాంటి వ్యాఖ్యలు మరొకసారి ప్రస్తావించకుండా గిరిజనుల యొక్క మన ధైర్యాన్ని కోల్పోకుండా వారి హక్కులు కాపాడవలసిన బాధ్యత అని శాసనసభ్యులను కోరారు. నేను కూడా గిరిజనేతరుడినని అన్నారు. ఏజన్సీ ప్రాంతంలోని మేము గిరిజనులకు వ్యతిరేకం కాదన్నారు. వారి హక్కులు, చట్టాలకు మేము కూడా వారికి పూర్తి సహకారం అందించటానికి ముందుంటామని అన్నారు.

## 100 కేజీల గంజాయి పట్టివేత



డుంబ్రిగుడ రూరల్, మార్చి12, ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో గంజాయి పట్టుబడింది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికి ప్రాణాలను తెగించి ఎక్సైజ్ టాస్క్ పోర్స్మెంట్ సిబ్బంది గంజాయిని పట్టుకున్నారు. దీనికి సంబంధించి పాడేరు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ రాజారావు తెలిపిన వివరాలు. ఆంధ్ర, ఒడిశా సరి హద్దు జాకరవలసలో ముందస్తు సమా చారం మేరకు సిబ్బంది మాటు వేశామ న్నారు. ఒడిశా నుంచి గంజాయితో ఆటోతో వసున్న ఆపేందుకు ప్రయత్నించామన్నారు. గంజాయితో వస్తున్న వ్యక్తి గమనించి జాకరవలస మీదుగా ఆటోను వేగంగా నడిపి నంతెనలో అదుపు తప్పించి పారిపోయారు సిబ్బందితో అతికష్టం మీద నిందితుడిని అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. 100 కేజీల గంజాయిని ఆటోలో తరలిస్తున్నట్లు నిర్ధారించడం జరిగిందని చెప్పారు. కితలంగి పంచాయతీ టిండంగిగుడ గ్రామానికి చెందిన సోభ లోకేశ్వరరావు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని, నిందితుడిపై కేసును నమోదు చేసి, పట్టుబడ్డ గంజాయిని అరకులోయ ఎక్సైజ్ శాఖ స్టేషన్లో తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది శంకర్బబు, ఎం. ఎం నాయుడు, రాజుకుమార్, విఆర్వో అనిల్కుమార్ పాల్గొన్నారు.

## పిల్లల సమస్యలు.. వైసిపీ 'యువతపోరు'.. మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,మార్చి12,ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా విద్యార్దులకు అన్యాయం చేసిందని వై సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు. వైసిపీ 'యువతపోరు' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడారు. విద్యాదీవెన, వసతిదీవెనకు సంబంధించి, పిల్లలకు జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి యువత పోరు నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఈ 10 నెలల కాలంలో, ఎన్నికల వేళ వాళ్లు చెప్పిన సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ నీరుగర్చారన్నారు. పిల్లలకు సంబంధించి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి, ఒక్కొక్క క్వార్టర్‌కు రూ.700 కోట్ల చొప్పున, విద్యాదీవెన కింద ఏడాదికి నాలుగు క్వార్టర్లకు రూ.2800 కోట్లు కేటాయించాలి. వసతి దీవెన కింద ప్రతి ఏడాది ఏప్రిల్‌లో రూ.1100 కోట్లు కేటాయించాలి. అంటే గత ఏడాది ఈ రెండింటికి సంబంధించి పిల్లల చదువుల కోసం మొత్తం రూ.3900 కోట్లు కేటాయించాల్సిన ఉండగా కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చి అన్యాయం చేశారని భాగ్యలక్ష్మి ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,ఛైర్పర్సన్, వైసిపి ప్రజాప్రతినిధులు,శ్రేణులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం



చింతూరు, మార్చి 12, ప్రభాతవార్త

చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ చేతులలో మీదుగా బుధ వారం చలివేం ద్రాన్ని ప్రారంభిం చారు. చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిడిఏ సమీపంలో మన్యం కవి నూనె రమేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రాజెక్టు అధికారి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో నూనె రమేష్‌తో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో నవోదయం కార్యక్రమం -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



### కలెక్టర్ సుడి గాలి పర్యటన

పాడరు,మార్చి12, ప్రభాతవార్త

పాడేరు మండల0లోని పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సుడి గాలి పర్యటన జరిపారు. ముందుగా అయినాడ గ్రామాన్ని సందర్శించి అక్కడ జల జీవన్ పనులను, సచివాలయ భవన0, రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. సచివాలయంలో ఎపి ఫైబర్ నెట్ సరిగా పనిచేయడం లేదని గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ఐదు వేల లీటర్ల నీటి సారధ్యం గల ట్యాంక్ ను గుర్తించి దానిని అవసరమైన ప్రాంతానికి తరలించి వినియోగం లోకి తీసుకు రావాలన్నారు. గ్రామంలో ఎక్కువగా సారాయి వల్ల మగ వారు చనిపోతున్నారని గ్రామంలోని మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా త్వరలోనే నవోదయం పేరుతో సారా నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని, మహిళలు సహకరించాలని కోరారు. రాయిపాలం గ్రామం సందర్శించి జల జీవన్ పనులు, రహదారి పనులు పరిశీలించిన కలెక్టర్ రహదారిని మే నెలాఖరులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. జే జే ఎం కింద మంజూరైన రూ.4.50 లక్షలుతో వెంటనే పైపులు కొనుగోలు చేసి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. రహదారి నిర్మాణంలో ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. కొన్ని రహదారుల నిర్మాణాలలో కాంట్రాక్టర్లు మధ్యలో పనులు వదిలేసి పోతున్నారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కాంట్రాక్టర్ల నమోదు ఆధారంగా వారి ట్రాక్ రికార్డు డాటా తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈదులపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. ఫార్మసీని మందుల స్టోరేజ్ గదిని, పరిశీలించారు. కాలం చెల్లిన మందులను ముందుగానే గుర్తించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ సరిగా లేకపోవడమై అసంతృప్తి వ్యక్త పరచిన కలెక్టర్ స్వీపర్ ప్రసాద్ పై మండిపడ్డారు. అంబులెన్స్ కోసం చిన్న షెడ్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మలకపాలం బాలుర ఆశ్రమ పాటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల రైటింగ్ సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థులు ఆంగ్లం కర్సివ్ రైటింగ్ ను మెచ్చుకొని ఆంగ్ల ఉపాధ్యాయులు రామారావు ను అభినందించారు. బి.డి గ్రేడులలో ఉన్నవారిని ఎ. బి గ్రేడులకు తీసుకురావాలని, వారిపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల పక్కనే కూర్చుని అత్యంత శ్రద్ధగా శిక్షణను విన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బి, డి గ్రేడులలో ఉన్న విద్యార్థులు వెనుక బడటానికి గల కారణాలతో రిజిస్టర్ నిర్వహించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఆదేశించారు. బెస్ట్ ప్రాక్టీసెస్ ను గుర్తించి ఒకరికి ఒకరు షేర్ చేసుకొని అవలంభించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో గ్రామీణ నీటి సరఫరా ఇఇ కే. జవహర్ కుమార్, హౌసింగ్ పిడి బి. బాబు, గిరిజన సంక్షేమ డిడి ఎల్ రజని, ఎఇ దుర్గా ప్రసాద్, తహసిల్దార్ త్రినాధరావు నాయుడు, ఎంపిటిసి ఎర్రయ్యమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూనవరం, మార్చి 12, ప్రభాతవార్త :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కూనవరంలో ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ముందుగా స్థానిక పాత బస్టాండ్ కూడలిలో నున్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పలువురు మాట్లాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆవుల మరియాదాస్, దీకొండ గంగాధరరావు, మండల అధ్యక్షులు ఆలూరి కోటయ్య, జడ్పిటిసి అధ్యక్షురాలు గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ, గుజ్జా బాబు, అరవా వెంకట రామారావు, ఇంటి పూర్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికి ఏ ఆపద కలిగినా సాయం చేసేందుకు మా సంస్థ ముందుంటుంది...!

### - కృష్ణార్జున ఫౌండేషన్ - అగ్ని బాధితులకు నిత్యావసర సరుకుల వితరణ



కూనవరం, మార్చి 12, ప్రభాతవార్త

ఎవరికి ఏ ఆపద కలిగిన సహాయ సహకారాలు అందించడంలో కృష్ణార్జున ఫౌండేషన్ ముందుంటుందని ఆ ఫౌండేషన్ పేర్కొంది. కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్ని బాధి తులకు నిత్యవసర సరుకులను వితరణగా అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్ పురం మండలం, రామవరం పాడు గ్రామంలో ఇటీవల సోలం నరసింహారావు ఇల్లు విద్యుత్గాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. సర్వం బుగ్గిపాలయ్యింది. వారి కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న "కృష్ణార్జున ఫౌండేషన్" అధ్యక్షుడు కాకు నూరు కృష్ణార్జున రావు బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. బియ్యం, కూర గాయలు, నూనె డబ్బా, సబ్బులు, బకెట్, చాప, కుర్చీ మొదలైనవి అందజేశారు. ఈ సందర్భంగా కాకునూరు కృష్ణార్జునరావు మాట్లాడారు. ఎవరికి ఎప్పుడు ఏ ఆపద కలిగిన బాధితులకు మా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో నోముల రామారావు, నోముల శ్రీనివాసరావు, బాగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారమ్ పాండ్ లక్ష్యం పూర్తి కాకపోతే కఠినచర్యలు.. ఏ.పి.ఓ రెడ్డిబాబు



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

మార్చి నెలాఖరు నాటికీ పారమ్ పండ్స్ లక్ష్యం పూర్తి కాకపోతే కమీషనర్ ఆదేశాలు ప్రకారం కఠిన చర్యలు తీసుకోపవడం జరుగుతుందని ఉపాధి హామీ ఏ.పి.ఓ రెడ్డిబాబు ఫీల్డ్, టెక్నీకల్. అసిస్టెంట్స్ కు సూచించారు. బుదవారం ఉపాధిహామీ కార్యాలయంలో నెలాఖరు ప్రగతిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా రెడ్డిబాబు మాట్లాడుతూ పారమ్ పండ్స్ పూర్తి కాకపొతే మెమో, షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సోంపిట్స్ కూడా ఎస్టిమేట్స్ వేసి 50 శాతం పనులు ప్రారంబించాలని అన్నారు. ఉద్యానవన సాగు రైతులను గుర్తించి వారి వివరాలను అందించాలన్నారు. 100 రోజులు పని, కనీస వేతనం పనిని కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ.పి.ఓ రెడ్డిబాబు, ఇ.సి.డి. రాజబాబు, టి.ఏ లు బి. రామలక్ష్మి, వై. రామశ్రీను, ఎస్.తులసి తేజస్వని, కె. లోవకుమారి, యు. దుర్గా శ్రీను, జి. రాజబాబు, కె. వీర వరలక్ష్మి, కె. రామలక్ష్మి, 20 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణంలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

దేశంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగంలో ప్రాజెక్టుల ప్రాధమిక నివేదిక తయారు చేయడానికి డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని రోడ్ రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ రహదారులు, వంతెనలను పర్వత ప్రాంతాలు, దట్టమైన అడవుల నుంచి నిర్మించే సమయంలో క్షేత్రస్థాయిలో సర్వేలను నిర్వహించడం కష్టసాధ్యమని ఈ కారణంగా సర్వేకు డ్రోన్‌లను ఉపయోగించడం జరుగుతోందని వెల్లడించారు. అలాగే నిర్మాణం లో ఉన్న ప్రాజెక్టులను ఏరియల్ సర్వేల ద్వారా పర్యవేక్షించడానికి డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగ పడుతోందని తెలిపారు. డిపిఆర్ మొదలు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు వివిధ స్థాయిలలో సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు అవసరమనిమౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యతతో ఉన్న సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు లభించడం కొరతగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ఇంజ నీరింగ్ సర్వీసులలోకి ప్రవేశించి నైపుణ్యాలను చాటాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను మౌలిక సధుపాయాల రంగంలో పెట్టుబడిగా పెడుతున్నాయని అయితే అందుకు తగిన విధంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకుని అవకాశాలను అందుకోవాలన్నారు. గీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ డి.ముఖుంద గీతం పూర్వవిద్యార్థిర్థులను సన్మానించారు.


ఆర్.సి.నెం.24/2025/పరిపాలనాధికారి తే.11.03.2025

మండల ప్రజా పరిషత్, నక్కపల్లి

నిరుపయోగమైన చేతి పంపుల చేతి పంపుల పాత విడి భాగములు

**బహిరంగ వేలం ప్రకటన**

మండల ప్రజా పరిషత్ నక్కపల్లి ఆధీనములోని చేతి పంపుల నిర్వహణలో భాగంగా చేతిపంపుల రిపేర్ల అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయమునకు తరలించబడిన నిరుపయోగమైన దిగువ పాత చేతి పంపుల విడి భాగంలను తేది 17.03.2025 (సోమ వారం) నాటి మధ్యాహ్నం 3.00 గంటలకు మండల ప్రజా పరిషత్, నక్కపల్లి నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

2. బోరు పైపులు 2. బోరు ఊసలు 3.సిలందరూ బాడీలు 4.వాటర్ చాంబర్‌లు 5.హెడ్ అసెంబ్లీలు 6.హేండిల్‌లు 7.టెలిస్కోపిక్ స్టాండ్‌లు మొత్తం సుమారుగా 5 టన్నులు

దిగువ షరతులు మరియు అంశములకు లోబడి నిరుపయోగమైన చేతి పంపుల చేతి పంపుల పాత విడి భాగములు బహిరంగ వేలమునకు హాజరు కావలసినది

1. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్, నక్కపల్లి వారి పేరున స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నక్కపల్లిపై పొందిన రూ.20,000.00 (అక్షరములా ఇరువది వేల రూపాయాలు మాత్రమే) విలువగల బ్యాంకు డ్రాఫ్ట్ ధరావత్తు నిమిత్తం చెల్లించ వలసినది 2.గుత్తేదారుడు హాలు లోనికి ప్రవేశించు ముందు ప్రవేశ రుసుము రూ.200/-చెల్లించ వలయును తిరిగి వాపసు ఇవ్వబడదు. 3. వేలంపాటను ఏకారణము చేతనైయినన్నూ రద్దు చేయు అధికారము ఈ దిగువ సంతకం దారునకు కలదు. 4. ప్రవేశ సమయములో ప్రవేశ రుసుము, ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్, మరియు వ్యక్తిగత ఆదార్ కార్డు జమి చేయవలసినది

మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, నక్కపల్లి



ఆర్.సి.నెం.15/2025/పరిపాలనాధికారి తే.11.03.2025

మండల ప్రజా పరిషత్, నక్కపల్లి

**నక్కపల్లి వారపు సంత వేలం ప్రకటన**

విశాఖపట్నం జిల్లా నక్కపల్లి మండలం నక్కపల్లి గ్రామమునకు చెందిన నక్కపల్లి మండల ప్రజా పరిషత్ ఆధీనములోగల నక్కపల్లి గ్రామ వారపు సంత యందు 2025-26 సంవత్సరమునకు ఆశీళ్లు వసూలు చేసుకునే హక్కును తే. 17.03.2025 సోమవారం మధ్యాహ్నం 2.00 గం.లకు మండల పరిషత్ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహింపబడును. సదరు వేలము నందు పాల్గొనదలచిన వారు వేలము సమయమునకు ముందుగా నియమిత అధికారికి దిగువ పత్రములు అందజేయవలెను. 1) మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నక్కపల్లి వారి పేరున ఏదయినా జాతీయ బ్యాంకుపై పొందిన రూ.1,00,000/- (అక్షరముల లక్ష రూపాయలు) విలువగల "బ్యాంకు డ్రాఫ్టు" మాత్రమే ధరావత్తు నిమిత్తం చెల్లించవలెను. 2) తహశీల్దార్ అధికారి హెూదాకు తక్కువగాని అధికారి నుండి తే. 01.01.2025 దీన మరియు పిదప పొందిన రూ.3,00,000/-లు (అక్షరములా మూడు లక్షల రూపాయలు) తక్కువకాని మోతుబరి ధృవపత్రము ఒరిజనలు దాఖలు చేయవలెను. 3) సదరు వేలంపాటను ఏకారణము చేతనైయినన్నూ రద్దు చేయు అధికారము ఈ దిగువ సంతకం దారునకు కలదు. 4) వేలం పాటలో పాల్గన్ను గుత్తదారులు పాల్గొను వారు ఈ దిగువ సంతకందారునికి లిఖిత పూర్వకముగా ముందుగా దరఖాస్తు చేసుకొని వేలం పాటలో పాల్గొనవలయును మరియు వేలం పాటలో పాల్గొను గుత్త దారునకు ఒక్కరికి మాత్రమె హాలులోనికి ప్రవేశము కల్పించబడును. గుత్తదారుల యొక్క మద్దతు దారులేవారు వేలం పాత నిర్వహించు హాలులోనికి ప్రవేశించుటకు అవకాశము లేదు. 5) గుత్తదారుడు హాలులోనికి ప్రవేశించు ముందు ప్రవేశ రుసుము రూ. 200/- చెల్లించవలయును (తిరిగి వాపసు ఇవ్వబడదు)

పరిషత్ అభివృద్ధి అధికారి
మండల ప్రజా పరిషత్, నక్కపల్లి



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట,
విశాఖపట్నం జిల్లా - 530002, ఫోన్: 0891-2500458

**స్వాధీనతా ప్రకటన సెక్షన్ 13(4) ప్రకారం**

(Rule 8(1)) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): యూనిట్ : మెస్సర్స్ సిరి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైయిటర్ : శ్రీ అడబాల శ్రీనివాసరావు,** తండ్రి: ఎ. వెంకట సత్యనారాయణ, ఎస్.నెం.166, ఎన్‌హెచ్‌ర్, లంకెలపాలెం, పరవాడ, విశాఖపట్నం జిల్లా - 530046. **శ్రీ అడబాల శ్రీనివాసరావు,** తండ్రి: ఎ. వెంకట సత్యనారాయణ, ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, సాయి భాస్కర్ హోమ్స్, వుడా లే అవుట్, డి.నెం.25-1-20/20, జగ్గు జంక్షన్ దగ్గర, పెదగంట్యాడ, ప్లాట్ నెం.హెచ్ఐజి-22, 23, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530044. **శ్రీమతి అడబాల పార్వతీ దేవి,** భర్త: అడబాల శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, సాయి భాస్కర్ హోమ్స్, వుడా లే అవుట్, డి.నెం.25-1-20/20, జగ్గు జంక్షన్ దగ్గర, పెదగంట్యాడ, ప్లాట్ నెం.హెచ్ఐజి-22, 23, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530044 మరియు **వ్యక్తిగత హామీదారు: శ్రీ అడబాల శ్రీనివాసరావు,** తండ్రి: ఎ. వెంకట సత్యనారాయణ, ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, సాయి భాస్కర్ హోమ్స్, వుడా లే అవుట్, డి.నెం.25-1-20/20, జగ్గు జంక్షన్ దగ్గర, పెదగంట్యాడ, ఫ్లాట్ నెం.హెచ్ఐజి-22, 23, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530044. వారు **తేది.09.05.2024** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.38,26,895/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది: 10.05.2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.09-05-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.10-03-2025న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.09.05.2024** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.38,26,895/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.10.05.2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముపై శ్రద్ధ వహించవలెను.

**మునుపటి SARFAESI 13(4) నోటీసు ఉపసంహరించుకోబడినది.**

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధిలో, పెదగంట్యాడ గ్రామం & ఎస్ఆర్ఓ, పెదగంట్యాడ వుడా లే అవుట్ వద్ద అసెస్మెంట్ నెం.1088175847, డి.నెం.25-1-20/20, ఎస్.నెం.20 లోని 964 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల "సాయి భాస్కర్ హోమ్స్" మొదటి అంతస్తు నందు 940 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.201 రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2266/2015, తేది.07.10.2015 ప్రకారం శ్రీ అడబాల శ్రీనివాసరావు, తండ్రి : ఎ. వెంకట సత్యనారాయణ గారికి చెందినది. **ఆస్తికి హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం. హెచ్ఐజి-24. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఫ్లాట్ నెం.203, **పడమర :** కామన్ కారిడార్ & ఫ్లాట్ నెం.202, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై

తేది : 10-03-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# వైభవ్ జ్యూయలర్స్ సాలూరులో గొప్ప ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త:

కోస్తా ఆంధ్రా, తెలంగాణాలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొన్న వైభవ్ జ్యువెలర్స్ ఇప్పుడు సాలూరులో అడుగు పెట్టింది. బుధవారం అత్యంత ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, అనంతపురము, అమలాపురము, యలమంచిలి, పలాస, దిల్సుక్‌నగర్, ఎ.ఎస్.రావ్ నగర్ మంచిర్యాలలో 19 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది. ఉత్తమ నాణ్యత, అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, రత్నాలు, వెండి ఆభరణములు, పూజా వస్తువులతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే. నేడు, 12 మార్చి 2025 మెయిన్ రోడ్, సాలూరులో వైభవ్ జ్యూయలర్ తన 20వ షోరూమ్ను బుధవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి, సాలూరు మాజీ శాసనసభ్యులు ఆర్.పి. భంజ్ దేవ్ షోరూమ్ను ప్రారంభించారు. వైభవ్ సంస్థల సి.ఎమ్.డి భారత మల్లిక రత్న కుమారి గ్రంధి, సి.ఓ.ఓ. గొంట్ల రాఘవ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులు మాట్లాడుతూ వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి, అద్భుతమైన పనితనంగల బంగారు ఆభరణాలను ఇప్పుడు సాలూరు చుట్టు ప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, జె. రఘునాథ్ మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత షాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్, సాధారణ వెండి వస్తువులు మరియు వెండి వివాహ ఆభరణములు అందించాలనే ఉద్దేశ్యంతో నేడు తమ వైభవ్ జ్యూయలర్ 20వ షోరూమ్ను సాలూరులో ప్రారంభించుచున్నామని తెలియజేశారు. ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణములపై తరుగు ( వీఏ ) 6.9 శాతం నుండి మరియు సాధారణ వెండి వస్తువుల %0% వర్లీపై తయారీ ఛార్జీలు లేకుండా మార్చి 12 నుండి మార్చి 30 వరకు ప్రతీ రూ. 9999లు కొనుగోలుపై ఒక కూపన్ పొంది, డ్రాలో 1 హెూండా ఎక్టివా 110సిసి స్కూటరు 1 లక్కీ విజేత గెలుచుకొనే అవకాశం తమ సాలూరు షోరూమ్లో అందిస్తున్నామని, వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సంధర్భంగా జరిగిన "మన సాలూరు గురించి తెలుసుకుందాం కాంటెస్ట్" డ్రాలో గెలుపొందిన 7 మంది విజేతలకి (ఒక్కొక్కరికి 1 గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్) లను అందజేస్తారు.

# పెందుర్తిలో పాముల కలకలం

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

పెందుర్తి పులగానిపాలెం నేతాజీ నగర్‌లో అపార్ట్మెంట్ లోని ఒక ఫ్లాట్లో కుప్పలు తెప్పలుగా పాములు కలకలం రేపాయి. బెడ్ రూమ్ ఏసీలోంచి ఏవో వింత శబ్దాలు వినిపించాయి. అయినా పట్టించుకోకుండా ఏసీ వేసేసరికి ఆ స్విట్ నుంచి పాములు వేలాడుతూ కనిపించాయి. ఒకటి కాదు రెండు కాదు కుప్పలు తెప్పులుగా కనిపించడంతో భయంతో ఏసీని ఆపేశారు. దీంతో మళ్లీ పాములు లోపలకి వెళ్లిపోయాయి. దీంట్లో ఇంట్లో వారంతా పరుగులు పెట్టారు. వెంటనే స్నేక్ కేచర్ కిరణ్‌కు సమాచారం అందించడంతో ఆయన వచ్చి ఏసీ ఇండోర్ యూనిట్ నుంచి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఆరు పాములను బయటకు తీశాడు. చెట్లలో నివసించే ఈ పాములను బ్రాంజ్ బ్యాక్ పాములు అంటారని స్నేక్ కిరణ్ చెప్పుకొచ్చాడ. ఇవి విషపూరితం కావని చెబుతున్నాడు. బావగారు ఏసీ అవుట్ డోర్ యూనిట్ నుంచి పైపు గుండా ఇండోర్ యూనిట్లోకి వచ్చి ఉంటుందని అంటున్నారు కిరణ్. చల్లదనానికి లేదా.. ఏసీలో చేరిన కొన్ని రకాల పురుగులు ఆహారంగా తీసుకునెందుకు అవి వచ్చి ఉంటాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల ప్రక్రియను మెరుగుపరిచేందుకు

# సూచనలు ఇవ్వండి

## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త:

ఈఆర్వో, డీఈవో, సీఈవో స్థాయిలో పరిష్కారంకాని ఏవైనా సమస్యలపై భారత ఎన్నికల సంఘానికి నేరుగా సూచనలు ఇవ్వొచ్చని, ఈ మేరకు జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలకు ఆహ్వానం తెలుపుతూ ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు సూచనలను అందజేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పరం అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో చర్చించేందుకు కూడా యోచిస్తోందని వెల్లడించారు. వివిధ స్థాయిల్లో పెండింగ్ సమస్యలనూ తమ దృష్టికి తీసుకురావాలని కోరినట్లు గుర్తు చేశారు. రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సంభాషణలు నిర్వహించాలని, అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలకు లోబడి కచ్చితంగా పరిష్కరించాలని, మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యలపై ఎన్నికల సంఘానికి నివేదికను సమర్పించాలని గత వారం జరిగిన ఈసీఐ సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలు, డీఈవోలు, ఈఆర్వోలను ఆదేశించినట్లు కలెక్టర్ వివరించారు. ఈఐసీ కల్పించిన ఈ అవకాశాన్ని ముందస్తుగా ఉపయోగించుకోవాలని రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా కోరిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో దోహదపడే వివిధ చట్టాల భాగస్వామ్యాన్ని, ఆవశ్యకతలను కూడా రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రస్తావించినట్లు వివరించారు.

# పేదల గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం వివరాలు తెలిపేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో 24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారులకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులు యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ పత్రికా సమావేశంలో హౌసింగ్ పి.డి సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు.

## పద్మనాభంలో వైభవంగా అనంతుని తెప్పోత్సవం

పద్మనాభం, మార్చి 12, ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న అనంతునిని కళ్యాణోత్సవాలలో బాగంగా బుధవారం ఆలయ ఈ.ఒ.నానాజీబాబు,ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో కన్నయ్య కోనేరులో అనంతపద్మనాభస్వామి తెప్పోత్సవంను వైభవంగా నిర్వహించారు.వేలాది మంది భక్తలు తరలివచ్చారు.ముందుగా శ్రీదేవి, భూదేవి సమేతడైన అనంతునికి కుంతీమాధవస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసారు. అక్కడ సిద్దం చేసిన గరుడు వాహనంపై అమ్మవార్లు, స్వామివారిని వేంచేయించి పోలీసు స్టేషను మీదుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నయ్య కోనేరు వద్దకు తీసుకొచ్చి అర్చకులు పూజలు చేసారు.అనంతరం పూలమాలలు, మామిడి తోరణాలు, విద్యుత్ కాంతులతో కోనేరులో సిద్ధంగా ఉన్న తెప్పపై వేంచేయించారు.తెప్పలో ఎంపీపీ రాంబాబు,భీమిలి ఇనచార్జి చిన్నశ్రీను, ఎమ్మెల్యే గంటా కుమారుడు రవితేజ పూజలు చేసారు. అనంతరం కోనేరులో విహరించిన స్వామివారిని భక్తులు కన్నులారా వీక్షించి తరించారు. కోనేరు గట్టు భక్తులతో కళకళలాడింది.

## అందులకు స్మార్ట్ విజన్ కళ్లద్దాల పంపిణీ

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెరుకుపల్లి కుటుంబం విజన్ ఎయిడ్ ఇండియా సహకారంతో రమణి శివప్రసాద్ జ్ఞాపకార్థం గా అందులకు స్మార్ట్ విజన్ కళ్లద్దాలను బుధవారం పంపిణీ చేశారు. మధురవాడ మోడల్ స్కూల్ ఫర్ బ్లైండ్ లో పనిచేస్తున్న పూర్తి అందత్వం కలిగిన ఉపాధ్యాయులకు ముందుగా వీటిని పంపిణీ చేశారు. ఈ స్మార్ట్ విజన్ కళ్లద్దాలు ధరిస్తే వారి పరిసరాల్లో ఉన్న వస్తువులను గుర్తించి మొబైల్ యాప్ ద్వారా సదరు వ్యక్తులకు తెలియజేస్తుంది. అలాగే కళ్లద్దాలలో ఉన్న రీడింగ్ మోడ్ ద్వారా కళ్ళ ముందు ఉన్న ఏ భాషలోని అక్షరాలనైనా చదివి వాయిస్ ద్వారా చదివి వినిపిస్తుంది. అంతేకాకుండా ఈ కళ్లద్దాలు అందులకు ఎదురుగా ఉన్న వస్తువులను, అడ్డు వచ్చిన వాటిని గుర్తించి తెలియపరుస్తుంది.




# లైట్ హౌస్‌ను..

7వ పేజీ తరువాయి....

సినిమాలను చిత్రీకరించారు. దీంతో ఈ లైట్ హౌస్ కు సినిమా లైట్ హౌస్ అని కూడా పేరు వచ్చింది. అయితే ఈ లైట్ హౌస్ ను కూల్చేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై విశాఖవాసులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ బీచ్ రోడ్డులోని సబ్ మెరైన్ మ్యూజియం సమీపంలో ఈస్ట్ పాయింట్ లైట్ హౌస్ ఉంది. దీనిని 1950వ ప్రాంతంలో విశాఖ పోర్టుకు నౌకల రాకపోకల కోసం దీనిని నిర్మించారు. అప్పట్లో దీని నిర్వహణ బాధ్యతలు పోర్టే చూసేది. విశాఖలో మొత్తం 5 లైట్ హౌస్‌లు ఉంటే నగరంలో ఉన్న లైట్ హౌస్ ఇది ఒక్కటే. ఈ లైట్ హౌస్‌కు ఒక ప్రత్యేకత కూడా ఉంది. సాధారణంగా లైట్ హౌస్ లో తెల్లని లైట్ వెలుగుతుంది. ఇందులో ఎరుపు రంగు లైట్ కూడా వెలగడం గమనార్హం. . ఇది సముద్ర తీరంలో రాళ్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాన్ని సూచిస్తూ నౌకలకు దిశ నిర్దేశం చేస్తుంది. అయితే చాలా కాలంగా ఈ లైట్ హౌస్ పనిచేయడం లేదు. దీనికి సరైన నిర్వహణ కూడా లేకపోవడంతో రోజురోజుకూ దీనావస్థకు చేరుకుంటుంది. ఈ లైట్ హౌస్ నిర్వహణా బాధ్యతను విశాఖ పోర్టు ట్రస్ట్ చూసుకుంటూ వచ్చింది. కొంత కాలంగా పోర్టు యాజమాన్యం ఈ నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకుంది. అప్పటినుంచి దీని ఆలనా పాలనా చూసేవారే లేరు. ఈ లైట్ హౌస్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని పోర్టు యాజమాన్యం లీజుకు ఇచ్చింది. అయితే ఉన్నట్టుండి ఈ లైట్ హౌస్ ను కూల్చేస్తున్నారంటూ ప్రచారం మొదలైంది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ లైట్ హౌస్ ను సందర్శించి, దీనికి మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించినట్టు తెలుస్తోంది. కాగా ఈ లైట్ హౌస్ దగ్గరికి వెళ్లడానికి వీలు లేకుండా చుట్టూ కంచె వేశారు. అయితే దీనిపై పోర్టు అధికారులు మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఈ లైట్ హౌస్ కు మరమ్మతులు చేశారని, ఇప్పుడు కూడా దానికి మరమత్తులు చేసి, చారిత్రక కట్టడంగా దాన్ని కొనసాగించాలన్న ఆలోచన లేకపోలేదని చెప్తున్నారు. లైట్ హౌస్ ను కూల్చేస్తున్నారు అంటూ జరుగుతున్న ప్రచారానికి అడ్డుకట్ట వేయాలంటే జిల్లా అధికారులు దీని మీద స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా శ్రీరాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం..

ఎలమంచిలి, మార్చి 12, ప్రభాతవార్త

పట్టణంలోని మెయిన్ రోడ్ అంబేద్కర్ కూడలి వద్ద నూతన రామాలయం నిర్మాణం పూర్తయిన సందర్భంగా రామాలయంలోని సీతారాములు ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఇక్కడ రామాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో కీర్తిశేషులు ఆడారి తులసిరావు ఆ ప్రాంత వాసులకు ఇక్కడ రామాలయం తానే నిర్మిస్తానంటూ మాట ఇచ్చారు తండ్రి ఇచ్చిన మాట ప్రకారం కుమారుడు విశాఖ డైయిరి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ తండ్రి ఆశయాలు నెరవేర్చే దిశగా రామాలయ నిర్మాణం పూర్తి చేశారు. బుధవారం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అనగా బుధవారం వినాయకుని హెూమంతో ఈ పూజా కార్యక్రమాలు వినాయకుని ఆధారి ఆనంద్ కుమార్ దంపతులు, పిల్ల రమాకుమారి దంపతులు, ఈనెల 14వ తారీఖున సీతారాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తారని తెలియజేశారు. బుధవారం సాయంత్రం పట్టణములోని సీతారాముల విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భారీగా భక్తులు పాల్గొన్నారు.

## అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ..



అనకాపల్లి, మార్చి 12, ప్రభాత వార్త

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్ పార్టీ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టింది. మాజీ ఉప ముఖ్యమంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు ఆధ్యర్యంలో పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి సత్యవతి,మాజీ యలమంచిలి శాసనసభ్యులు ఉప్పలపాటి వెంకటరమణ మూర్తి రాజు, చోడవరం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, మాజీ నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్, మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు, మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త ఈర్లె అనురాధ, గవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, మాజీ పార్లమెంట్ పరిశీలకులు శరగడం చిన్న అప్పలనాయుడు తదితరులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి నేడు ఒక్క హామీ ను కూడా నెరవేర్చ లేదని అన్నారు. జగన్ సీ.ఎం గా ఉన్న సమయంలో నాడు నేడు ద్వారా విద్యా వ్యవస్థ ను సమూల మార్పులు చేశారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బైజూస్, ట్యాబ్ లు అందించారని అన్నారు డాక్టర్ కావాలన్న విద్యార్థులకు ఫిజు రీయింబర్స్మెంట్ ఇచ్చేవారని, నేడు కూటమి అంతకంటే ఎక్కువ చేస్తామని చెప్పిందని అన్నారు. నేటి వరకు ఇచ్చిన 700 కోట్లని, కానీ కావాల్సింది 4వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో కూడా తక్కవ కేటాయించారని అన్నారు. విద్యార్థులు చదువులు మానుకునే పరిస్థితి నెలకొందని, జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో నేడు కలెక్టర్ వద్ద ఆందోళన చేసి కలెక్టర్ కి వినతిపత్రం అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**

**REDEMPTION NOTICE**

టు:

1. M/s ఐ ఫ్యూచర్ గ్లోబిస్టిక్ లిమిటెడ్, డి.నెం. 39-22-18/5, 1వ అంతస్తు, కళింగ నగర్, ఉడా ఈస్ట్ పార్కు ప్రక్కన, విశాఖపట్నం, విశాఖపట్నం-530007.
2. శ్రీమతి ఆషా నారపరెడ్డి (డైరెక్టర్), భర్త: అజిత్ నారాపరెడ్డి, ఫ్లాట్ నెం. 502, వైష్ణో వికాస్ అపార్ట్‌మెంట్, శివశక్తినగర్, మధురవాడ, విశాఖపట్నం -530041.
3. శ్రీమతి బాసంతి లక్ష్మీ నారపరెడ్డి (డైరెక్టర్), తండ్రి: ఎస్. రామకృష్ణ, హెచ్.నెం. 8-3-17, ఫ్లాట్ నెం. 15, ప్యాలెస్ లేఅవుట్, పెద్దవాల్తేరు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530017.
4. శ్రీ సోమ శేఖర్ టిట్టి (డైరెక్టర్), తండ్రి: హేమ చంద్రరావు, హెచ్.నెం. 4 53 1 2, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530017.
5. శ్రీ అజిత్ మధుసూదన్ నారపరెడ్డి (డైరెక్టర్), తండ్రి: ఎస్. రామకృష్ణ, డి.నెం. 8-3-17, ప్యాలెస్ లేఅవుట్, పెద్దవాల్తేరు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530017.
6. శ్రీమతి భగవతుల రమణి ప్రశాంతి (డైరెక్టర్), తండ్రి: బివిఎస్. మూర్తి, 39-9-10/2, 1వ అంతస్తు, తెన్నేటి నగర్, మురళీనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530007. డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, శాంతిపురం బ్రాంచ్ (4488), యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ 1) M/s ఐ ఫ్యూచర్ గ్లోబిస్టిక్ లిమిటెడ్, 2) శ్రీమతి ఆషా నారపరెడ్డి, 3) శ్రీమతి బాసంతి లక్ష్మీ నారపరెడ్డి, 4) శ్రీ సోమ శేఖర్ టిట్టి, 5) శ్రీ అజిత్ మధుసూదన్ నారపరెడ్డి, 6) శ్రీమతి భగవతుల రమణి ప్రశాంతి, తనఖాదారులు మరియు హామీదారులను బకాయి రూ.45,57,775/- (అక్షరాల నలభై ఐదు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది 13.08.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 19-10-2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంచనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీషు) వార్తాపత్రికలలో తేది.22-10-2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు బకాయి రూ.45,57,775/- (అక్షరాల నలభై ఐదు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు [illegible]

[illegible]

**సెక్యూర్డ్ ఆస్తి వివరములు**

[illegible]

తేది: 10-03-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## పారిశుధ్యం పాటిద్దాం స్వచ్ఛ సమాజం ఏర్పాటుచేద్దాం

పార్వతీపురం, మార్చి 12 ప్రభాతవార్త




పారిశుధ్యాన్ని పాటించి స్వచ్ఛ సమాజాన్ని ఏర్పాటు చేద్దామని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ సి ఎం వరకు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ స్వచ్ఛ సుందర పార్వతీపురం, పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం దుష్ప్రభావాల నినాదాలతో సాగింది. ఆర్ సి ఎం వద్ద జరిగిన సభా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్యం అత్యావస్యమన్నారు. పారిశుధ్యతతో ఆరోగ్యం ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. మంచి సమాజానికి పారిశుధ్యం తప్పనిసరని తద్వారా మంచి ఆరోగ్యం రావడం కాకుండా ఉత్పాదక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. సమాజం ససంపన్నం అవుతుందని ఆయన చెప్పారు. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేశంలోనే పార్వతీపురం మన్యం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలపాలని ఆయన కోరారు. పారిశుద్ధ లోపంతో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అవగాహన లేకపోవడం కూడా ప్రధాన కారణంగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో పలుచోట్ల ప్రబలుతున్న వ్యాధులకు పారిశుధ్య లోపం ఉందని గుర్తించడం జరిగిందని, క వాటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల జీవనశైల్లో మార్పులు అవసరమని ఆయన స్పష్టం చేశారు. బాగా కాచి చల్లార్చిన నీటిని తాగడం అలవాటు చేసుకోవాలని అన్నారు. వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం వలన అనేక రుగ్మతలు నుండి దూరంగా ఉండవచ్చని ఆయన చెప్పారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం జిల్లాగా తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటు చేసుకోవడం పర్యావరణానికి మంచిదని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వలన జీవరాశుల మనుగడకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని ఆయన అన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ స్వచ్ఛ సమాజం సమాచారం ప్రతి ఒక్కరికీ చేరాలన్నారు. పార్వతీపురం, సాలూరు లలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ లు మంజూరు అయ్యాయని అన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున రావు మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పారిశుద్ధంపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని ఆయన కోరారు. సంతలు వంటి ఎక్కువ మంది గుమిగూడే ప్రదేశాలలో సామాజిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సుందర పార్వతీపురం ప్రతిజ్ఞ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చంద్రన్న స్వయం ఉపాధికి బీసీ కార్పొరేషన్‌కి దరఖాస్తు చేసుకోండి

లక్కవరపుకోట, మార్చి 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందు ప్రవేశ పెట్టిన చంద్రన్న ఉపాధి పథకానికి ఆన్‌లైన్ ద్వారా గాని దగ్గరలోని గ్రామ సచివాలయం కానీ దరఖాస్తులు చేసుకోవచ్చు అని ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు బుధవారం ఎల్ కోటలో విలేకర్లతో మాట్లాడుతూ వివిధ రంగాల్లో నిరుద్యోగులకు బి సి కార్పొరేషన్ వివిధ యూనిట్ల స్థాపనకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని ఈ 10 వ తేదీ నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చని మార్చి 22వ తేదీ ఆఖరు రోజుగా ఎంపీడీఓ పేర్కొన్నారు ఎల్ కోట ఏపీజీవి బ్యాంక్ ఎల్ కోట అరవై యూనిట్లు ఎస్బిఐ ఎల్ కోట 30 యూనిట్లు యూనియన్ బ్యాంక్ జేడీపేట 25 యూనిట్లకు లబ్దిదార్లకి 50 శాతం సబ్సిడీతో కలిగిన రుణాలు ప్రభుత్వం అనుమతితో అందిస్తుందని ఎంపీడీవో ఎస్ అప్పారావు చెప్పారు అలాగే లబ్ధిదారులు తీసుకున్నటువంటి రుణం క్రమ పద్ధతిలో కట్టినట్టు ఉంటే సబ్సిడీ పూర్తిగా వర్తిస్తుందని దాన్ని బ్యాక్ అండ్ సబ్సిడీ అవుతాదని ఎంపీడీఓ అన్నారు లబ్ధిదారుడికి కంపల్సరీ యూనిట్ ఉండాలని బ్యాంక్ అనుమతితో రుణాలు మంజూరవుతాయన్నారు

## అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్లోబల్ విద్యార్థులు



గుర్ల మార్చి 12 ప్రభాతవార్త

అంతర్జాతీయ ఒలింపియాడ్ గణితం(న్యూఢిల్లీ )పరీక్షా ఫలితాల్లో గుజ్జంగివలస గ్లోబల్ పాఠశాల ఆంగ్ల మాధ్యమకు చెందిన విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచారని అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి2 ఎమ్. శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక గ్లోబల్ పాఠశాలలో విద్యార్థులకు గెలుపొందిన పథకాలు,ప్రశంస పత్రాలును కరస్పాండెంట్ రెడ్డి మురళీధర్ రావు ఎమ్ఇఓ చేతులు మీదుగా అందజేశారు. ఒలంపియాడ్ గణితంలో 24 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.వీటిలో11 బంగారం, వెండి8, కాస్యం5 పథకాలు సాధించారు. అలాగే అబాకస్ గణితంలో ఒకటి నుండి ఐదో తరగతి వరకు విద్యార్థులు బంగారు ఐదు, వెండి ఐదు పథకాలు సాధించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ శ్రీనివాస మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మంచి నడవడికతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు.విద్యార్థులంతా ఇప్పటినుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు.దీంతో రానున్న రోజుల్లో ప్రతి పోటీ పరీక్షలు సులువుగా రాయగలరని తెలిపారు.అంతేకాకుండా పోటీ పరీక్షల్లో పాల్గొనడం వలన తమ ప్రతిభను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.చదువులో రాణించాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అప్పుడే మంచి విద్య అభ్యసించి వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు శాస్త్ర వేత్తగా.. ..ఆలోచించాలి

గరుగుబిల్లి, మార్చి 12 ప్రభాతవార్త :



మండలంలోని దళాయివలస గ్రామంలో మెంటర్స్, ఫార్మర్ సైంటిస్ట్‌లు శిక్షణ కార్యక్రమం జట్టు వ్యవస్థాపకులు డా.డి.పారినాయుడు అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా షణ్ముఖ రాజు మాట్లాడుతూ వ్యవసాయం అనే పదం లో సాయం ఇమిడి ఉందని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు సంయుక్తం గా రైతులకు సాయం చేయవలసి అవసరం ఉందని,మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆదునిక వ్యవసాయ పద్ధతులు జోడించి , మేలు రకాల విత్తనాలు వేసేట్టల్లు, అదిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించడం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పంటలు పండించడం,నిరంతర శ్రమతో నిరంతర పంటలు పండించడం,నిరంతర ఆదాయం పొందే విధంగా రైతులను శాస్త్రవేత్తలగా ఆలోచించి పంటలు పండించే విధంగా కార్యక్రమాలు చేసేట్లు కార్య కర్తలు అందుబాటులో ఉండి ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా ప్రయత్నం చేయాలని, ప్రభుత్వాలు కూడా ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, అందరూ కూడా రైతులు యొక్క ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరగడానికి అవకాశం వున్న అన్ని కార్యక్రమాలు నిర్వహించేలా చేయవలసిన అవసరం ఉందని, ప్రకృతికి, సకల జీవరాసులుకు హాని కలిగించే ఏ విధమైన కార్యక్రమాలు నిర్వహించరాదని, రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడుకుంటూ పోతే,మరో అరవై ఏళ్ల తరువాత ఈ భూమి పై పచ్చని గడ్డి కూడా పుట్టదని, బూమి చౌడు బారిపోతుందని, సకల జీవరాసులు కూడా జీవించడం కష్టతరంగా వుంటుందని, ఇప్పటి నుంచి ప్రకృతి వ్యవసాయం చేయడమే ఏకైక మార్గమని, ప్రపంచ దేశాలు కూడా మన రాష్ట్రం లో రైతులు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు దిగుబడులు పరిశీలించడం జరుగుతుందని, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఆదర్శవంతంగా వుండాలని చూచించడం జరిగినది, మెంటార్స్, ఫార్మర్ సైంటిస్ట్‌లు పంటల సరళి విధానం, రైతుల విజయ గాథలు ఏ విధంగా సేకరించాలి చూచిన్చడం,వివిధ రకాల పంటలు నమూనాలు వేయడం, కార్య కర్తలు,రైతులతో వేపించినచో అనుకున్న లక్ష్యయ సాధన సాధించడం జరుగుతుందన్నారు. జట్టు వ్యవస్థాపకులు మరియు.. ..సిలబస్ డెవలప్మెంట్ సీనియర్.. ..కన్సల్టెంట్ డా.డి.పారి నాయుడు.. మాట్లాడుతూ పాఠశాలలో మరియు రైతులు యొక్క క్షేత్రాలలో క విత్తన గుళికలు , విత్తనాలను బీజామృతమ్ తో విత్తన శుద్ధి చేసి, ఒండ్రు మట్టి, ఘన జీవామృతం, బూడిద తో , సరిపడినంత ఆవు మూత్రం మిశ్రమం చేసి ఒక బస్తాలో ఐదు పొరలు వచ్చే వరకు జల్లించాలని, ఇలా తయారైన విత్తన గుళికలు వేసవిలో పొలంలో వేసినచో తొలకరి జల్లులు పడిన వెంటనే వంద శాతం మొలకలు వస్తాయని, పంటలు ఏపుగా పెరిగి, పురుగులు తెగుళ్ల తట్టుకునే శక్తి కలిగి ఉంటాయని, బహుళ ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, డి.పి.పి. ఎం.మానస,జట్టు ట్రస్ట్ కొ డైరెక్టర్ యం. నుకం నాయుడు,ఎన్. ఎఫ్.ఏ,లు, జి.అన్నపూర్ణ, తిరుపతి రావు,శారద,శ్రీను, ముసలయ్య, దేవి ప్రసాద్ మాస్టర్ ట్రైనర్‌లు, నిర్మల, స్వామి నాయుడు, శ్రీరామ్, నరసింహ, రామారావు, సన్నిదొర, భుజ్జా రావు, భూషణ్,సి ఆర్‌పిలు పాల్గొన్నారు.

## నాదెండ్లను కలిసిన విసిన గిరి..

చీపురుపల్లి, మార్చి 12 ప్రభాతవార్త



జనసేన పార్టీ పిఎసి సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ ని, అలాగే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కందుల దుర్గేష్ లను పిఠాపురం లో మర్యాద పూర్వకంగా కలిసి చీపురుపల్లి గ్రామ దేవత ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి చిత్రపట ప్రతిమను అందజేశారు. చీపురుపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి విశినిగిరి శ్రీనివాసరావు, గుర్ల మండల పార్టీ అధ్యక్షులు యడ్ల సంతోష్, మీసాల సూరి నాయుడు, కింతల వాసుదేవరావు, కరిమజ్జి సత్య, బెవర కూర్మారావు జనసేన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సెక్రటరీగా ఆకుల



రామభద్రపురం, మార్చి 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు సెక్రెటరీగా మండల పరిధిలో కొట్టికి పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇటీవల రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో గ్రామ కార్యదర్శులపై అదనపు భాద్యతలు విధించి ఇబ్బందులు పడుతున్నారని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తా న ని తెలిపారు అలాగే గ్రామ కార్యదర్శులు పదోన్నతులు విషయంలో కూడా అన్యాయం జరుగుతుందని పని భారము కూడా జిల్లా సంఘం తీసుకువెళ్తున్నానని అన్నారు ప్రస్తుతం ఇతను సాలూరు తాలూక యూనిట్ఎన్జీవో ప్రెసిడెంట్ గా పని చేస్తున్నారు ఈయన ఎన్ని కావడంపై నాలుగు జిల్లాల గ్రామ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

శృంగవరపుకోట, మార్చి 12 ప్రభాతవార్త



వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎస్.కోటలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు దేవి బొమ్మ జంక్షన్ వద్ద ఉన్న దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు పరీక్షలతో గ్లకోమా నివారణ



తెర్లాం, మార్చి 12 ప్రభాతవార్త

ముందస్తు నేత్ర పరీక్షలతో కంటి దృష్టిని కాపాడుకోగలమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలి వైద్యాధికారి డాక్టర్ ఎస్. వెంకటేష్ అన్నారు. ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, విజయనగరం సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నేత్ర నిపుణుల పర్యవేక్షణలో క్రమం తప్పకుండా సమగ్ర నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతం ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎస్. వసంతరావు పేషంట్స్ కు గ్లకోమా లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. 32 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి, 9 మందికి సమగ్ర పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు కొరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం నకు తరలించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి పుష్పలత, పర్యవేక్షక అధికారి బి. భావాణి, క్యాంప్ కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి గొల్ల పేరంటాలు జాతర.

చీపురుపల్లి, మార్చి 12 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గొల్ల పేరంటాలు అమ్మవారి 50వ జాతర మహోత్సవాలు ఈనెల 13 నుండి నిర్వహిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతర ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఈవో బి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ వెంపడాపు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈనెల 13 నుండి 16 వరకు నాలుగు రోజులు పాటు జరగనున్న జాతర మహోత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ నిర్వాహకులు అధికారులు ఏర్పాటు చేశారు. మహిమలు గల అమ్మవారిగా పేరుగాంచిన గొల్ల పేరంటాలని దర్శించుకోవడానికి విజయనగరం విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు తాకిడి పెరగనున్నట్లు ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర నిర్వహించనున్న నాలుగు రోజులపాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## పిపి కృష్ణ చందుకు ఘన సన్మానం

కురుపాం, మార్చి 12 ప్రభాతవార్త



అజాతశత్రువు స్నేహశీలి పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్‌కు తన చిన్ననాటి మిత్రులు ఘన సన్మానం చేశారు. కురుపాం సమీపంలో చిన్న చిన్న గ్రామమైన వనంలో పుట్టి కురుపాంలో 10వ తరగతి వరకు చదివి శ్రీకాకుళంలో లాయర్‌గా మంచి గుర్తింపు పొంది, అనేక కీలకమైన కేసులలో వాదించి విజయం సాధించి, 8 కోర్టులకు పబ్లిక్ ప్రోసిక్యూటర్ గా ఉంటూ మంచి ఫలితాలు తో విజయవంతంగా నిర్వహించారు .అతని సేవలకు పలువురు ప్రజా ప్రతినిధులు న్యాయవాదులు అతనికి కొనియాడారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి మిత్రులు కృష్ణచందుకు ఘనంగా సన్మానించే జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జి వెంకట్రావు ,జి బాలకృష్ణ, బాబా ప్రసాద్ ,కిరణ్,కోలా మురళి, పుల్లయ్య, జి కృష్ణ ,గౌరి శంకరరావు, ప్రసాద్ తదితర మిత్రులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తతతో వ్యవహరించాలి

గరివిడి మార్చి,12 ప్రభాతవార్త :



గొర్రెలు, మేకలకు సంక్రమించే వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తతతో వ్యవహరించి,సకాలంలో టీకాలు వేయాలని స్థానిక పశువైద్య కళాశాల అధ్యాపకులు,ఆలిండియా నెట్ వర్క్ ప్రాజెక్ట్ పరిశోధకులు డాక్టర్ జి.శివరామకృష్ణ, ప్రాజెక్ట్ సహ పరిశోధకులు డాక్టర్ ఐ.హేమంత్, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో కొండపాలెం రైతు సేవా కేంద్రంలో గొర్రెలు, మేకలకు సంక్రమించే కాళ్ల పుండ్లు వ్యాది పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాలకు చెందిన 40 మంది రైతులు పాల్గొన్నారు. సన్న జీవాలు కి వచ్చే కాళ్ళ పుండ్లు వ్యాది ఏవిధంగా వస్తుందో వైద్యులు రైతాంగానికి వివరించారు. అలాగే నివారణకు సంభందించిన చర్యలు, ప్రథమ చికిత్స, నివారణ అంశాలను వారు విశదీ కరించారు. రైతుల సందేహాలను వారు నివృత్తి చేశారు.

### గన్నవరంకి పరిశోధన బాధ్యత

గొర్రెలు,మేకలకు వ్యాపించే కాళ్ళ పుండ్లు వ్యాది పరిశోధన బాధ్యతలను భారత వ్యవసాయ పరిశోధనా మండలి, ఆలిండియా నెట్ వర్క్ ప్రాజెక్ట్‌ని రాష్ట్రంలోని గన్నవరం, గరివిడి పశువైద్య కళాశాలలకు కేటాయించారు. ఈ మేరకు గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను, ప్రాజెక్ట్ పరిశోధకులు డాక్టర్ శివరామకృష్ణలు తెలిపారు.

## రైతులు సహజ ఎరువులను వేసవిలో తయారుచేసి నిల్వ ఉంచుకోవాలి

పాచిపెంట, మార్చి 12 ప్రభాతవార్త



రసాయన ఎరువులతో పోలిస్తే సహజ ఎరువులతో ఎన్నో అధిక ప్రయోజనాలు ఉన్నాయని కాబట్టి వేసవిలో రైతులు సహజ ఘనజీవామృతాన్ని తయారు చేసుకుని నిల్వ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. ఆఖరి దుక్కి లేదా ఆఖరి దమ్ములో ఎకరానికి 200 కిలోలు వేసుకోవాలని దీనివలన భూమి భౌతిక స్వభావం మెరుగుపడడమే కాకుండా నీటి నిల్వ సామర్థం పెరుగుతుందని తెలిపారు. మండలంలో చాపరాయి వలస గ్రామంలో టైప్ 2 ఘన జీవామృతం తయారీని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పెంట దిబ్బలను గోతిలో వేయకుండా బయటే నిల్వ చేస్తున్నారని దీనివలన ఎండకు వానకు ఆ గెత్తము ఉన్నటువంటి పోషకాలు బయటకు పోతాయని తెలిపారు.

### టైప్ టు ఘనజీమృతం తయారీ

ఒక బండి లోడు గెత్తానికి 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని కలుపుకుంటే ఆ పశువుల పెంటలో అనేక రెట్లు పోషక సామర్థం పెరుగుతుందని కాబట్టి పెంట కుప్పలు ఉన్న రైతులు తప్పనిసరిగా టైప్ టు ఘనజీవామృతాన్ని తయారు చేసుకోవాలని లేదా వ్యవసాయ శాఖను సంప్రదిస్తే దగ్గరుండి తయారు చేయిపిస్తారని తెలిపారు. ఈ ఘనసేవామృతం ఆరు నెలలు పాటు నిల్వ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ టు సురేష్ ఐ సి ఆర్ పి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వైభవంగా "వైభవ్ జ్యూయలరీ" 20వ షాప్ ప్రారంభం





సాలూరు, మార్చి 12 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో వైభవ్ జ్యూయలరీ 20వ షాప్ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.పి.భంజ్ దేవ్ చేతుల మీదుగా షాప్‌ను ప్రారంభించారు. అలాగే విశిష్ట ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి హాజరయ్యారు.అందులో భాగంగా భంజ్ దేవ్, వైభవ్ జ్యూయలర్ అధినేత గ్రంధి మల్లిక జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భంజ్ దేవ్ మాట్లాడుతూ వైభవ్ జ్యూయలరీ షాప్ తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే వ్యాపార లావాదేవీలు గ్రాండ్ సక్సెస్ కావాలని కావాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. షాప్ ప్రారంభోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని యాజమాన్యానికి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి మాట్లాడుతూ మంచి నాణ్యత పాటిస్తూ ప్రజలకు వెరైటీ బంగారం వస్తువులు అందిస్తున్న వైభవ్ జ్యూయలరీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. జ్యూయలరీ షాప్‌లో వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని అభిలషించారు. అనంతరం గ్రంధి మల్లిక మాట్లాడుతూ ఆంధ్రాలో కస్టమర్లు మెచ్చుకునే వెరైటీ బంగారు ఐటమ్స్ అందించటంతో వైభవ్ జ్యువెలరీ ప్రజాదరణ పొంది దిన దినాభివృద్ధి చెందిందన్నారు. అలాగే ఇప్పుడు పట్టణంలో 20వ షాపు ప్రారంభించామని దీన్ని కూడా అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో సందీప్, సిఓఓ రఖల్, రఘునాథ్ వైస్ ప్రెసిడెంట్, ఎస్ సి ఎం విజయ్ గోపాల్, బిజిఎం రమేష్ రాజు, వైభవ్ జ్యూయలరీ సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేచేసి సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే అదితి గజపతి రాజు



విజయనగరం, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది రెవెన్యూ గ్రామాల్లో భూమికి సంబంధించి రీ సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలని విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆమె శాసనసభలో మాట్లా డుతూ విజయనగరం మండలం పరిధిలో 23 రెవెన్యూ గ్రామాలలో గత వైసిపి ప్రభుత్వం హయాంలో 8 గ్రామాలలో భూసర్వే చేయడం జరిగిందని, సదరు సర్వేలో అనేక తప్పులు జరిగాయని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సదరు తప్పులను సరిదిద్దుటకు చర్యలు తీసుకుంటున్నారని, ఆ యా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసే దిశగా భూ సరిహద్దులను సరిదిద్దే ప్రయత్నం చేయడం శుభసూచకమన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన భూ సర్వేలో 8 రెవెన్యూ గ్రామాలలో సర్వే చేసారని, వాటిలో జొన్నవలస, రాకోడు, పినవేమలి, సారిక, చెల్లూరు, ద్వారపూడి, దుప్పాడ, తదితర రెవెన్యూ గ్రామాలలో సర్వే సక్రమంగా చేయకపోవడం వలన రైతుల భూ సరిహద్దులు మారిపోవడం, ఒకరి భూమి మరొకరి పేరు మీద తప్పుగా నమోదు కావడం వంటి అనేక గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. దీనివలన వారంతా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో సదరు 8 రెవెన్యూ గ్రామాలలో కూడా మళ్ళీ భూ రీ సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం గ్రామ స్థాయిలో భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అనేక ఫిర్యాదులు వచ్చాయని, వాటిని కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తక్షణమే ఫీజులు చెల్లించాలి : వైసీపీ డిమాండ్

విజయనగరం, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి




విద్యార్థినీ విద్యార్థులు వెంటనే ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ చెయ్యాలని వైసీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే వారి తరపున మరిన్ని ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. యువత పోరు పేరిట వైసీపీ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీనికి ముందు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వర్గీయ వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందచేసి ఆ యా సమస్యలను పరిష్కరించాలని కోరారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి,బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పల నాయుడు,శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా వివిధ అనుబంధ సంఘాలు అధ్యక్షులు, విద్యార్థులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలమాంబ హుండీల లెక్కింపు

మక్కువ మార్చి 12 ప్రభాతవార్త

శంబర గ్రాములో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న శంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానం జాతర ఉత్సవంలో భాగంగా మూడవ మంగళవారం నుండి 7వ మంగళవారం వరకు 5 మంగళ వారములుకు అనగా తే 1022025 నుండి 12 32025ది వరకు గల ఆలయ హుండీలను దేవాదాయ శాఖ జిల్లా ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి, గ్రామ పెద్దలు సేవకులు సమక్షంలో హుండీలును బుధవారం తెరిచి లెక్కించడమైనది. చదురుగుడి హుండీలు ద్వారా 16,09,502/ ఆదాయం వచ్చినది. వనం గుడి హుండీల ద్వారా .. 5,74,411/ ఆదాయం వచ్చినది. మొత్తం ఆదాయం రూ; 21,83,913/ వచ్చినది. ఈ హుండీలు లెక్కింపు కార్యక్రమంనకు పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్. రాజారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ, సాలూరు గ్రూప్ దేవాలయాల ఈ.ఓ టి రమేష్ , గ్రామ ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ, మాజీ చైర్మన్ పూడి దాలి నాయుడు, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ నైదాన సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రాజగోపాలరావు చేసిన సేవలు మరుపురానివి

### ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు



కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

దివంగత నేత స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శ్రీకాకుళం జిల్లాకు చేసిన సేవలు ఎప్పటికి మరుపురానివని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజులు అన్నారు. బుధవారం రాజగోపాలరావు జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వ్యవసాయకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు బొడ్డేపల్లి ఎంతో కృషి చేశారని, వంశధార ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్య చేత శంకుస్థాపన చేసి జిల్లా రైతులకు సాగునీరు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, సింగుపురం వినోద్, నూక సత్య రాజు, దుబ్బ వెంకటరావు, కెల్లి గోవింద్, ఎన్ని మన్మధరావు, దుక్క రామకృష్ణ, జనార్ధన్‌రెడ్డి, తలగాన గణపతి, హనుమంతు గోవింద్, బొడ్డు వెంకటరమణ, చెంచులు, తర్ర రమణారావు, గుంట సోమేశ్వరరావు, వాసు, సనపల పవన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే హరిశ్చంద్రపురం జంక్షన్‌లో ఉన్న బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహానికి రేగులపాడు సర్పంచ్ సనపల సోమేశ్వరరావు, మండల బిజేపీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, మండల బిజేపీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, మూల మోహనరావు, సనపల జగన్నాధరావు, ఉప్పాడ శంకర్, గురువెల్లి భాస్కరరావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే శ్రీజగన్నాధపురం జంక్షన్ వద్ద రాజగోపాలరావు విగ్రహానికి సర్పంచ్ నూక సత్యరాజు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# పాకివలసలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త



మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో సర్పంచ్ కోతి చిన్నారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి బుధవారం పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలు శుభ్రపర్చి బ్లీచింగ్ చల్లించారు. దోమలు ఎక్కువగా ఉన్న వీధుల్లో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. చెత్తను రోడ్డుపైన, డ్రైనేజీలలో వేయకూడదని, ప్రతిరోజు మీ వీధికి వస్తున్న చెత్తబండిలో మాత్రమే వేయాలని సర్పంచ్ గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ బహుమతి పొందిన రిషితకు పలువురు అభినందనలు



కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ ఉత్సవాలు సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ పోటీలలో కోటబొమ్మాళి బోయిన శారద గోవిందరాజులు బాలికల ఉన్నత పాఠశాలలో కోటబొమ్మాళికి చెందిన 5వ తరగతి చదువుతున్న నర్సిపురం రిషిత ప్రథమ స్థానం సాధించడంతో మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్, పాఠశాల హెచ్ఎం సీహెచ్.రమాదేవి, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, రోజామణితో పాటు ఉపాధ్యాయ బృందం బుధవారం పాఠశాలలో అభినందించారు. విద్యార్థిని తల్లిదండ్రులు నర్సిపురం ప్రసాద్, సుధారాణిలు హెచ్ఎంకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్, రాష్ట్ర కళింగ కోమటి కన్వీనర్ బోయిన గోవిందరాజులు, గ్రామపెద్దలు చిన్నారి రిషితకు అభినందించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : నాబార్డు డిడిఎం దినేష్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నాబార్డ్ డిడిఎం దినేష్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నౌగుడా గ్రామంలో ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నాబార్డ్ సహకారంతో ఏర్పడిన మన్యం సహజ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా ఆదివాసీ ప్రాంతాల్లో ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకం, విలువ ఆధార శిక్షణ ఇచ్చి ఉత్పత్తులకు ఎక్కువ ధర వచ్చే విధంగా చేసి ఆదివాసీ రైతులను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేలాగా కృషి చేయడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతాంజలి, ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త ఎన్.లక్ష్మీనారాయణ, సీనియర్ శాస్త్రవేత్త ఎన్.లక్ష్మీనారాయణ, సీరియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి.రాజశేఖర్, డాక్టర్ అనూష, వెలుగు ఏపీఎం పార్వతి, సీఈఓ బి.శంకరరావు, వరహాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పరిపాలనలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశాజ్యోతులు క్షమించలేన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రారంభమైన జగన్ ప్రయాణం కోట్లాది ప్రజల మన్ననలు పొందే స్థాయికి చేరుకుందని ఆయన తెలిపారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో సంక్షేమ పాలన దేశంలోనే తొలిసారి క్యాలెండరును ప్రవేశపెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని తమ్మినేని అన్నారు. వృద్ధుల పెన్షన్ పెంపు, పేదల ఇళ్ల స్థలాల పంపిణీ, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు చేకూర్చారని తెలిపారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని వివరించారు. ఆముదాలవలస నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. 30వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు, 35వేల తల్లులకు అమ్మఒడి, 25వేల మందికి ఇంటి వద్దకే పింఛన్ అందించే కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో వైసీపీ నేతలు, రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి సత్యనారాయణ, సమన్వయకర్త చింతాడ రవికుమార్, చిరంజీవినాగ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోట గోవిందరావు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# క్షమించండి.. శాఖలో తప్పులు సరిదిద్దుతా.. ఎస్బిఐ ఏజీఎం ఎం.సురేష్ కుమార్..

చీపురుపల్లి, మార్చి 12 ప్రభాతవార్త



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీపురుపల్లి శాఖలో వినియోగదారులకు ఇబ్బందులను భవిష్యత్తులో జరగకుండా తప్పులు సరిదిద్ది క్షమించండి అంటూ ఆ శాఖ ఏజీఎం ఎం సురేష్ కుమార్ బ్యాంకు ఖాతాదారులకు క్షమాపణ చెప్పారు. చీపురుపల్లి స్టేట్ బ్యాంక్ శాఖలో ఒకరు ఇద్దరు ఉద్యోగులు మినహా మిగిలిన వారంతా బ్రాంచ్ మేనేజర్‌తో కలుపుకొని వినియోగదారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ పలువురు స్టేట్ బ్యాంక్ శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం సాయంత్రం చీపురుపల్లి శాఖలో ఖాతాదారులతో పాటు ఉద్యోగులను కూడా సమావేశపరిచి ఏజీఎం వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. వినియోగదారులు ఒక్కొక్కరిగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏజీఎం దృష్టికి తీసుకువచ్చారు. వినియోగదారులతో కనీస గౌరవం లేకుండా బ్యాంకు ఉద్యోగులు అవమాన పరుస్తున్నారంటూ, ఒక్క నిమిషం లేటయినా పని పూర్తి చేయడానికి నాన్న తిప్పలు పెడుతున్నారు వివరించారు. ఈ సందర్భంగా ఏజీఎం ఖాతాదారులతో మాట్లాడుతూ బ్యాంకులో ఏజీఎం స్థాయిలో ఉన్నప్పటికీ శాఖకు సంబంధించి భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా బ్యాంక్ మేనేజర్ సాయి ఉద్యోగులను కూడా తన బాధ్యతగా తీసుకుంటానని వినియోగదారులకు వివరించారు. ఏదారికలాంగా చీపురుపల్లి శాఖలో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా చీపురుపల్లి శాఖ ఉద్యోగులను ఆయన మందలించారు. భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఖాతా నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఏజీఎం ఫోన్ నెంబర్‌ను వినియోగదారులకు అందజేశారు. ఫిర్యాదు చేసే వినియోగదారులు కూడా చీపురుపల్లి శాఖలో ఏ ఉద్యోగి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారు పేరుతో పాటు ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సూచించారు. ఇబ్బందులు ఎందుకు ఎదురౌతున్నాయని ఎందుకు కల్పిస్తూ తనకు దొరికేందుకు సమాచారం నివేదించిన సంధానించడం తెలిపారు. నాలుగు గంటలకే బ్యాంకును ఎందుకు క్లోజ్ చేయవలసి వస్తుందని ఆయన ఉద్యోగులను ప్రశ్నించారు. వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించడంతోపాటు ఉద్యోగులంతా పనివేళల్లో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని ఏజీఎం హెచ్చరించారు. ఉద్యోగుల బాధ్యత గౌరవప్రదమైన సేవలు అందజేయకపోతే ఉద్యోగులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో చీపురుపల్లి స్టేట్ బ్యాంక్ శాఖ ఉద్యోగులతో పాటు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు కల్పించాలి



రేగిడి, మార్చి 12 ప్రభాతవార్త

అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు కల్పించాలని ఏపీఓ సంకాబత్తుల హరినాధ్ తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఏపీఓ సంకాబత్తుల హరినాధ్ ఆధ్వర్యంలో మండలంలో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో బుధవారం వారంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ హరినాధ్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు కల్పించాలని తెలిపారు. అలాగే మెట్టు పొలం ఉన్న సన్న, చిన్నకారు రైతులకు మెట్టు పొలంలో పారంపాండ్స్ మరియు పండ్ల తోటలు వేసుకోవడానికి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ రామినాయుడు, సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై ఫిర్యాదు చేసినందుకు అనర్హత నోటీసు

### మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి



ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త

మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై ఏసీబీ అధికారులకు, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడం వల్లే తన పదవిపై అనర్హత నోటీసు జారీ చేశారని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి అన్నారు. ఆమె ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. గత నెల 25న అప్పటి ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వినయ్ ప్రసాద్ వైస్ చైర్‌పర్సన్‌పై అనర్హత షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ 12 పేజీల సమాధానాన్ని పంపినట్లు చెప్పారు. తన వార్డులో రోడ్లు, డ్రైన్లు తప్ప మరే మున్సిపల్ స్థలాలు లేవని అన్నారు. తన వార్డులో ఎక్కడ ఆక్రమణల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించలేదని అన్నారు. తన వార్డు పరిధిలో రోడ్లు, కాలువలు నిర్మించినప్పుడు కాలువలపై కవర్‌స్లాబ్‌లు తొలగించేందుకు సహకరించానని అన్నారు. తనకు కౌన్సిల్ దృష్టికి, చైర్‌పర్సన్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్లే హక్కు తప్ప అక్రమ కట్టడాలు అడ్డుకునే హక్కు లేదని అన్నారు. తనకు సంబంధం లేని ఆరోపణలు చేశారని చెప్పారు. గడచిన నాలుగేళ్లలో సుమారు 150 వరకు సమాచార హక్కు చట్టం కింద మున్సిపల్ నెలవారి ఖర్చుల వివరాలు తెలుసుకున్నానని, వీటి ఆధారంగానే జనవరిలో ఫిర్యాదు చేసి అదే నెల బడ్జెట్ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ద్వారా ఆదాయం పడిపోవడంపై ప్రశ్నించానని, అక్రమ నిర్మాణాలపై కేసులు వేయకపోవడం, జరిమానాలు విధించకపోవడం వల్లే ఆదాయం తగ్గినట్లు ప్రస్తావించినని చెప్పారు. మున్సిపల్‌నకు ఎటువంటి సంబంధం లేని తన భర్త శంకర్‌కుమార్‌పై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. తన పరువుకు భంగం కలిగించిన మున్సిపల్ అధికారులపై పరువునష్టం వేస్తానని హెచ్చరించారు.

# పది కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



ఒరిస్సా రాష్ట్రం ముమిడియా గ్రామానికి చెందిన బూరగాన సింహాచల పాత్ర, సంజయ్ బెహరాలను రైల్వే స్టేషన్ వద్ద 10.310 కిలోల గంజాయితో అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ సీఐ వి.వి.అప్పారావు చెప్పారు. వీరిద్దరూ సూరత్‌లో పని చేస్తూ గంజాయి అమ్మే వ్యక్తితో పరిచయం ఏర్పడి కిలో 9వేల రూపాయలకు గంజాయి సరఫరాకు బేరం కుదుర్చుకుని గంజాయి తరలిస్తుండగా టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు అరెస్ట్ చేసి గంజాయి సీజ్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి లేకుంటే ఆత్మహత్యలే శరణ్యం

### -చిట్స్ మోసానికి యువకుడు బలి -బాధిత తల్లిదండ్రులు ఆందోళన

ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త



చిట్స్ మరియు ఫైనాన్స్ వ్యాపారి మోసానికి యువకుడు పొన్నాడ సురేష్ ఆత్మహత్య చేసుకుంటే తల్లిదండ్రులు పెంచే దిక్కు లేక ఆందోళన చెందుతున్నారు. మండలంలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన పొన్నాడ దమరకేశ్వరరావు (రమణ) దంపతులు బుధవారం విలేకర్ల వద్ద రోధించారు. చిట్‌ఫండ్ మోసాలు బారిన ఏ ఒక్కరూ పడకూడదని అలా జరిగితే మా కుటుంబ పరిస్థితి వస్తుందని వారన్నారు. వీరి బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని అన్నారు. బుధవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ 2016లో చౌదరి అప్పలనాయుడు చిట్‌ఫండ్ వ్యాపారం పేరిట కొంత మొత్తాన్ని కట్టించుకుని తమకు ఆ మొత్తాన్ని అందించకుండానే ఖాళీ ప్రాంశరీనోట్లపై సంతకాలు తీసుకుని మమ్మలను కోర్టుకు బుడుమూరు వరద గోవిందరాజులు పేరిట దావా వేయించారని అన్నారు. మాకు ఆధారంగా ఉన్న ఇంటిని అటాచ్‌మెంట్ చేశారంటూ 20 రోజుల క్రితం శనివారం చౌదరి అప్పలనాయుడు, బి.రమణారావు, బుడుమూరు వరద గోవిందరాజులు ఇంటి మీదకి వచ్చి నానా దుర్భాషలాడి మమ్మలను కరెంటు స్తంభానికి కట్టి ఇంటిని వేలం వేస్తామంటూ బెదిరించడంతో నా కుమారుడు సురేష్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మా కుటుంబానికి ఆధారమైన వారసుడు రెండు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మృతి చెందడం మా మనసులను దహించి వేసిందని వాపోయారు. మా కుమారుడు చనిపోయి 20 రోజులు గడుస్తున్నా బాధితులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కనీసం మాకు న్యాయం జరగలేదని రోధించారు. జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌లో మాకు జరిగిన అన్యాయాన్ని వివరించామని తెలిపారు. ఆ ముగ్గురు పైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమని ఆందోళన చెందారు. ఒక్కగాన ఒక్క కొడుకు ఆదుకుంటాడని అనుకునే సమయంలో అందనంత లోకాలకు వెళ్లిపోయాడని రోధించారు. అధికారులు అందరూ తమకు న్యాయం చేయాలని లేకుంటే తనయుడు లేని తాము మృతదేహాలతో సమానమేనని ఆవేదన చెందారు. ఈ విషయమై ఆముదాలవలస పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చర్మ సంరక్షణ అవగాహన శిబిరం

ఎచ్చెర్ల, మార్చి 12 ప్రభాతవార్త

అగ్రగామి బేబీ కేర్ బ్రాండ్ అయిన జాన్సన్స్ బేబీ, వండర్ లాబ్స్ పేరిట మెగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఇంటరాక్టివ్, అనుభవపూర్వక కార్యక్రమంలో 2000 మంది పైగా మాతృమూర్తులు (ఇన్-పర్సన్, వర్చువల్‌గా), నిపుణులు, దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. శిశువుల చర్మానికి సంబంధించిన శాస్త్రీయత, అలాగే మొదటి రోజు నుంచే శిశువుల చర్మ సంరక్షణలో సహాయపడే జాన్సన్స్ బేబీ వినూత్న ఫార్ములేషన్స్ గురించి అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు.

# సిరీస్ పిసిల విడుదల

టెక్కలి, మార్చి 12 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈ రోజు దాని తాజా ఏఐ-పవర్డ్ పిసి శ్రేణి-గెలాక్సీ బుక్ 5 ప్రో, గెలాక్సీ బుక్ 5ప్రో 360 మరియు గెలాక్సీ బుక్ 5 360-ని విడుదల చేసినట్లు వెల్లడించింది. కొత్తశ్రేణి ఏఐ పిసిలు గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని మైక్రోస్టాఫ్ట్ యొక్క కోపైలట్ ప్లస్ పిసి అనుభవంతో మిళితం చేస్తాయి. ఇది సజావుగా ఉత్పాదకత, సృజనాత్మకత మరియు తెలివైన వర్క్‌ఫ్లోలను నిర్ధారిస్తుంది. ఏఐ యొక్క శక్తి గెలాక్సీ బుక్ 5 సిరీస్ మొదటిసారిగా ఏఐతో వస్తుంది. కొత్త సిరీస్‌లో ఏఐ సెలెక్ట్ మరియు ఫోటో రీమాస్టర్ వంటి గెలాక్సీ ఏఐ ఫీచర్లతో పాటు ఏఐ కంప్యూటింగ్ కోసం న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్ ఉంది.

# జిల్లాలో గృహనిర్మాణాలకు ఊతం

### అదనపు ఆర్థిక సహాయం ప్రకటించిన కలెక్టర్

శ్రీకాకుళం, మార్చి 12 ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా జిల్లాలో 2029నాటికి అందరికీ గృహనిర్మాణం అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహనిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ప్రభుత్వం జీఓఆర్‌టి నెంబర్ 9 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి అవాస్ యోజన (పీఎంఏవై) పథకాల కింద ఇప్పటికే ఇళ్లు మంజూరుచేయబడి, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి లబ్ధిదారులకు సహాయం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్ధిదారులకు 75వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనంగా ఇంటి నిర్మాణం కోసం 2024 డిసెంబర్ 10 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికే ఈ అదనపు ఆర్థిక లబ్ధి వర్తిస్తుందని, ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేస్తారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గృహనిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. విలేకర్ల సమావేశంలో హౌసింగ్ పీడీ నగేష్ కూడా ఉన్నారు.



శ్రీకాకుళం వార్త

# పంచాయతీ కార్యదర్శుల విధుల్లో పనిభారం తగ్గించండి

కవిటి, మార్చి 12 ప్రభాతవార్త



ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వారి యొక్క విధుల్లో పనిభారం ఎక్కువగా ఉన్నందున పనిభారం తగ్గించాలని కవిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తన కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహి పాల్గొన్నారు.

# దిగువ శ్రేణి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



కవిటి, మార్చి 12 ప్రభాతవార్త

తరగతి గదిలో దిగువ శ్రేణి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి బోధన సాగించాలని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి సూచించారు. బుధవారం రెండోపూట మండలంలోని ఆరు పాఠశాలల్లో క్లస్టర్ కాంప్లెక్స్ నిర్వహించారు. అందులో భాగంగా బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్‌లో పాల్గొన్న ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో పూర్తిస్థాయిలో సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా డ్రా బ్యాక్ విద్యార్థులపై దృష్టి సారించి వారికి తరగతులు అలవాటు పడేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ ఎస్.రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.రమణమూర్తి, ఆర్ఎస్ఎం తనూజ, డిఆర్‌పి జానకిరావు, జగన్, సిఆర్‌పి తులసి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో మండల వైకాపా నేతల భారీ నిరసన

కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతమ్మ పిలుపు మేరకు బుధవారం మండలానికి చెందిన వివిధ హోదాల్లో ఉన్న వైకాపా నాయకులు యువత పోరు కార్యక్రమంపై జిల్లా కేంద్రం శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వైకాపా నేతలు మండల ఎంపిపి సవర సావిత్రి, మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పిఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లు కోసం బైటకపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని పెద్దఎత్తున డిమాండ్ చేశారు. వసతి దీవెన ఊసే లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే బకాయిలు విడుదల చేయాలన్నారు. యువతకు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమేచెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థులు, యువత పట్ల మోసపూరితంగా వ్యవహరిస్తుందని విద్యార్థులకు ఇవ్వవల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేయడంతో పాటు బకాయిలు చెల్లించేంత వరకు మేము విద్యార్థుల పక్షాన నిలబడి నిర్విరామంగా నిరసనలు ప్రకటిస్తూ పోరాటాలు ఆపే ప్రసక్తే లేదని వైకాపా నేతలు ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల ఎంపీపీ సవర సావిత్రి, మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గంధవరపు నాగేంద్ర, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నిమ్మగడ్డ కృష్ణమూర్తి, అంపిలి బుచ్చిబాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, సవర సింహాద్రి, కుంటిభద్ర, సర్పంచ్ ప్రతినిధి అగతముడి పావనీ రంజిత్‌కుమార్, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, క్రిస్టియన్ సంఘ అధ్యక్షులు సొంత్యాన తమ్మినాయుడు, సంకు వరహాలింగం, ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్ పాల్గొన్నారు.

# మార్కెట్ ఆశీలు పాట వాయిదా

ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త



ఆముదాలవలస పురపాలక సంఘం పరిధిలోని రోజు వారి ఆశీల పాట, చింతాడ వారపు సంత, కమేళాలు వసూళ్ల వేలం పాట బుధవారం వాయిదా పడింది. కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యంలో పాట నిర్వహించేందుకు గుత్తేదారులు హాజరయ్యారు. చింతాడ వారపు సంత రూ.7,23,750 దేవునిపాటగా ప్రారంభించనుందా మని తెల్పడంతో హాజరైన బోర హరినాధరావు, తంగి సుశీలలు అక్కడ నుంచి వెను తిరిగారు. దీంతో వారపు సంత పాటను వాయిదా వేశారు. అలాగే రోజువారి మార్కెట్ ఆశీలు వసూలు పాటను 18లక్షల 24వేల రూపాయలకు దేవుని పాటగా ప్రారంభించాలని తెలియజేయడంతో పాల్గొన్న వారిలో ముందుగా గుడ్ల సుశీల, నూక జ్యోతి ప్రతినిధులు వెనుతిరిగారు. దీంతో బొడ్డేపల్లి దాలినాయుడు ఒక్కడే ఉండడంతో దీనిని కూడా వాయిదా వేశారు. అలాగే కబేల పాట కూడా వీటితో పాటు వాయిదా వేస్తున్నట్లు తిరిగి ఎప్పుడు నిర్ణయించేది తెలియజేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఫిబ్రవరిలో జరగవల్సిన ఈ వేలం పాట ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బుధవారం ఏర్పాటు చేసిన వేలం పాట కూడా వాయిదా వడడం అనేక విమర్శలకు దారి తీస్తుంది.

# డ్రాపౌట్స్‌ని గుర్తించి బడిలో చేర్పించడమే లక్ష్యంగా పని చేయాలి


### నివగాం క్లస్టర్ పాఠశాల సముదాయ చైర్‌పర్సన్ ఎస్.నిర్మల

కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త



పాఠశాల హేబిటేషన్ పరిధిలో గల డ్రాపౌట్స్‌ని గుర్తించి తక్షణమే బడికి రప్పించేందుకు తగు కృషి చేయాలని నివగాం క్లస్టర్ పాఠశాల సముదాయం చైర్‌పర్సన్ ఎస్.నిర్మల అన్నారు. బుధవారం మండలంలోని నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్థాయి శిక్షణా తరగతులకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశంలో నిర్మల మాట్లాడుతూ డ్రాపౌట్స్ నిర్మూలనతో పాటు సకాలంలో సిలబస్ పూర్తి గావించుట, విద్యా సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థుల మెరుగదల కోసం కృషి, అభ్యసనా ఫలితాలు గూర్చి తదితర అంశాలపై ఆమె తగు సూచనలు అందించారు. అలాగే మాతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంతల వెంకటరమణ, కుంటిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ధర్మాన కృష్ణవేణి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ పల్ల రాధిక తదితరులు పాల్గొనిఆ ప్రసంగించారు. ఈ శిక్షణ తరగతులకు నివగాం క్లస్టర్ పరిధిలోని పాఠశాలల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, అన్ని సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్‌లు హాజరయ్యారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు



వీరఘట్టం, మార్చి 12 ప్రభాతవార్త

వైకాపా పార్టీ అనుసరిస్తున్న విధి, విధానాలకు విసుగు చెంది వైకాపా పార్టీని వీడి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పాలకొండ మండలం జంపరకోట ఎంపీటీసీ నిమ్మక దుర్గమ్మతో పాటు నిమ్మక ప్రసాద్, ముటక చంద్రరావు, ఆరిక బాబూరావు బుధవారం పాలకొండ జనసేన పార్టీ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు ఎంపీటీసీ దుర్గమ్మ మీడియాకు వెల్లడించారు. ఎంపీటీసీ దుర్గమ్మతో పాటు వైసీపీ కార్యకర్తలను ఎమ్మెల్యే జయకృష్ణ కండువ వేసి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించాలని, పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. పాలకొండ ఎంపీపీ బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీ వాకుముడి అనిల్, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి నవీన్, జాడ శ్రీధర్, వేణువు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.


**పబ్లిక్ నోటీసు**

గ్రేట్ ఈస్టర్న్ మెడికల్ స్కూల్ & హాస్పిటల్, సర్వే నెంబర్ 198 లో విస్తీర్ణం 10.1161 హెక్టార్లలో రాగోలు గ్రామం, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క ఆర్డర్ నెం. SEIAA/AP/SKM-270/2015 తేదీ : 08-02-2016 మెడికల్ కాలేజీ & హాస్పిటల్ కోసం అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ (MoEF&CC), వెబ్‌సైట్ నందు లభించును.

ఇట్లు :
M/s. Great Eastern Medical School & Hospital, Ragolu, Srikakulam dt.

13-3Pg9.qxd:13-3Pg9.qxd 1/1/02 5:57 AM Page 1



# హర్యానా నగరపాలికల్లో బిజెపి హవా!

## ఒక్కసీటూ గెలవలేకపోయిన కాంగ్రెస్



**ఛండీఘర్, మార్చి 12:** హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించింది. అదే కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పతనం ప్రారంభం అయింది. పది మేయర్ ఎన్నికల్లో బిజెపి తొమ్మిది మేయర్ పదవులను చేజిక్కించుకుంది. వీటిలో గురుగ్రామ్, రోహ్‌తక్ నగరపాలికలు కూడా ఉన్నాయి. ఈ మున్సిపాలిటీలు మాజీ సిఎం భూపీందర్‌హూడాకు మంచి పట్టున్ననగరాలు. హర్యానాలో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సిఎం రాష్ట్ర కాంగ్రెస్‌లో పట్టుఉన్నప్పటికీ స్థానిక ఎన్నికల్లో అవేమీ ఫలితాలివ్వలేదు. మనేసార్‌లో స్వతంత్ర అభ్యర్థి డా.ఇందర్‌జీత్ యాదవ్, బిజెపి రెబెల్ నాయకుడుగెలిచారు. దీనితో మొత్తం తొమ్మిది మేయర్ స్థానాలు గెలుచుకున్నా పదోస్థానం కూడా బిజెపి తమ పరిధిలోనిదేనని చెపుతున్నారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ విజయోత్సవ వేడుకలు నిర్వహించి ప్రజలు ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వానికే మద్దతుచెపుతున్నారని రుజువు అయిందని, రాష్ట్రప్రజలకు తాను హృదయపూర్వక కృతజ్ఞతలు చెపుతున్నాని నాయబ్‌సింగ్ వెల్లడించారు. స్థానిక సంస్థల్లో విజయం కూడా బిజెపిదే కావడంవల్ల నరేంద్రమోడీ లక్ష్యం వికసిత్ భారత్, అభివృద్ధిచెందిన భారత్ సాధనకు ఈ ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం దోహదం చేస్తుందని అన్నారు.హర్యానా విద్యాశాఖమంత్రి మహీపాల్‌ధండా రాష్ట్రంలో మరింతగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రజల తీర్పునకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అసెంబ్లీఎన్నికల్లో ఓటమి పాలయిన కాంగ్రెస్ పార్టీ ఈసారి స్థానిక ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. ఈసారి కూడా కాంగ్రెస్ పరంగా అందరు అభ్యర్థులను పోటీకి దించినా ఫలితం లేకపోయింది. గురుగ్రామ్ మేయర్‌కోసం గట్టిపోటీ ఇచ్చినా బిజెపికే దక్కింది. అంతేకాకుండా బిజెపి రాష్ట్రంలో కీలక నాయకులు అందరినీ దించింది. రాజస్థాన్ సిఎం, ఢిల్లీ సిఎం రేఖా గుప్తాలను కూడా ప్రచారానికి దించారు. కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ మాజీ డిప్యూటి సిఎం సచిన్‌పైలట్; దీపీందర్‌సింగ్ హూడాలతోనే ప్రచారం నెగ్గుకొచ్చింది. అయినా ఫలితాలు ఏకపక్షంగానే అన్నింట్లోనూ బిజెపియే గెలిచింది. గురుగ్రామ్‌లో ప్రస్తుతమేయర్ రాజ్‌రాని కాంగ్రెస్‌కు చెందిన సీమా పహూజాను లక్షోట్లపైచిలుకు మెజారీటతో గెలిచారు. రోహ్‌తక్ మేయర్ సీటులో కూడా కాంగ్రెసక్ష ఓటమి పాలయింది. పంచముఖ పోటీ వచ్చినప్పటికీ బిజెపికే పట్టం కట్టారు. ఇక్కడ ఈ రెండుపార్టీలతోపాటు ఆఫ్, ఐఎన్ఎల్డీ, స్వతంత్రులమధ్య పోటీ జరిగింది. బిజెపికి చెందిన రామ్ అవతార్ లక్ష ఓట్లతో గెలిస్తే కాంగ్రెస్ సూరజ్‌మల్ కిలోయి 45వేల ఓట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బిజెపి అంబాలా, ఫరీదాబాద్‌లలోకూడా గెలిచింది. షైలజా సచ్‌దేవ మేయర్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అమిషా చావ్లా 20,487 ఓట్లతో ఓటమి చవిచూస్తే ఫరీదాబాద్‌లో పర్వీన్ జోషి కాంగ్రెస్‌కు చెందిన లతారాణిని ఓడించారు. అదేవిధానంలో హిసార్,కర్నాల్ పానిపట్ లలోకూడా బిజెపిఅభ్యర్థులేగెలిచారు. హిసార్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కృషన్ సింగ్లాను ప్రవీన్ పోప్లి ఓడించగా కర్నాల్‌లో బిజెపి రేణు బాలాగుపాత కాంగ్రెస్‌అభ్యర్థి మనోజ్ వాధ్వాను ఓడించారు. పానిపట్‌లో బిజెపి కోమల్‌సైని కాంగ్రెస్ అభ్యర్థి సవితా గార్గ్‌ను చిత్తుచేసారు. సీనియర్ బిజెపినేత రాజీవ్‌జైన్ కాంగ్రెస్‌కు చెందిన కోమల్ దీవాన్‌తో పోటీపడి సోనిపట్‌లో గెలిచారు. యమునానగర్‌లో బిజెపి సుమన్ కాంగ్రెస్‌కు చెందిన కిర్నాదేవిని ఓటమి పాలుచేసారు.

## బంగ్లాలో మాజీ ప్రధాని

# హసీనా ఆస్తులు సీజ్



**ఢాకా, మార్చి 12:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్‌లో ఉన్న హసీనా ఆస్తులతోపాటు ఆమె కుటుంబసభ్యుల ఆస్తులను సీజ్ చేయాలని అక్కడి న్యాయస్థానం ఆదేశించింది. బంగ్లాలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకన్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు 5న హసీనా తన ప్రధానిపదవికి రాజీనామాచేసి దేశం వీడి ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అవినీతి నిరోధక సంఘం డిప్యూటి డైరెక్టర్ మోనిరుల్ ఇస్లాం హసీనా ఆస్తులు సీజ్‌చేసేందుకు ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై మంగళవారం మెట్రోపాలిటన్ సీనియర్ ప్రత్యేక న్యాయమూర్తి జాకీర్ హుస్సేన్ విచారణచేసి హసీనాకు చెందిన సుధాసదన్ ఇంటితో సహా ఆమె కుటుంబ సభ్యులు ఆస్తులు సీజ్‌చేసేందుకు ఉత్తర్వులు జారీచేసారు. హసీనా భర్త, దివంగత అణుశాస్త్రవేత్త ఎంఎ వాజెద్ మియాకు సుధామియా అనే మరోపేరుంది. దీనితో ఆమె ఇంటికి సుధాసదన్ అని పేరుపెట్టుకున్నారు.

ఈ నివాసంలో హసీనా కొడుకు సాజిద్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ వుతుల్, సోదరి షేక్ రెహానా, ఆమె కుమార్తెల ఆస్తులు కూడా ఉన్నాయి. వీరిపై ప్రయాణ నిషేధాన్ని విధించారు. హసీనా ఆమె కుటుంబసభ్యులకు చెందిన 124 బ్యాంకు ఖాతాల జప్తునకు ఆదేశించింది. వీటిల్లో సుమారు 600 కోట్ల టాకావరకూ ఉన్నట్లు తేల్చారు. హసీనా దేశం వీడినతర్వాత మహ్మద్‌యూనస్ నేతృత్వంలోని తాత్కాలి ప్రభుత్వం హసీనాతోపాటు ఆమె హయాంలోని మాజీ మంత్రులు, సలహాదారులు పలువురు అధికారులు మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారంటూ కేసులునమోదు చేసారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేర విచారణట్రిబ్యునల్ అరెస్టువారంట్లు జారీచేసింది.ఆమెను అప్పగించాలని తాత్కాలికప్రభుత్వం భారత్‌కు లేఖరాసింది.



## భారత్‌పర్యటనకు వస్తున్న జెడివాన్స్, ఉష చిలుకూరి

**న్యూయార్క్, మార్చి 12:** అమెరికా ఉపాధ్యక్షుడు జెడీవాన్స్ త్వరలోనే భారత్ పర్యటనకు వస్తునన్నట్లు సమాచారం. భార్య ఉష చిలుకూరితో కలిసి ఈనెలాఖరు లేదా వచ్చే నెల ఆరంభంలో భారత్‌కు రానున్నారని విశ్వసనీయ వర్గాలకథనం. ఉపాధ్యక్ష బాధ్యతలు అందుకున్న తర్వాత వాన్స్ చేపడుతున్న రెండో విదేశీ పర్యటన ఇదే కానుంది. గత నెల ఆయన ఫ్రాన్స్ జర్మనీ దేశాలకువెళ్లారు. తెలుగుమూలాలున్న ఉష సెకండ్‌లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రానుండటం ఇదే తొలిసారి. ఉష చిలుకూరి అమెరికాలో పుట్టిన తెలుగమ్మాయి అన్న సంగతి తెలిసిందే. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణజిల్లా పామర్రుకు దగ్గరల్లోని ఒక కుగ్రామం. తల్లితండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికాకు వెళ్లిపోయారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషాచిలుకూరి పుట్టి పెరిగారు. యేల్ వర్సిటీనుంచి చరిత్రలో బ్యాచిలర్‌డిగ్రీ, కేంబ్రిడ్జి యూనివర్సిటీనుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేసారు. న్యాయ సంబంధమైన విభాగాల్లో సుదీర్ఘకాలం పనిచేసారు. యేల్‌లో ఉషా, జెడవాన్స్‌లు తొలిసారి కలుసుకున్నారు. వారి పరిచయం ప్రేమగామారి2014లో కెంటకీలో వారుఒక్కటయ్యారు. హిందూ సాంప్రదాయంలో వీరి వివాహం జరిగింది. ముగ్గురు సంతానం.రాజకీయాల్లో వాన్స్‌కు ఉష అడుగడుగునా అండగా నిలిచారు. గత ఏడాది ఎన్నికల సమయంలో కూడా వాన్స్ తరపున చురుగ్గాప్రచారంచేసి ఆమె మీడియా దృష్టిని ఆకర్షించారు.

# నా హయాంలోనే మహిళల సంక్షేమానికి కృషి

## 2005కు ముందు మహిళలు వీధుల్లోకి రాలేని పరిస్థితి

### నితీశ్ వ్యాఖ్యలపై మండిపడిన మాజీ సిఎం రబ్రీదేవి



**పాట్నా, మార్చి 12:** అసెంబ్లీఎన్నికలకు సమాయత్తం అవుతునన బీహార్‌లో రాజకీయ పార్టీల మధ్య వాడివేడి విమర్శలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, రాష్ట్రీయ జనతాదళ్ నేత రబ్రీదేవిల మధ్య పదునైన మాటల యుద్ధం కొనసాగుతోంది. మండలిలో కుమార్, ఆర్జెడి మాజీ సిఎం బీహార్ మహిళలకోసం ఏమీచేయలేదని విమర్శించారు. లాలూయాదవ్, ఆర్జెడిల పాలనలో మహిళలకోసం ఏమీ చేయలేదన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. ఆయన పదవి నుంచి దిగిపోయేముందు ఆయన భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రినిచేసారని అదికూడా పదవిని కాపాడుకోడానికేనని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా అరెస్టు వారంట్లు రావడంతో తప్పని పరిస్థితుల్లోనే సిఎం పదవిని వీడినట్లు చెప్పారు. దీనిపై ఆర్జెడి అధినేత్రి మాజీ సిఎం మండిపడ్డారు. నితీశ్ వ్యాఖ్యలను చూస్తుంటే ఆర్జెడిహయాంలో మహిళలు వీధుల్లో నగ్నంగా తిరిగారా అని ప్రశ్నించారు. మండలిలో విపక్షనేత రబ్రీదేవి నితీశ్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఆర్జెడినుంచి విడిపోయిన మిత్రుడు నితీశ్‌కుమార్ మండిపడటాన్ని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్జెడిహయాంలో ప్రజలు సాయంత్రం అయితే చాలు వీధుల్లో తిరిగేందుకు భయపడేవారని ఇపుడు రాత్రి పదిగంటలు దాటినా తిరగగలుగుతున్నారని ఎద్దేవాచేయడాన్ని ఆమె తీవ్రనిరసన వ్యక్తంచేసారు. దీనితో నితీష్‌కుమార్‌ను భాంగ్రి అని వ్యాఖ్యలుచేసిన రబ్రీదేవి భంగు సేవించి అసెంబ్లీకి వచ్చే ముఖ్యమంత్రి మహిళలపట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఆయన మహిళలను అవమానిస్తున్నారని, 2005కు ముందు మహిళలు బీహార్‌లో దుస్తులు వేసుకోగలిగారా అన్న ట్లుగా నితీశ్ వ్యాఖ్యలున్నాయని, అయితే నితీశ్ కుమార్ కుటుంబ సభ్యులు నగ్నంగా తిరిగారా అని తాను సిఎంను అడుగుతున్నాని రబ్రీదేవి ఆగ్రహంవ్యక్తంచేసారు. తమ హయాంలో వెనకబడిన తరగతులకు ఏంచేసామన్నది బీహార్ ప్రజలకు తెలుసునన్నారు. జెడియులోని కొందరు పార్టీనాయకులు కుమార్‌ను రెచ్చగొట్టి ఈ వ్యాఖ్యలు చేయిస్తున్నారని, వారే సిఎంకు ఏంమాట్లాడాలన్నది బోధిస్తున్నారని ఆతని పార్టీలో నాయకులవల్లనే ప్రజల్లో చులకన అయిపోయారని మండిపడ్డారు. బీహార్‌రాష్ట్రానికి తొలిసిఎం మా తల్లి రబ్రీదేవి అని నితీష్‌కుమార్ పదవికోసం పదేపదేపాకులాడే వ్యక్తి అని ఆ దేవుడు ఆయనకు సత్వరమే స్వాంతన చేకూర్చాలని ఆకాక్షిస్తున్నట్లు చెప్పారు. 1990ల్లో నితీష్‌కుమార్ జెడియు రాజకీయాల్లో కీలకంగా నిలిచారు. యాదవ్ మనిషిగా కొనసాగిన నితీశ్ ఆతర్వాత విడిపోయిసొంతంగా జడియు పెట్టుకున్నారు.

2005లో ముఖ్యమంత్రి కాగలిగారు. తన రాజకీయ ప్రత్యర్థితో మళ్లీ 2015 ఎన్నికల్లో టైఅప్ పెట్టుకుని మెజార్టీతో గెలిచారు. ఎన్నికలనంతరం రెండేళ్లకు కుమార్ కూటమినుంచి బయటకు వచ్చి బిజెపితో కలిసి మళ్లీ సీఎం కాగా జెడియు బిజెపి కలిసి 2020 ఎన్నికల్లో పోటీచేసాయి. కుమార్ రెండేళ్లపాటు నలిగిపోయి మళ్లీ విపక్ష కూటమికి వెళ్లిపోయారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోజెడియు చీఫ్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వచ్చేసారు. మళ్లీ బిజెపి ఆయనకు మద్దతివ్వడంతో తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఆశించే అభ్యర్థులు తప్పనిసరిగా తమిళం నేర్చుకోవాలి

## - మద్రాస్ హైకోర్టు



**చెన్నై, మార్చి 12:** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా సూత్రం అమలును రాష్ట్రంలోని రాజకీయ, సినీ ప్రముఖులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తమిళ భాషలో నిర్వహించిన పరీక్షలో విఫలమైనందున తనను తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగం నుంచి తొలగించిందని ఆరోపిస్తూ ఎం.జయకుమార్ అనే వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. తన తండ్రి నావికాదళంలో పని చేస్తుండడం వల్ల తాను సిబిఎస్‌ఇ పాఠశాలల్లో చదివానని, అందువల్ల తమిళం నేర్చుకోవడానికి వీలుపడలేదని పేర్కొన్నాడు. కాగా న్యాయస్థానం అతడి పిటిషన్‌ను తోసిపుచ్చింది. తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే అభ్యర్థులు తప్పనిసరిగా తమిళం రాయడం, చదవడం నేర్చుకోవాలని మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళం తప్పనిసరి అని న్యాయస్థానం పేర్కొంది. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి పని చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులకు మాతృభాష అయిన తమిళం తెలియకపోతే రోజువారీ పనులను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర భాష వచ్చి ఉండాలని లేకపోతే వారు తమవిధులను సమర్ధవంతంగా నిర్వహించలేరని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ కేసును ఆరు నెలలపాటు వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో భాషా యుద్ధం తీవ్రమవుతున్న సమయంలో కోర్టు ఈవ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. తమిళభాషకు, రాష్ట్రానికి, ప్రజలకు నష్టం కలిగించే చర్యలను అనుమతించబోమని స్టాలిన్ పేర్కొన్నారు. దీనిపై గత కొన్ని రోజులుగా కేంద్రం, తమిళనాడు రాష్ట్రానికి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

# గ్రూపులుగా విడిపోయి మిలిటెంట్లు హైజాక్

## 9 బోగీల్లో ప్రయాణీకుల మధ్యనే ఆత్మాహుతి బాంబర్లు

### 200 మందికిపైగా ప్రయాణీకులు వేర్వేరు ప్రాంతాల్లో నిర్బంధం

**కరాచి, మార్చి 12:** బెలూచిస్తాన్ వేర్పాటువాదులు కిడ్నాప్‌చేసిన జాఫర్‌ఎక్స్‌ప్రెస్‌ను విడిపించడం ఆపరేషన్ పాక్ టీమ్‌లకు కష్టంగానే మారింది. మిలిటెంట్లు ఆత్మాహుతి దాడులకు సిద్ధమై బాంబులను శరీరాలకు అమర్చుకుని ప్రయాణీకుల వద్దకు చేరడం భద్రతా దళాలకు సవాల్‌గా నిలిచింది. ప్రయాణీకులను వారు మానవ కవచాలుగా మార్చుకున్నట్లు పాక్‌భద్రతా దళాలు చెపుతున్నాయి. 48గంటలపాటు వారి డిమాండ్ పరిష్కారానికి గడువు ఇచ్చారు. ఇప్పటికే మిలిటెంట్లు రైల్వే పట్టాలను పూర్తిగా పేల్చేసారు. వైమానిక దాడులు ఆపేయాలని బలోచ్ మిలిటెంట్లు హెచ్చరించారు. తమవద్ద ఉన్న బందీలు ప్రాణాలు పోతాయన్నారు. మాజీద్‌బ్రిగేడ్; ఎస్టీవోఎస్, ఫతేస్క్వాడ్, జైరాబ్ యూనిట్లకు చెందిన ఫైటర్లు సైనికదళాలను ప్రతిఘటిస్తున్నాయి. ఎలాంటి సైనికచర్య చేపట్టినా వినాశకర పరిణామాలు ఉంటాయన్నారు. బందీల్లో పాక్ ఆర్మీ కెప్టెన్ ర్యాంక్ అధికారి ఉన్నాడు. ఆతడితో పాటు కొందరు పారామిలిటరీ సిబ్బంది కూడా ఉన్నారు. బందీల్లో పాక్ భద్రతా సిబ్బంది, పాజంబ్ వాసులనే బలోచ్‌మిలిటెంట్లు లక్ష్యంగా చేసుకున్నారు. హైజాక్‌ప్రాంతం పర్వతప్రాంతం కావడంతో పాక్ సైన్యానికి ప్రతికూలం అయింది. చిన్నచిన్న గ్రూపులుగావిడిపోయి వారిని గుర్తించి మట్టుపెట్టడంకూడా ఇబ్బందిగానే ఉంది. అలాగే మిలిటెంట్లు శాటిలైట్‌ఫోన్లు వాడుతున్నట్లు తేలింది. సూత్రదారులు మాత్రం ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నారు. ఇదిలాఉంటే వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాక్ ప్రభుత్వం వెల్లడించింది. క్వెట్టానుంచి ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ వెళుతుంగా మార్గ మధ్యంలో ఈ హైజార్ చోటుచేసుకుంది. మొత్తం తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణీకులున్నారు. మిలిటెంట్లుగ్రూపులుగా విడిపోవడంతో ఆపరేషన్ కష్టం అవుతోంది. మొత్తం 70నుంచి 80మంది వేర్పాటువాదులు పాల్గొన్నారని అంతర్గత వ్యవహారాల మంత్రి తెలిపారు.

## ఢిల్లీ ఎల్జీపై కేసుల ఉపసంహారణ!



**న్యూఢిల్లీ, మార్చి 12:** దేశ రాజధాని ఢిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. గతంలో లెఫ్టినెంట్ గవర్నర్ ఢిల్లీ ప్రభుత్వం మధ్య పలు విషయాల్లో వివాదాల కారణంగా నమోదైన కేసులను ఉపసంహరించుకునేందుకు సిఎం రేఖా గుప్తా నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్లు నజీబ్‌జంగ్, అనిల్ బైజల్, వికె సక్సేనా మధ్య కొన్ని అంశాలపై అభిప్రాయాలు కుదరలేదు. విభేదాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్, ఢిల్లీ జల్ బోర్డు నిధులు, అల్లర్ల కేసులో న్యాయవాదుల నియామకం, విదేశాల్లో ఉపాధ్యాయ శిక్షణ, యమునానది కాలుష్యంపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు ఇలా తదితరవిషయాల్లో గవర్నర్లు, ప్రభుత్వం మధ్య వివాదాలుతలెత్తాయి.గవర్నర్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగిస్తున్నారంటూ నాడు సిఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ఆరోపించారు. అతిశీ హయాంలోనూ ఇదేజరిగింది. ఈ నేపథ్యంలోనే గవర్నర్లకు వ్యతిరేకంగా కేసులు నమోద య్యాయి. వారికి వ్యతిరేకంగా ఉన్న కేసులు, న్యాయపరమైన చిక్కులను విప్పేందుకు బిజెపి ప్రభుత్వం యోచిస్తోంది. కేసులను ఉపసంహారించేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# బోగస్ ఉద్యోగుల రికార్డుతో 2.2 మిలియన్ డాలర్లు కైంకర్యం

## షాంఘై టెక్‌సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ నిర్వాకం

**బీజింగ్, మార్చి 12:** కంపెనీలో 22 మంది బోగస్ ఉద్యోగులను సృష్టించి మానవవనరుల విభాగం మేనేజర్ మొత్తం 2.2 మిలియన్ డాలర్లు కొట్టేసిన సంగతిని కంపెనీ ఆలస్యంగా గుర్తించింది. అసలు ఉద్యోగులే లేకుండా 22 మందిని బోగస్ ఉద్యోగులను సృష్టించి హెచ్‌ఆర్ మేనేజర్ ఈనిర్వాకానికి పాల్పడినట్లు తేలింది. తాత్కాలిక వర్కర్లుగా వీరిని సృష్టించారు. ఒక టెక్ సంస్థలో పనిచేసిన హెచ్‌ఆర్‌మేనేజర్ తానే ఉద్యోగుల నియామకాలు, జీతాల చెల్లింపులు పర్యవేక్షిస్తుండటంతో సులువుగా బోగస్ పనులుచేసినట్లు తేలింది. చైనాలోని షాంఘై టెక్‌కంపెనీ మేనేజర్ యాంగ్ ఒక బోగస్ ఎంప్లాయీ రికార్డును తయారుచేసింది. సన్ పేరిట జీతాల చెల్లింపుల కోసం దరఖాస్తుచేసాడు. ఆ తర్వాత ఆతడు ఆనిధులను బ్యాంక్ కార్డుకు బదలీచేసి మొత్తం తన నియంత్రణలోనే ఉంచుకున్నాడు. అయితే తనపేరున కాకుండా వేరొకరిపేరిట ఈ నిర్వాకానికి పాల్పడ్డాడు. సన్ జీతండిపాజిట్ ఎందుకు చేయలేదన్న అంశంపై విచారణ ప్రారంభించిన లేబర్ సర్వీసెస్‌కంపెనీ యాంగ్ ఇందుకు బాధ్యం చేసినట్లు తేలింది. అంతేకాకుండా 2014నుంచి కూడా యాంగ్ బోగస్ ఉద్యోగుల రికార్డు కొనసాగిస్తూ నిధులను కాజేస్తున్నట్లు కూడా గుర్తించారు. మొత్తం 16 మిలియన్ల యువాన్లు అంటే భారతీయ కరెన్సీలో 19కోట్ల 22 లక్షల 42 వేల 560రూపాయలు కొట్టేసాడని తేలింది. జీతాలు, ఇతర పరిహారాల రూపంలో ఈమొత్తం కాజేసినట్లు తేలింది. అయితే ఈ ఘోస్ట్‌ఉద్యోగుల ఒక్కొక్కరి జీతభత్యాల వివరాలు మాత్రం వెల్లడించలేదు. 2022లో ఈకుంభకోణం బయటపడింది. సన్‌పై నిఘా ఉంచిన కంపెనీ ఖచ్చితమైన హాజరు రికార్డును కొనసాగించడం సమయానికే జీతాల చెల్లింపులు అందుకుంటున్నట్లు తేలింది. అయితే ఈ పేరుగల వ్యక్తిని ఎప్పుడూ ఆఫీసులో చూడలేదు. రికార్డులు, బ్యాంకు లావాదేవీలను పరిశీలించిన తర్వాత యాంగ్స్ ఎనిమిదేళ్లపాటు ఘోస్ట్ ఉద్యోగులను కొనసాగించినట్లు తేలింది. ఈమోసం కేసులో రుజువు అయితే యాంగ్‌కు పదేళ్లజైలు శిక్షపడుతుంది. ఆయనకున్న హక్కులన్నింటినీ తొలగించి ఏడాదిజీతం జరిమానాగాచెల్లించాల్సి ఉంటుంది. అలాగే వీటితోపాటు తానుకాజేసిన 1.1 మిలియన్ యువానుల సొమ్ము వెనక్కి ఇవ్వాలి. యాంగ్ చాలా ఘటికుడని కంపెనీనుంచి ఎంతో సొమ్ము దోచేసాడని, నిజమైన ఉద్యోగులు జీతాలురాక ఇబ్బందులు పడుతున్నారని నెటిజన్లు కామెంట్లు కుమ్మరించారు.

# 27 మంది హైజాక్ ఉగ్రవాదుల హతం



**బలోచిస్తాన్, మార్చి 12:** పాకిస్థాన్‌లోని బలోచిస్తాన్‌లో జాఫర్‌ఎక్స్‌ప్రెస్ రైలుహైజాక్ చేసిన సంఘటనలో 27 మంది ఉగ్రవాదులను పాక్ ఆర్మీ మట్టుపెట్టింది. సుమారు 155 మందిప్రయాణీకులను ఆ రైలునుంచి రక్షించారు. మస్కఫ్ టన్నెల్ వద్ద ఆ రైలును దుండగులు అడ్డుకున్నారు. ట్రాక్‌ను పేల్చి డ్రైవర్‌ను షూట్ చేసి రైలును ఆపివేసారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. క్వెట్టానుంచి పెషావర్ రైలు బయలుదేరిన సమయంలో సుమారు 450 మందికిపైగా ప్రయాణీకులున్నారు. తాజా ఆపరేషన్‌లో పది మంది భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. చివరి మిలిటెంట్‌ను హతమార్చేవరకూ ఆపరేషన్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. పంజాబ్‌సింధ్ ప్రాంతాల నుంచి బలోచిస్తాన్ వెళ్లే అన్ని రైళ్లను రెస్క్యూ ఆపరేషన్‌వల్ల రద్దుచేసినట్లు పాకిస్తాన్ రైల్వే వెల్లడించింది.

బుధవారం జాఫర్‌రైలునుంచి 57 మందిని రక్షించామని, వారిని క్వెట్టాకు తరలించామన్నారు. మరో 23 మంది ప్రయాణీకుల్ని మ్యాచ్‌కు పంపించారు. భద్రతా దళాలు రెస్క్యూ ఆపరేషన్‌చేపట్టాక మిలిటెంట్లు చిన్న గ్రూపులుగా విడిపోయారన్నారు. ముందు మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చివేసారన్నారు. ఆఫ్ఘన్‌లో ఉన్న మాస్టర్‌మైండ్‌తో హైజాక్ నిందితులు టచ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాంబులతో ట్రాక్‌పేల్చివేసిన తర్వాత మస్కఫ్ టన్నెల్‌కు సమీపంలో రైలు ఆగిపోయింది. ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ బోర్డర్ సమీపంలో ఉనన పర్వత ప్రాంతాల్లో రైలును ఉగ్రవాదులు అధీనంలోకి తీసుకున్నారు.

# 'పిల్లల్ని కనండి.. కానీ ఎక్కువ మందిని వద్దు..'

## సామూహిక వివాహ వేడుకలో తమిళనాడు డి.సిఎం ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, మార్చి 12:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. 2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో, అసెంబ్లీలో సీట్లుండేలా చూసే ప్రక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా జననాల రేటును నియంత్రిస్తూ వస్తున్నాయని దీని మూలంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర జనాభా 7 కోట్లు కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం 100కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం చూస్తే రాష్ట్ర జనాభా కూడా అధికంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ నవ దంపతులు అత్యవసరంగా పిల్లల్ని కనాలనికోరిన విషయం తెలిసిందే.

13-3-25 TERA PAGE 8.qxd/p:13-3-25 TERA PAGE 8.qxd 1/1/02 7:33 AM Page 1



# 'ది సస్పెక్ట్' ట్రైలర్ లాంచ్

రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ కీలక పాత్రల్లో నటించిన సినిమా ది సస్పెక్ట్. ఈ చిత్రాన్ని టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా దర్శకుడు రాధాకృష్ణ



రూపొందించారు. ది సస్పెక్ట్ సినిమా ఈ నెల 21న ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర మరియు తెలంగాణలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా, ప్రొడ్యూసర్ పద్మినీ నాగులపల్లి మాట్లాడుతూ, ది సస్పెక్ట్ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. ఈ మూవీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా. ఆర్టిస్టులు అందరూ బాగా పర్ఫార్మ్ చేశారు. దర్శకుడు రాధాకృష్ణ ఎంతో ప్యాషన్‌తో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ది సస్పెక్ట్ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ది సస్పెక్ట్ మూవీ ట్రైలర్ నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ప్రొడ్యూసర్ కిరణ్ నాకు ఎప్పటి నుంచో స్నేహితులు. ఆయన ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడమే కాదు మంచి క్యారెక్టర్ లో నటించారు. పెద్ద సినిమాలు జీరో కలెక్షన్స్ చేసినవి ఉన్నాయి. చిన్న చిత్రాలు అద్భుతంగా ఆదరణ పొందినవీ ఉన్నాయి. ది సస్పెక్ట్ సినిమా చిన్న చిత్రాల్లో పెద్ద విజయం సాధించాలి. ఈ సినిమా విజయం సాధిస్తే రాధాకృష్ణ లాంటి దర్శకులకు మరిన్ని అవకాశాలు వస్తాయి. ఇలాంటి సినిమాలకు మంచి లాభాలు రావాలి. మీరంతా ది సస్పెక్ట్ చిత్రానికి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ది సస్పెక్ట్ సినిమాతో ఆ కల నెరవేరింది. నా స్నేహితుడు వీఎన్ ఆదిత్య మా మూవీ ఈవెంట్‌కు రావడం ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. రాధాకృష్ణ చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. రాధాకృష్ణే ఈ సినిమాకు అన్నీ తానై రూపొందించాడు. యాక్టింగ్ లో ట్రెనింగ్ తీసుకుని ఈ చిత్రంలో ఒక రోల్ చేశాను. ఈ మూవీలో అంతా కొత్తవాళ్లే అయితే వాళ్లకు నటనలో స్టేజీ ఎక్స్‌పీరియన్స్ ఉంది. వాళ్లంతా బాగా నటించారు. ది సస్పెక్ట్ సినిమా మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ, ది సస్పెక్ట్ సినిమాలో సాంగ్ లాంచ్ నా చేతుల మీదుగా చేయడం సంతోషంగా ఉంది. మూవీ ట్రైలర్ చాలా బాగుంది. దర్శకుడు వీఎన్ ఆదిత్య ఈ సినిమాలో పాట రాయడం విశేషం. ఈ సినిమా కిరణ్‌కి మంచి పేరు డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ, మా సస్పెక్ట్ సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సినిమా చేసేందుకు పడే కష్టం చిన్న చిత్రానికైనా పెద్ద చిత్రానికైనా ఒక్కటే. మేము ఈ సినిమాను అందరికీ నచ్చేలా మంచి సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్‌గా రూపొందించాం. ఒక అమ్మాయి హత్యకు కారకులైన వారిని పట్టుకునే క్రమంలో సాగే చిత్ర మిది.

తెర

# 'రాబిన్‌హుడ్' మీట్ ది ప్రెస్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యం లో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ, మార్చి 28న రాబిన్‌హుడ్ వస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన మూడు పాటలు చాలా పెద్ద హిట్ అయ్యాయి. దిల్ రాజు వల్ల ఆ వర్డ్ పాపులర్ అయింది కాబట్టి ఆయనకి థాంక్స్ చెప్తున్నాను. జీవి ప్రకాష్ చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. సినిమాకు పని చేసిన టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. డైరెక్టర్ వెంకీ నేను సినిమా చూసుకున్నాం. ఈ సినిమా మా కెరీర్ హ్యూజ్ మూవీ కాబోతుందని చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పగలను. నా బర్త్ డే మార్చ్ 30. ఈ సినిమా వచ్చేది మార్చి 28. డైరెక్టర్ వెంకీ ఈ సినిమాతో నాకు బిగెస్ట్ బర్త్ డే గిఫ్ట్ ఇవ్వబోతున్నారు. భీష్మకి డబల్ ఎంటర్టైన్మెంట్ ఈ సినిమాలో ఉంటుంది. నేను, శ్రీలీల, రాజేంద్ర ప్రసాద్ వెన్నెల కిషోర్ మా సీన్స్ చాలా ఎక్స్ట్రార్డినరీగా వచ్చాయి. పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకుంటారు. చాలా క్లీన్ కామెడీ ఉంటుంది. ఎక్కడ అసభ్యకరమైన మాట ఉండదు. ఇంత ఆర్గానిక్ కామెడీ ఈ మధ్యకాలంలో నేనెక్కడ చూడలేదు. ఇంత మంచి స్క్రిప్ట్ రాసిన డైరెక్టర్ వెంకీకి థాంక్యూ. మార్చి 28న వెంకీ కుడుముల విశ్వరూపం చూడబోతున్నారు. నాకు శ్రీలీలకు ఈ కనిమ ఒక హిట్ కపుల్ లా నిలబడుతుందనే కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మైత్రి మేకర్స్ లేక పోతే ఈ సినిమా ఇంత క్వాలిటీగా వచ్చేది కాదు. మైత్రీ మూవీ మేకర్‌కి థాంక్యూ వెరీ మచ్ మైత్రి మూవీ మేకర్స్ ఇండియాలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్. ఈ సినిమాతో మరో సక్సెస్ చూడబోతున్నారు. మార్చి 28 థియేటర్స్‌లో కలుద్దాం. తప్పకుండా మీరు చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్ యూ. వెంకీ నుంచి కొరుకునే వినోదం ఇందులో వుంటుంది. చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. ఇది మీకు తప్పకుండా నచ్చుతుంది. నితిన్‌తో వర్క్ చేయడం సెకండ్ టైమ్. ఆయన చాలా సపోర్ట్ చేశారు, నా క్యారెక్టర్ గురించి కూడా కేర్ తీసుకు న్నారు. రాజేంద్రప్రసాద్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. ఇందులో ప్రతి ఎలిమెంట్ చాలా నచ్చింది. మైత్రీ మేకర్స్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమా తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది అన్నారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. తప్పకుండా బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. నా బెస్ట్ వర్క్ ఇదే. చాలా టైం దొరికింది. ఆ టైంని చాలా అద్భుతంగా వాడుకున్నాం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం మా ప్రొడ్యూసర్ నవీన్, రవి. ఎక్కడ రాజీ పడకుండా సినిమాని చాలా అద్భుతంగా నిర్మించారు. ఈ సినిమాకి బ్యాక్ బోన్ నితిన్ అన్న. ఈ సినిమా కథ నచ్చి సినిమా చేసిన శ్రీలీలకి థాంక్ యూ. నేను రాజేందర్ ప్రసాద్‌కి చిన్నప్పటి నుంచి పెద్ద ఫ్యాన్‌ని.



## స్టార్ హీరోయిన్‌గా 'ఐశ్వర్య మీనన్'

కేరళలో పుట్టి పెరిగిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్ తమిళ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. 2012లో కాదలిల్ సోదప్పువదు యెప్పడిలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయింది. తక్కువ సమయంలోనే కోలీవుడ్‌లో ఈ అమ్మడికి గుర్తింపు లభించింది. 2013 నుంచి వరుసగా తమిళ్ సినిమాలు చేస్తూ వస్తున్న ఐశ్వర్య మీనన్ పలువురు స్టార్ హీరోల సినిమాల్లో కనిపించి అక్కడ స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తమిళ్‌తో పాటు కన్నడ సినిమాలోనూ నటించే అవకా



శాన్ని ఐశ్వర్య మీనన్ సొంతం చేసుకుంది. తెలుగులో స్పై, భజే వాయు వేగమ్ సినిమాల్లో నటించడం ద్వారా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అయింది. సోషల్ మీడియాలో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఐశ్వర్య మీనన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తద్వార తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతూ ఉంటుంది. తాజాగా మరోసారి ఐశ్వర్య మీనన్ అందమైన ఫోటోలను షేర్ చేసింది. క్యూట్ ఐశ్వర్య మీనన్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎక్కువ స్కిన్ షో చేయకున్నా ఐశ్వర్య మీనన్ ఫోటోలు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి.

## 'అర్జున్ S/O వైజయంతి' ప్రి-టీజర్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయ శాంతి



పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తు న్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసిన ఈ మూవీ ప్రీటీజర్‌ను మార్చి14న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ మోడరన్ అవతార్‌లో కనిపించారు. ఫ్రెంచ్ గడ్డం, షేడ్స్‌తో, భారీ మైనింగ్ ల్యాండ్‌స్కేప్‌లో డైనమిక్‌గా వాక్ చేస్తూ రావడం అదిరిపోయింది. ఈ ప్రీటీజర్‌లో అఫీషియల్ టీజర్ విడుదల తేదీని కూడా రివీల్ చేస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అద్భుతమైన విజువల్స్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా అందించారు. సినిమా ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. మిగిలిన పార్ట్‌లు పూర్తయ్యాక, రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీవీరాజ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్ బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్ పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్ షో.

## 'అభినవ్' పోస్టర్, ట్రైలర్ రిలీజ్

శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు సంతోష్ ఫిల్మ్ నిర్మిస్తున్న బాలల చిత్రం అభినవ్ చేజ్డ్ పద్మ వ్యూహ. ఈ చిత్ర పోస్టర్ మరియు చిత్ర ట్రైలర్‌ను తెలంగాణా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సుధాకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సమాజ శ్రేయస్సు కోసం, లాభాపేక్ష లేకుండా ఈ చిత్రాన్ని భీమగాని సుధాకర్ నిర్మించడం అభినందనీయం. ఇలాంటి చిత్రాలకు ప్రభుత్వ సహకారం తప్పకుండా ఉంటుంది అన్నారు. డ్రగ్ మాఫియా విద్యార్థులను సైతం వదలడంలేదు. చిత్ర ట్రైలర్ ఎంతో ఇన్స్పైరింగ్‌గా ఉంది. గంజాయి మాఫియా, డ్రగ్ మాఫియా కబంధ హస్తాల్లో ఇరుకున్న గిరిజన అనాధ బాల కార్మికులను, హైదరాబాద్‌లోని ప్రముఖ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు యోగ మరియు ఆర్మీ శిక్షణ తీసుకొని గంజాయి మాఫియాను డ్రగ్ మాఫియాను ఎలా అంతం చేసారు అనే కథాంశంతో చిత్రం ఉంటుంది అన్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్. బాలల చిత్రం అయినా యాక్షన్ సన్నివేశాలతో బలమైన కథాంశంతో పూర్తిగా ఉత్కంఠ భరితంగా ఈ చిత్రం రూపొందించబడింది. దీనికి కథ మాటలు పాటలు, నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్. సంగీతం వందేమాతరం శ్రీనివాస్, ఎడిటర్ నందమూరి హరి. సారథి స్టూడియో సహకారంతో ఈ చిత్రాన్ని పూర్తి చేసినట్లు నిర్మాత తెలిపారు. తెలంగాణ విద్యార్థులకు అతి త్వరలో నూన్ షో గా థియేటర్లలో చిత్రం విడుదల చేయబోతున్నట్లు నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్ వెల్లడించారు.






# బ్యూటిఫుల్ లవ్ స్టోరీ 'కోర్ట్'

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ జగదీష్ సినిమా విశేషాలు విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**జగదీష్ ఈ కథ చేయడానికి మీకు స్ఫూర్తి?**

ఈ కథ ఫోక్సో యాక్ట్ నేపథ్యంలో ఉంటుంది. నిజజీవితంలో ఇలాంటి ఒక కేసుని నేను పరిశీలించాను. ఆ కేసు గురించి తెలుసుకున్నప్పుడు నిజంగా ఇలా కూడా ఉంటుందా అని సందేహంగా అనిపించింది. ఇలాంటి కేసులు ఇంకా చాలా ఉన్నాయని తెలిసింది. ఆ కేసులు అన్నిటిమీద కూడా రీసెర్చ్ చేశాను.

**నానికి కథ చెప్పడం ఎలా అనిపించింది?**

నానికి కథ చెప్పడం వెరీ హ్యాపీ మూమెంట్. ఆయనకి కథ చెప్పడానికి దాదాపు 8 నెలలు వెయిట్ చేశాను. ఫైనల్‌గా ఆయన కథ వినే మూమెంట్ వచ్చింది. దాదాపు రెండున్నర గంటల కథని సింగిల్ సిటింగ్‌లో విన్నారు. కథ మొత్తం విని నిల్చుని షేక్ హ్యాండ్ ఇచ్చి వెల్కమ్ టు వాల్ పోస్టర్ సినిమా అన్నారు. అది నా జీవితంలో హై మూమెంట్.

**చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు వచ్చాయి కదా ఈ సినిమా ఎంత ప్రత్యేకంగా ఉండబోతుంది?**

చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు చూసాం. కానీ ఒక లవ్ స్టోరీని కోర్ట్ రూమ్ డ్రామాగా ఎప్పుడు చూడలేదని భావిస్తు న్నాను. ఇందులో లవ్ స్టోరీ, కోర్ట్ రూమ్ డ్రామా చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

**ఫోక్సో చట్టం ఈ కథలో ఏమేరకు ఉంటుంది?**

ఫోక్సో చాలా ముఖ్యమైన ఆక్ట్. నిజానికి ఆ చట్టం గురించి బయట ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. దాని గురించి కొంచెం డీటెయిల్‌గా చెప్తే బాగుంటుందని అనిపించింది. అది ఈ సినిమాలో చూస్తారు.

**రోషన్ శ్రీదేవి క్యారెక్టర్స్ గురించి?**

ఈ సినిమాలో అన్ని పాత్రలని ఆడిషన్స్ చేసి తీసుకున్నాం. చందు పాత్ర ప్లే చేయడానికి రోషన్ చాలా తపనపడ్డాడు. సెలెక్ట్ అయిన తర్వాత తను చేసిన ఫాలోఅప్ అద్భుతం. చాలా ప్యాషన్ చూపించాడు. చందు పాత్రని త్వరగానే క్లోజ్ చేసాం కానీ జాబిల్లి పాత్ర కోసం చాలా సెర్చ్ చేసాం. ఒక తెలుగు అమ్మాయి కావాలి, కొత్తగా ఉండాలి, సరైన ఏజ్ కావలి, నటన తెలిసి ఉండాలి ఇలాంటి కాంబినేషన్ ఉన్న అమ్మాయి కోసం చూస్తున్నప్పుడు ఒక దశలో దొరకదేమో అనుకున్నాం. అలాంటి సమయంలో నా ఫ్రెండ్ ఒక ఇన్స్టా ప్రొఫైల్ పంపించాడు. అందులో రీల్స్ చూస్తున్నప్పుడు ఒక రీల్ లో తను జాబిల్లిలా కనిపించింది. అడిషనల్ చేసాం. ఆ క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది,

**ప్రియదర్శి క్యారెక్టర్ గురించి?**

ఈ సినిమా ఐడియా మొదటగా ప్రియదర్శికే చెప్పాను. ఆయనకి చెప్పిన తర్వాత ఈ సినిమాని నేనే చేస్తాను. ఇంకా ఎవరికీ చెప్పొద్దు అన్నారు. ఆయనకే చెప్పాను. ఆయనతోనే చేశాను. ప్రియదర్శితో నాకు చాలా క్లోజ్ అసోషియేషన్. చాలా ఫ్రెండ్లీగా వుంటాం. తనతో అన్నీ షేర్ చేసుకోగలను.

**శివాజీ క్యారెక్టర్ గురించి?**

శివాజీ మంగపతి క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ప్రతి ఫ్యామిలీలో అలాంటి ఒక క్యారెక్టర్ ఉంటుంది. ఇలాంటి ఒక సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరు మంగపతి అవుతారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ లా ఉంటుంది.

**టెక్నికల్‌గా సిన్మియా ఎలా వుంటుంది?**

ఈ కథ అనుకున్నప్పుడే టెక్నికల్ మంచి స్టాండర్డ్‌గా వుండాలని ఫిక్స్ అయ్యాం. విజయ్ బేబీతో ప్రూవ్ చేసుకున్నారు. ఈ సినిమాకి కూడా బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.

**పరిశ్రమలో మీ జర్నీ గురించి?**

ఇంతకు ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఊర్వశివో రాక్షసివో చేశాను, రారా క్రిష్ణయ్యా సినిమాలు చేశాను. ఓ షార్ట్ ఫిల్మ్ చేశాను. దానికి బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ వచ్చింది.

**ప్రొడక్షన్ సైడ్ సపోర్ట్ ఎలా వుంది?**

దీప్తి సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. ఏది ఎప్పుడు చేస్తే ఇన్ టైంలో ప్రాజెక్ట్ ఫినిష్ అవుతుందో అన్నీ పక్కాగా ప్లాన్ చేశారు. వాల్ పోస్టర్ సినిమాలో చేయడం నా అదృష్టం.

**నాని ఈ సినిమా ఖచ్చితంగా హిట్ అయి తీరుందని చెప్పడానికి కారణం?**

నాని సినిమా చూశారు. సినిమాపై ఆయనకి వున్న కాన్ఫిడెన్స్ అది. నాని సినిమా చూసి ప్రౌడ్ ఆఫ్ యూ జగదీశ్ అన్నారు. అది నాకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్.




# 'దిల్ రూబా' ప్రి రిలీజ్ ఈవెంట్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా దిల్ రూబా. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దిల్ రూబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రూబా సినిమా ఈ నెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్



డిజైనర్ సుధీర్ మాట్లాడుతూ, దిల్ రూబా ఒక యూత్ ఫుల్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్ టైనర్. రెండేళ్లపాటు ఈ సినిమా కోసం ప్యాషనేట్‌గా కష్టపడ్డాం. ఒక యంగ్ టీమ్ ప్యాషనేట్‌గా కష్టపడితే సినిమా ఎంత బాగా వస్తుందనేందుకు దిల్ రూబానే ఎగ్జాంపుల్ అన్నారు. డీవోపీ డేనియల్ విశ్వాస్ మాట్లాడుతూ, దిల్ రూబా చిత్రంలో పనిచేసిన అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్ రవికి, సారెగమాకు థ్యాంక్స్. ఈ సినిమాకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా గట్టిగా నిలబడింది ప్రొడ్యూసర్ రవి. ఆయనకు సినిమా అంటే ప్యాషన్. హీరో కిరణ్‌తో నేను ఎస్ఆర్ కల్యాణమండపం, క సినిమాలు చేశాను. ఆ రెండూ సక్సెస్ అయ్యాయి. ఈ థర్డ్ ఫిలిం దిల్ రూబా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. కొరియోగ్రాఫర్ జితు మాట్లాడుతూ, నేను కిరణ్ గారికి చేసిన ఫస్ట్ మూవీ దిల్ రూబా. ఈ చిత్రంలో అగ్గిపుల్లె సాంగ్‌కు కొరియోగ్రఫీ చేశాను. మాస్టర్ మీ డ్యాన్సింగ్ స్టైల్ బాగుంటుంది. మీరు ఎలాంటి స్టెప్స్ ఇచ్చినా చేస్తాను అని కిరణ్ ఎంకరేజింగ్‌గా చెప్పేవారు. ఆయన ఇచ్చిన కాన్ఫిడెన్స్‌కు థ్యాంక్స్ అన్నారు. కొరియోగ్రాఫర్ ఈశ్వర్ పెంటి మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాలో హే జింగిలీ పాటకు కొరియోగ్రాఫ్ చేశాను. ఈ పాటలో కిరణ్, రుక్సర్ డ్యాన్సింగ్ కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యింది. ఈ పాట చేసే అవకాశం ఇచ్చిన మా జూనియర్ పూరి జగన్నాథ్ మా డైరెక్టర్ విశ్వకరుణ్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు. డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, దిల్ రూబాకు ఈ టీమ్ ఎంతో కష్టపడ్డారు. కిరణ్ అన్నతో సహా మీ అందరి కష్టం మంచి రిజల్ట్ ఇస్తుందని నమ్ముతున్నా. సమ్మతమే సినిమా తర్వాత నేను కథలు రాసి ప్రయత్నాలు చేస్తుంటే కిరణ్ అన్న ఎంతో ధైర్యం చెప్పారు. పాజిటివ్ ఆటిట్యూడ్ ఉన్న కిరణ్ అన్నకు మంచే జరుగుతుంది అన్నారు.

13-3pg10.qxd/p:13-3pg10.qxd 1/1/02 7:48 AM Page 1





# టీమిండియాకు సవాళ్లు

## పునర్నిర్మాణంపై దృష్టి.. టెస్ట్ జట్టులో మార్పులు

## ప్రధాన కోచ్ గంభీర్‌కు ఇప్పుడే అసలు పరీక్ష

**న్యూఢిల్లీ:** రాబోయే రెండేళ్లలో భారత క్రికెట్‌లో కీలక మార్పులు జరగనున్నాయి. ఇదే సమయంలో మూడు అతి పెద్ద సవాళ్లు కూడా ఎదుర్కోవాల్సి రానుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు అసలు ఆట ఇప్పుడే మొదలైంది. గతేడాది జులైలో రాహుల్ ద్రవిడ్ రిటైర్ అయ్యాక గంభీర్ ప్రధానకోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ ఎనిమిది నెలల్లో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి అద్భుత విజయాలతో పాటు,6ఘోరమైన టెస్ట్ ఓటములు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు కోచ్‌గా గంభీర్ మొదటి దశ ముగిసింది. గంభీర్‌కి నిజమైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతోంది. ప్రధానంగా ఇంగ్లండ్‌లో రాబోయే టెస్ట్‌సిరీస్,భారత్ శ్రీలంకలో 2026 టీ20 ప్రపంచ కప్, దక్షిణాఫ్రికాలో 2027 వన్డే ప్రపంచ కప్‌కు సంబంధించి కీలక మార్పులు, నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గంభీర్ ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో బలమైన ที20 జట్టును నిర్మించాడు. ఎటాకింగ్ స్టైల్‌లో జట్టు అద్భుత విజయాలు నమోదు చేస్తోంది. దీంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా లేని లోటు కనిపించడం లేదు. అభిషేక్ శర్మ వంటి కొత్త ప్లేయర్ వెలుగులోకి వచ్చాడు. వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌తో బౌలింగ్ ప్రమాదకరంగా కనిపిస్తోంది.సంజుశాంసన్ ఫామ్ అందుకోవడం కలిసొచ్చే అంశం. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్‌తో బ్యాటింగ్ డెప్త్ మరింత పెరుగుతుంది. హార్దిక్ పాండ్య, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్, శివమ్ దూబే వంటి ఆల్ రౌండర్లు అదనపు బలంగా ఉన్నారు. అలాగే వన్డే క్రికెట్‌లో సవాళ్లు ఎదురుకానున్నాయి. దీంతో వన్డే జట్టుపై మరింత దృష్టి పెట్టాలి. రోహిత్, కోహ్లీ ప్రస్తుతానికి రిటైర్‌కావడంలేదు. కానీ 2027 నాటికి టీమ్‌ఇండియాకు కొత్త విధానం అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీలో గంభీర్ నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లపై ఆధారపడి ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు పరిమితం చేయగలిగాడు. కానీ దక్షిణాఫ్రికాలో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో భారీ స్కోర్‌లు నమోదవుతాయి. 2027 ప్రపంచకప్‌లో ఆడటం గురించి ఇప్పుడే చెప్పలేనని రోహిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దీంతో గంభీర్ బిసిసిఐ, సెలెక్టర్లను క్లియర్ రోడ్‌మ్యాప్ కోరనున్నాడు. పైగా భారతదేశ తదుపరి కెప్టెన్‌ను ఎంచుకోవడంపై మరో కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. శుభ్‌మాన్ గిల్ బలమైన వన్డే ఆటగాడు, వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ హార్దిక్ పాండ్యాకు నాయకత్వ అనుభవం ఉంది. కోచ్ వ్యూహాలను బాగా అనుసరిస్తాడు. ఆశిష్ నెహ్రా కోచింగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కి టైటిల్ అందించాడు. ఇక గంభీర్ ముందున్న అతిపెద్ద సవాలు టెస్ట్ జట్టును పునర్నిర్మించడం. ఇంగ్లాండ్‌తో కఠిన సిరీస్ రాబోతోంది. రోహిత్, జైస్వాల్, కోహ్లీ, కేఎల్ రాహుల్ ఆడితే? శుభ్‌మాన్ గిల్ పొజిషన్ ఏంటి? స్వింగ్ బౌలింగ్ కీలకమైన సిరీస్‌కు బుమ్రా, షమీ, సిరాజ్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంటారా? వంటి అంశాలపై ఫోకస్ చేయాలి. భారత మిడిల్ ఆర్డర్ బలహీనమైన అంశం. కరుణ్ నాయర్‌కు మరో అవకాశం లభిస్తుందా లేదా శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి రావాలా? వంటి కీలక నిర్ణయాలు గంభీర్ ముందున్నాయి.

### డబ్ల్యుపిఎల్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో..

# ఫలితంలేని 'రాయల్' గెలుపు

### 11 పరుగుల తేడాతో ముంబయి ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో చివరి గ్రూప్ మ్యాచ్‌లో వరుస పరాజయాలతో టోర్నీ నాకౌట్ రేసు నుండి నిష్క్రమించిన రాయల్ ఛాలెంజర్స్ ఎట్టకేలకు గెలిచింది. ముంబై వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 11 పరుగుల తేడాతో బెంగుళూరు గెలుపు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన బెంగుళూరు బ్యాటర్లు బ్యాటింగ్ కు స్వర్గధామమైన



ఈపిచ్‌పై పరుగుల పండుగ చేసుకున్నారు. ముఖ్యంగా కెప్టెన్ స్మృతి మంధాన ఫ్యాబ్యులస్ ఫిఫ్టీ (37 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టచ్ లోకి వచ్చి, ఫామ్‌చాటుకుంది.బౌలర్లలో హీలీ మథ్యూస్‌కు 2వికెట్లుదక్కాయి. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లు ఆడి, కేవలం 9 వికెట్లకు 188 పరుగులకు పరిమితమైంది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ మెరుపు ఫిఫ్టీ (35 బంతుల్లో69,9 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో స్నేహ్ రాణా మూడు వికెట్లతో రాణించింది. ఈ మ్యాచ్‌కు ముందే నాకౌట్ రేసు నుంచి తప్పుకున్న రాయల్ ఛాలెంజర్స్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఫ్రీగా ఆడింది. ముఖ్యంగా ఫామ్ కోల్పోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న స్మృతి తన బ్యాట్‌కు పదును పెట్టింది. ఆరంభం నుంచే బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. మరో ఓపెనర్ సబ్బినేని మేఘన (13 బంతుల్లో 26, 4 ఫోర్లు, 1 సిక్సర్) తగ్గేదేలే అంటూ దూకుడుగా ఆడింది. వీరిద్దరూ 22 బంతుల్లోనే 41 పరుగులు జోడించి తుఫాన్ ఆరంభాన్నిచ్చారు. ఆ తర్వాత ఎలీస్ పెర్రీ (49 నాటౌట్) కూడా కుదురుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. స్మృతి, పెర్రీ జోడీ మెరుగ్గా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, చకచకా పరుగులు సాధించారు. ఈక్రమంలో 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న స్మృతి ఆ తర్వాత ఔటయ్యింది. ఆ తర్వాత వచ్చిన రిచా ఘోష్ (36), జార్జియా వారెహామ్ (31) కూడా దూకుడుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో అమెలియా కెర్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా 200 పరుగుల ఛేజింగ్ చేస్తే, నేరుగా ఫైనల్లోకి వెళతామని సమీకరణం ముందున్న వేళ, ముంబైకి ఓపెనర్లు శుభారంభాన్నివ్వ లేకపోయారు. హీలీ (19), అమెలియా (9) త్వరగా పెవిలియన్ కు చేరారు. ఈ దశలో బ్రంట్ ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి, ఒత్తిడిని పెంచింది. అయితే మరో ఎండ్‌లో తనకు సహకారం అందించే వారు కరువయ్యారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ (20)తోపాటు మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడంతో ముంబైకి ఓటమి తప్పలేదు. చివర్లో సజీవన్ సాజన (23 నాటౌట్) రెండు సిక్సర్లతో ఆశలు రేపినా, ఆమె ఔటవడంతో ముంబై ఆశలు ఆవిరయ్యాయి. మిగతా బౌలర్లలో కిమ్ గార్త్, పెర్రీలకు 2 వికెట్లు, హీథర్ గ్రాహమ్, జార్జియ వారెహామ్‌లకు చెరో వికెట్ లభించింది. స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది.



### బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో..

# లక్ష్యసేన్ శుభారంభం

### మాళవిక ముందంజ.. ప్రణయ్ పరాజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్, మాళవిక బన్సోద్ విజయాలు సాధించి ముందంజవేయగా, హెచ్‌ఎస్ ప్రణయ్ పరాజయంతో ఇంటిబాట పట్టాడు. బర్మింగ్హామ్‌లో జరిగిన బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీ పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రపంచ 15వ ర్యాంకర్ లక్ష్యసేన్ 13-21, 21-17, 21-15తో ప్రపంచ 37వ ర్యాంకర్ లి యాంగ్ సు (చైనీస్ తైపీ)పై విజయం సాధించాడు. గంటా 15 నిమిషాల పాటు సాగిన పోరు తొలి గేమ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన లక్ష్యసేన్ హోరా హోరీగా సాగిన రెండో గేమ్‌లో 17-17తో సమంగా ఉన్న సమయంలో చైనీస్ తైపీ షట్లర్ తప్పిదాలతో వరుస పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభం నుంచే దూకుడు కనబర్చిన లక్ష్యసేన్. నెట్ గేమ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసి 11-9తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే పట్టువదలని చైనీస్ తైపీ షట్లర్ 15-15తో స్కోరు సమం చేశాడు. అక్కడి నుంచి విజృంభించిన లక్ష్యసేన్ బలమైన రిటర్న్‌తో చెలరేగి వరుసగా ఆరు పాయింట్లు సాధించి ప్రిక్వార్టరుకు చేరాడు. కాగా మరో మ్యాచ్‌లో ప్రపంచ 29వ ర్యాంకర్ ప్రణయ్ 19-21, 16-21తో ప్రపంచ 17వ ర్యాంకర్ టోమా జూనియర్ పొపోవ్ (ఫ్రాన్స్) చేతిలో పరాజయం పాలయ్యాడు. 53 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రణయ్ వరుస గేమ్‌ల్లో ఓడాడు. కాగా మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-13, 10-21, 21-17తో జియా మిన్ యో (సింగపూర్)పైవిజయం సాధించింది. అలాగే మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ద్వయం 20-22, 18-21తో చెన్ చెంగ్-సెయి పెయి షాన్ జంట చేతిలో ఓడింది. మిక్స్డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్య జంట 6-21, 15-21తో జిన్ వా-చెన్ ఫెంగ్ హుయి (చైనా) ద్వయం చేతిలో ఓడింది.

### ఇండియానా ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# ప్రిక్వార్టర్స్‌కు యుకీ బాంబ్రీ జోడీ

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌లో భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని సహచరుడు స్వీడన్‌కు చెందిన ఆండ్రీ గోరాన్సన్ ఇండియన్ వెల్స్ ఓపెన్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల డబుల్స్ రెండోరౌండ్‌లో బుధవారం భారత్-స్వీడిష్ ద్వయం పోలాండ్‌కు చెందిన జాన్ జెలిన్స్కి మరియు బెల్జియంకు చెందిన సాండర్ గిల్లెల జోడీని ఓడించింది. ఈ భారత, స్వీడన్ ద్వయం 36, 76 (7/5), 108తో జిలెన్స్‌కి (పోలండ్), సాండర్ గిల్లె (బెల్జియం) జంటను ఓడించింది. మొదటి సెట్‌ను 36 తేడాతో కోల్పోయిన తర్వాత, భాంబ్రీ మరియు గోరాన్సన్ బలమైన పునరాగమనం చేశారు, టై బ్రేకర్‌లో 108 తేడాతో విజయం సాధించి విజయాన్ని ముగించారు. కాగా అంతకుముందు, భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న మరియు అతని క్రొయేషియా భాగస్వామి ఇవాన్ డోడిగ్ టోర్నమెంట్ నుండి త్వరగానే నిష్క్రమించారు. పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో వారు చెక్ రిపబ్లిక్‌కు చెందిన టోమాస్ మచాక్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన జాక్ డ్రేపర్ చేతిలో 63, 64 తేడాతో ఓడిపోయారు.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. దూసుకొచ్చిన రోహిత్



### మెరిసిన కుల్దీప్, జడేజా

**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడోస్థానానికి చేరుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో రాణించిన విషయం తెలిసిందే. 76 పరుగులు చేసి టీమిండియా గెలుపులో హిట్‌మ్యాన్ కీలకపాత్ర పోషించాడు. బుధవారం విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరాడు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్ బ్యాటింగ్ విభాగంలో టాప్ 5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం రెండోస్థానంలో ఉన్నాడు. కాగా బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం ర్యాంకింగ్స్‌లో మెరిశారు. కుల్దీప్ యాదవ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా సైతం మూడు స్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు బౌలర్ మహిష్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని ఖాతాలో 680 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండో స్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఉండగా, కేశవ్ మహరాజ్ (సౌతాఫ్రికా), బెర్నార్డ్ మార్టినస్ స్కోల్జ్ (నమీబియా), మ్యాట్ హెన్రి (న్యూజిలాండ్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), గుడాకేష్ మోటీ (వెస్టిండీస్), షాహీన్ అఫ్రిది (పాకిస్తాన్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# వాణిజ్యం

# ఈక్విటీ ఫండ్స్‌లో 26% తగ్గిన పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలు ఎదుర్కొంటున్న తరుణంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. జనవరితో పోలిస్తే మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు 79శాతంమేర క్షీణించాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులైతే 26శాతం తగ్గి రూ.29,303 కోట్లకే పరిమితమైంది. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా ఉంది. ఈ మేరకు భారత మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను బుధవారం విడుదల చేసింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో అత్యధికంగా రూ.1.28లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, ఫిబ్రవరి నెలలో తిరోగమనం కనిపించింది. ఈ కేటగిరీ నుంచి రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోని 11 ఫండ్స్‌లో సెక్టోరల్/థీమాటిక్ ఫండ్స్ అత్యధికంగారూ.5,711 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.5,104 కోట్ల ఫండ్స్ తరలివచ్చినట్లు యాంఫీ డేటా పేర్కొంది. డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌లోకి కనిష్టంగా రూ.68.75కోట్లు మాత్రమే వచ్చాయి. ఫోకస్డ్ ఫండ్స్‌లో మాత్రం కొద్ది మొత్తంలో పెట్టుబడులు పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34శాతం క్షీణత నమోదైంది. రూ.5,147 కోట్ల నుంచి రూ.3,406 కోట్లకు తగ్గింది. లిక్విడిటీ ఫండ్స్ మినహా డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ దాదాపు అన్ని ఫండ్స్‌లోనూ ఫిబ్రవరి నెలలో పెట్టుబడులో క్షీణత నమోదైంది. మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న ఎయుఎం 4శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది. క్రమానుగత పెట్టుబడి విధానంలో పెట్టుబడులు కూడా 2శాతం క్షీణించి మూడు నెలల కనిష్టానికి చేరాయి.జనవరిలో రూ.26,400 కోట్లుగా ఉన్న సిప్ పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.25,999కు తగ్గుముఖం పట్టాయి.



# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. అమెరికాలో వృద్ధి నెమ్మదించడం, ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందనే భయాల నేపథ్యంలో దేశీయ ఐటి స్టాక్స్ బుధవారం అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో హెచ్‌డిఎఫ్‌సి, కోటక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు యాజమాన్యం నుంచి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పాదుగొల్పే ప్రకటనలు రావడంతో మంగళవారం భారీగా పతనమైన బ్యాంకు షేర్లు, బుధవారం 5శాతం మేర రాణించాయి. చివరికి సెన్సెక్స్ 72.56 పాయింట్లు నష్టపోయి 74,029.76 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 27.40 పాయింట్లు నష్టపోయి 22,470.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మార కంలో రూపాయి విలువ రూ.87.21గా ఉంది. ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



# ఫుడ్ డెలివరీలోకి 'ర్యాపిడో' !

**ముంబై, మార్చి 12:** ఫుడ్ డెలివరీ విభాగం ఊపందుకుంటోంది. నచ్చిన ఆహార పదార్థాలను నిమిషాల్లోనే ఇంటికి తెచ్చి ఇస్తుండడంతో వీటికి ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ఈ విభాగంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలైన స్విగ్గీ, జొమాటో రాణిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో ఈ తరహా సేవల్ని అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ విభాగంలో ప్రస్తుతం స్విగ్గీ, జొమాటో రెండు సంస్థలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. దీంతో ఈ విభాగంలో గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఫుడ్ డెలివరీలు అందించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అందులో




భాగంగానే పలు రెస్టారెంట్‌ల నిర్వాహకులతో సంస్థ ప్రతినిధులు భేటీ అయినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేస్తున్న కమిషన్ విధానాన్ని సవాలు చేసే లక్ష్యంతో వ్యాపార ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. 2015లో ర్యాపిడో క్యాబ్ బుకింగ్ సేవల్ని ప్రారంభించింది. దశాబ్దం కంటే తక్కువ సమయంలో దేశంలోని రైడ్ షేరింగ్‌లో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. కంపెనీ ఇప్పటికే తన ద్విచక్ర వాహన సేవలను ఉపయోగించి వ్యక్తిగత రెస్టారెంట్లకు డెలివరీ సేవల్ని అందిస్తోంది. ఇప్పటికే 100 నగరాల్లో ర్యాపిడో సేవల్ని అందిస్తోంది. 2025 నాటికి దేశవ్యాప్తంగా 500 నగరాలకు తన సేవల్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# స్టార్ లింక్‌తో జియో డీల్

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎలాన్ మస్క్‌కు చెందిన ఏరోస్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన డిజిటల్ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ జట్టు కట్టింది. స్పేస్‌ఎక్స్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉన్న స్టార్‌లింక్ సర్వీసెస్, శాటిలైట్ ఆధారిత టెలికం సేవలను అందిస్తోంది. వినియోగదార్లకు అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించే దిశగా ఎయిర్‌టెల్ ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకోగా, తాజాగా జియో అదే బాటలో నడిచింది. భారత్‌లోనూ స్టార్‌లింక్‌కు అనుమతులు లభించిన తర్వాత ఈ రెండు సంస్థలు ఆ సేవలను అందుబాటులోకి తేనున్నాయి. ఈ ఒప్పందం గురించి జియో నుంచి ప్రకటన వెలువడింది. అందరికీ బ్రాడ్‌బ్యాంక్ కనెక్టివిటీ అందేలా చూసేందుకు ఈ భాగస్వామ్యం ఒక కీలక అడుగు. జియో బ్రాడ్‌బ్యాండ్ వ్యవస్థతో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా మా పరిధిని మరింత విస్తరించనున్నాం. ఈ ఒప్పందం ఎఐ ఆధారిత యుగంలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ విశ్వసనీయతను పెంచనుంది అని పేర్కొంది. జియో తన రిటైల్ అవుట్‌లెట్లు, ఆన్‌లైన్ వేదికగా స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి తేనుంది. ఈ రెండు కంపెనీలు పరస్పరం తమ ప్రయోజనాలను అందిపుచ్చుకొని ముందుకు సాగనున్నాయని తన ప్రకటనలో పేర్కొంది. ఇక స్టార్‌లింక్‌తో ఒప్పందంపై స్పందించిన ఎయిర్‌టెల్, భారత్‌లోని తమ కస్టమర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేయడం మైలురాయిగా అభివర్ణించింది. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించే అవకాశాలను ఈ కంపెనీలు అన్వేషిస్తాయి. అలాగే స్టార్ లింక్ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్యాల పెంపుపై పని చేస్తుంది.




# ఐపిఒకు 'బోట్' ఆడియో

**ముంబై, మార్చి 12:** గడచిన కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడు కులతో పతనాన్ని చూస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రస్తుతం ఐపీవోల రాక స్టాక్ మార్కెట్లలో దాదాపుగా నిలిచిపోయింది. అయితే ప్రముఖ ఆడియో బ్రాండ్ బోట్ తన నూతన ఆర్థిక అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోంది. సంస్థ త్వరలోనే సుమారు రూ.2,000 కోట్లు నిధులు సంపాదించేందుకు ఐపీవోను మార్కెట్‌లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. దీని ద్వారా సంస్థ తన వ్యాపార విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి, నూతన మార్కెట్లలో పెరుగుదల ప్రాధాన్యతను పొందగలుగుతుంది. మార్కెట్‌లో తన భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీవో సొమ్ము సంస్థకు వృద్ధి, వ్యాపార విస్తరణ, కొత్త ఉత్పత్తుల తయారీ, ఆర్‌అండ్‌డితోపాటు దేశీయఅంతర్జాతీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులను మరింత ప్రోత్సహిం చేందుకు ఉపయోగపడతాయి. బోట్ 2016లో ప్రధానంగా యువతను టార్గెట్ చేస్తూ మొదలైన భారతీయ ఆడియో బ్రాండ్. ఈ సంస్థ తన వాయిస్ ఉత్పత్తులతో విపరీతమైన ఆదరణ పొందింది. ప్రధానంగా బ్లూటూత్ హెడ్‌ఫోన్లు, ఇయర్‌ఫోన్లు, పోర్టబుల్ స్పీకర్లు, పవర్ బ్యాంకులు వంటి ప్రముఖ ఆడియో ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. తక్కువ ధరలో అధిక నాణ్యతను అందించడం ద్వారా దేశంలో పెద్ద స్థాయి వినియోగదారులను ఆకర్షించింది. స్వదేశీ బ్రాండ్‌గా పుట్టినప్పటికీ ప్రస్తుతం.. ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. యువత, సంగీత ప్రేమికుల మధ్య బోట్ బ్రాండ్ ఒక గుర్తింపును పొందింది. బోట్ ఐపీవోతో బహుళ మార్కెట్ పెట్టుబడులను ఆకర్షించగలదు. ఇండియన్ స్టాక్ మార్కెట్‌లో ఇప్పటికే ఎంతో మంది పెద్ద సంస్థలు ప్రాముఖ్యమైన స్థానాన్ని సంపాదించాయి. బోట్ కూడా ఈ ఐపీవోతో ఇప్పుడు ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సంస్థ ఈ ఐపీవోను 2025లో ప్రారంభించవచ్చని తెలుస్తోంది. ఈ ఐపీవో ద్వారా వచ్చిన నిధులు అనేక వ్యాపార విస్తరణ ప్రణాళికలకు ఉపయోగపడతాయని తెలుస్తోంది. మొట్టమొదటి దశలోనే తన వినియోగదారులకు అనేక ట్రెండ్‌స్టింగ్ ఉత్పత్తులను అందించింది. తక్కువ ధరలో ఉన్న ఉత్పత్తులు, అధిక నాణ్యతతో కూడుకున్న వినియోగదారుల అవసరాలను తీర్చింది. ఈక్రమంలోనే బ్రాండ్ తన వినియోగదారులకు హైఫై ఆడియో ఉత్పత్తులను, సమర్థవంతమైన ధరల్లో అందిస్తూ చరిత్ర సృష్టించింది. 2023-24లో బోట్ 60శాతం నికర లాభాన్ని నమోదు చేసింది.




# ఎల్ఐసిలో వాటా విక్రయానికి కేంద్రం రెడీ!

**ముంబై, మార్చి 12:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసిలో వాటాను విక్రయించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాలని యోచిస్తోంది. 2027 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10శాతానికి చేర్చాలని ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. సెబి నిబంధనల ప్రకారం, 2027 నాటికి ఎల్‌ఐసి తప్పనిసరిగా పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతానికి చేర్చాల్సి ఉంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాల్సి ఉంటుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్‌లో సానుకూల పరిస్థితులను బట్టి బీమా సంస్థలో వాటాను విక్రయించేందుకు కేంద్రం భావిస్తోందని తెలిసింది. ఈ వాటా విక్రయాన్ని బహుళ చిన్న విడతలుగా అమలు చేయొచ్చని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి. 2022 మే నెలలో ఎల్‌ఐసి లిస్టింగ్‌కు వచ్చిన విషయం విదితమే. ఎల్‌ఐసిలో 3.5శాతం వాటాకు సమానమైన రూ.22.13కోట్ల షేర్లనుప్రభుత్వం ఐపిఒ రూపంలో విక్రయించింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఎల్‌ఐసి 96.5 శాతం వాటా ఉంది. 2-3శాతం వాటా విక్రయం ద్వారా రూ.9,500 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు నిధుల్ని సమకూర్చుకొనే అవకాశం ఉంది. 2024 మే నాటికి ఎల్‌ఐసి కనీస పబ్లిక్ వాటా 10శాతానికి చేర్చాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఆదేశించింది. ఆ తర్వాత ఆ గడువును 2027 మే 16కి పొడిగించింది. ప్రస్తుతం ఎల్‌ఐసి మార్కెట్ విలువ సుమారు రూ.4.8లక్షల కోట్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.